


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 9 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ సోమవారం 29 సెప్టెంబర్ 2025 పేజీలు : 12 వెల : 2/-



# ఆసియా మనదే

**ఆసియా కప్ టైటిల్ నిలబెట్టుకున్న భారత్**
**టీమిండియాను గెలిపించిన తిలక్ వర్మ**

- భారత్‌కు విజయ 'తిలకం'
- ఫైనల్లో పాకిస్తాన్ చిత్తు
- 5 వికెట్లతో సూర్యకుమార్ బృందం ఘనవిజయం
- కుల్దీప్ యాదవ్‌కు 4 వికెట్లు

దాదాపు 18 ఏళ్ల క్రితం... టి20 వరల్డ్ కప్ ఫైనల్లో పాకిస్తాన్‌ను ఓడించి భారత్ జగజ్జేతగా నిలిచింది. ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత మరోసారి చిరకాల ప్రత్యర్థితో ఆఖరి సమరంలో గెలిచే అవకాశం వచ్చింది... వరల్డ్ చాంపియన్‌గా తమ స్థాయికి తగిన అంచనాలతో భారత్ మరోసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. గత రెండు మ్యాచ్‌ల ఫలితాలు చూస్తే టీమిండియాకు విజయం అతి సులువు అనిపించింది.

పాక్ బ్యాటింగ్ ముగిసిన తర్వాత లక్ష్యం మరీ చిన్నదిగా కనిపించింది. కానీ అనూహ్యంగా మ్యాచ్‌లో మలుపులు, ఉత్కంఠ, ఉద్వేగాలు... అన్నీ కలగలిసి మ్యాచ్ ఆఖరి ఓవర్ వరకు వెళ్లింది. సంజు సామ్సన్, శివమ్ దూబేలు తలా ఓ చేయి వేయగా... హైదరాబాద్ ఆటగాడు నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ అసలైన హీరోగా అవతరించాడు. ఒత్తిడిని అధిగమించి అద్భుత షాట్లతో చివరి వరకు నిలిచిన తిలక్ చిరస్మరణీయ ఆటతో భారత జట్టును ఆసియా కప్ విజేతగా నిలిపాడు. ఎన్ని టైటిల్స్ గెలిచినా ఫైనల్లో పాకిస్తాన్‌ను ఓడించి సాధించే ట్రోఫీలో కిక్కే వేరు అని మరోసారి రుజువైంది.





# కల్లోల కరూర్!

- తొక్కిసలాటలో 40కి పెరిగిన మృతులు..
- ఆస్పత్రిలో 50 మందికి చికిత్స
- బాధితులకు సీఎం స్టాలిన్ పరామర్శ
- 2 లక్షల పరిహారం ప్రకటించిన మోదీ
- మృతుల కుటుంబాలకు 20 లక్షల చొప్పున అందజేస్తానన్న విజయ్
- సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వు జారీ

5

# ప్రజలకు జరిగిన మేలు వివరించండి

- విద్యుత్ రంగంలో తొలిసారి ట్రూ డౌన్
- ప్రజలకు తగ్గనున్న రూ.వెయ్యి కోట్ల భారం
- జీఎస్టీ 2.0తో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల ఆదా
- అక్టోబరు 19 వరకు 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్'
- 60 వేల సమావేశాలతో 1.60 కోట్ల కుటుంబాల్ని కలవండి
- తెదేపా నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

సంస్కరణలు, వ్యవస్థల సమర్థ నిర్వహణతో ప్రజలకు మేలు జరుగుతుందనడానికి జీఎస్టీ సంస్కరణలు, తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు అంశాలే ప్రత్యక్ష ఉదాహరణలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గతంలో ఎప్పుడూ ట్రూ అప్ ప్రతిపాదనలే ఉండేవని.. కానీ తొలిసారి ట్రూ డౌన్ వచ్చేలా చేశామని ఆయన అన్నారు. సమర్థత, అనుభవాలతోనే ఇది సాకారమైందని పేర్కొన్నారు. 'వైకాపా ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నాశనం చేసింది. ఎక్కువ ధరకు కొనడంతో ప్రజలపై భారం పడింది. కూటమి ప్రభుత్వం రాగానే విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టాం. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ - మిగతా2లో

5

## మావోయిస్టులతో కాల్పుల విరమణ ప్రసక్తే లేదు



- మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు ప్రకటన
- ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తాం
- భద్రతాదళాలు వారిపై ఒక్క బుల్లెట్ కూడా ప్రయోగించబోవని హామీ
- గందరగోళం సృష్టించేందుకే మావోయిస్టుల నుంచి ఇటీవల ఓ లేఖ బయటకు
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా



## స్వదేశీకి దన్ను!

- అమెరికా సుంకాల వేళ.. స్వదేశీ ఉత్పత్తులే కొనాలి
- ప్రధాని మోదీ మరోసారి దేశ ప్రజలకు పిలుపు
- 2న ప్రతి ఒక్కరూ 'ఖాదీ' కొనండి
- చేనేత, హస్తకళల రంగాల్లో కూడా గుణాత్మక మార్పులు వస్తున్నాయి
- వందేళ్లుగా సంఘ్ జాతి సేవలో అవిశ్రాంతంగా నిమగ్నమైంది'
- క్రమశిక్షణ, నిస్వార్థ సేవే సంఘ్ బలం

# పవన్ కల్యాణ్‌కు చంద్రబాబు పరామర్శ



- కొద్ది రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతున్న ఉప ముఖ్యమంత్రి
- ప్రధాని మోదీ పర్యటన, జీఎస్టీ ఉత్సవ్‌పై చర్చ
- అస్వస్థతతో ఉన్న పవన్‌ను హైదరాబాద్‌లోని నివాసంలో పరామర్శించిన సీఎం చంద్రబాబు
- విజయవంతమైన మెగా డీఎస్సీపై సీఎంకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు
- అక్టోబర్ 4న ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కార్యక్రమంపై ఇరువురి మధ్య చర్చ

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

కొద్దిరోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను సీఎం చంద్రబాబు పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి చంద్రబాబు వెళ్లారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతానికి జ్వర తీవ్రత లేదని, ఎడతెరిపి లేకుండా దగ్గు వస్తోందని పవన్.. చంద్రబాబుతో చెప్పారు. క్రానిక్ బ్రాంకైటీస్ వల్లే దగ్గు, గొంతు నొప్పి వస్తోందని వైద్యులు తెలిపారని వివరించారు. - మిగతా2లో



## పక్షిరాజుపై.. పరంధాముడు

- భక్తకోటికి మలయప్పస్వామి అభయప్రదానం
- కిక్కిరిసిన తిరుమల క్షేత్రం
- గరుడ వాహనంపై స్వామివారు

2

# ప్రపంచంలోని తెలుగు వారందరినీ ఏకం చేసిన వ్యక్తి కృష్ణారావు

- తండ్రి బాటలో నియోజకవర్గ అభివృద్ధికి, భాషా వికాసానికి బుద్ధప్రసాద్ కృషి
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య
- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంలి
- పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్, శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు



అవనిగడ్డ

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరినీ 1975లోనే ప్రపంచ ప్రధమ తెలుగు మహాసభల ద్వారా ఏకం చేసి తెలుగు ప్రజల మధ్య సమైక్యత తెచ్చిన మహనీయుడు మండలి వెంకట కృష్ణారావు అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య) అన్నారు. ఆదివారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి, 28వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో విజయవాడ పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్, శంకర నేత్రాలయ నుంచి వైద్యులు తరలి వచ్చారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన కొనకళ్ళ బుల్లయ్య, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు, డాక్టర్ పల్లెం ఆకాష్ కృష్ణారావు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించి శిబిరాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా బుల్లయ్య మాట్లాడుతూ ఎంవీ కృష్ణారావు కులాలకు, పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేశారని, యుక్త వయసులోనే ఎంపీగా, ఎమ్మెల్యేగా ఈ ప్రాంత అభివృద్ధికి, ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రపంచ దేశాల్లో తనకున్న పరిచయాలను ఉపయోగించి 1977 పెను తుఫాన్ ఉప్పెన విపత్తు నష్టాన్ని చవిచూసిన దివిసీమకు పునరుజ్జీవం పోసిన ఆర్త జన బంధువు కృష్ణారావు అని తెలిపారు. ఉప్పెన అనంతరం తమ ప్రాంత విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లితే, రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా రాష్ట్రంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలన్నీట్లో ఫీజులు మాఫీ చేసిన ఘనత కృష్ణారావుకే దక్కిందన్నారు. విద్యా శాఖ మంత్రిగా కృష్ణారావు ఉమ్మడి రాష్ట్రంలో అనేక యూనివర్సిటీలు స్థాపిస్తే, వారి బాటలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మచిలీపట్నంలో కృష్ణా యూనివర్సిటీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని తెలిపారు. తండ్రి బాటలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలుగు భాష అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకం అన్నారు. సమాజం కోసం, దేశం కోసం పని చేసిన నేత మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ప్రతి రోజు జరగటం గర్వకారణం అన్నారు.

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ నేటి ఆహార అలవాట్లతో పెరుగుతున్న అనారోగ్య సమస్యలు, హృద్రోగ సమస్యల దృష్ట్యా అకాల మరణాల సంఖ్య పెరుగుతోందన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు మాట్లాడుతూ గుండె సమస్యలను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

డాక్టర్ పల్లెం ఆకాష్ మాట్లాడుతూ ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి తమ ఆసుపత్రిలో అందించే ఉచిత వైద్య సేవలు వివరించారు.

గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు సేవలు వివరించారు. ఈ సందర్భంగా అతిధులను, వైద్యులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, యువనాయకులు వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు. మాజీ వైస్ ఎంపీపీ లుక్కా వెంకట పిచ్చియ్యను సత్కరించారు.

కార్యక్రమంలో ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నడకుదుటి జనార్ధనరావు, మెండు లక్ష్మణరావు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు పైడిపాముల కృష్ణకుమారి, బోలెం నాగమణి, పైడిపాముల స్వప్న, పీఏసీఎస్ చైర్మన్లు పూతబోయిన కరుణకుమార్, యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, నీటి సంఘ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, మండలి రామ్మోహనరావు, విశ్వనాధపల్లి పాప, తుంగల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

- ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వ ప్రాధాన్యత
- ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్
- వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కామినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ
- గుండె ఆరోగ్య పరిరక్షణ ప్రాధాన్యతను తెలియజెప్పేలా ప్రదర్శన






విజయవాడ

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కామినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తో కలిసి ఆయన ప్రారంభించారు. గుండె సంబంధిత వ్యాధులు, గుండె ఆరోగ్య సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ కానూరు సెంటర్ నుంచి తాడిగడప వరకు ర్యాలీ నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ ర్యాలీ ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ.. ఆధునిక జీవన విధానాల కారణంగా ప్రస్తుతం ప్రజలు చిన్న వయసులో అనారోగ్యం బారినపడుతున్నారని అన్నారు. తనకు తెలిసిన ఓ 32 ఏళ్ల యువకుడు ఇటీవల గుండె జబ్బుతో హఠాత్తుగా మరణించాడని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, తరచుగా వైద్య పరీక్షలు చేయించుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యనివ్వాలని సూచించారు. వ్యాయామం చేయడం, మంచి జీవన శైలిని అవలంబించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించిన కామినేని హాస్పిటల్స్ ను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అభినందించారు. కామినేనిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కామినేని మెడికల్ డైరెక్టర్ ఎన్.ఆర్.ఎస్. వర్ధన్ పర్యవేక్షణలో జరిగిన ఈ అవగాహన ర్యాలీలో డాక్టర్ కళ్యాణ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆర్. అర్చన, డాక్టర్ భరత్, డాక్టర్ సురేష్, కామినేని క్లస్టర్ హెడ్ పి. సునీల్ కుమార్, మార్కెటింగ్ హెడ్ రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్‌కు చంద్రబాబు పరామర్శ



-మొదటిపేజీ తరువాయి

అనంతరం ఇరువురి మధ్య పలు అంశాలు చర్చకొచ్చాయి. మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించి, ఉపాధ్యాయ ఉద్యోగాలివ్వటం, ప్రత్యేక కార్యక్రమంతో నియామక పత్రాలు అందించటం ద్వారా యువతలో మనోధైర్యం, స్ఫూర్తి నింపారని పవన్‌కల్యాణ్ ప్రస్తావించారు. చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని అక్టోబరు 4న ప్రారంభిస్తామని చంద్రబాబు చెప్పగా.. ఈ పథకం అందరి మన్ననలు పొందుతుందని పవన్ అన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలపై అవగాహన కల్పించేందుకు చేపట్టబోయే 'జీఎస్టీ ఉత్సవ్' నిర్వహణపైనా చర్చించారు. అక్టోబరు 16న ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం రానున్న నేపథ్యంలో ఆ పర్యటన విజయవంతానికి అనుసరించాల్సిన కార్యాచరణపై మాట్లాడారు. సుమారు గంటా 15 నిమిషాలపాటు ఇరువురు చర్చించుకున్నారు.

ప్రస్తుతం జ్వరం తీవ్రత తగ్గిందని, అయితే ఎడతెరిపి లేకుండా వస్తున్న దగ్గు ఇబ్బంది పెడుతోందని పవన్ ముఖ్యమంత్రికి వివరించారు. వైద్య పరీక్షల అనంతరం, దీర్ఘకాలిక బ్రాంకైటిస్ కారణంగానే దగ్గు, గొంతు నొప్పి వస్తున్నట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... పవన్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో కేవలం ఆరోగ్య విషయాలే కాకుండా, రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఇటీవల విజయవంతంగా నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ఒకేసారి 15,941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడంపై పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమం ద్వారా యువతలో గొప్ప మనోధైర్యాన్ని, స్ఫూర్తిని నింపారని అన్నారు.

అనంతరం, అక్టోబర్ 4న విజయవాడలో నిర్వహించనున్న 'ఆటో డ్రైవర్ల సేవలో...' కార్యక్రమం గురించి చర్చించారు. 'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా అమలు చేస్తున్నామని, దీనివల్ల ఆటో డ్రైవర్లు నష్టపోకూడదనే ఉద్దేశంతో, వారికి రూ.15,000 ఆర్థిక భరోసా అందించే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చంద్రబాబు వివరించారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం కచ్చితంగా అందరి మన్ననలు పొందుతుందని పవన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

అదేవిధంగా, అక్టోబర్ 16న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనను విజయవంతం చేయడంపై కూడా ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న రోడ్ షో ప్రణాళికల గురించి కూడా ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చింది.

## ప్రజలకు జరిగిన మేలు వివరించండి

-మొదటిపేజీ తరువాయి

అవసరాల్ని ముందుగానే సమీక్షించుకొని తక్కువ ధరకు కొనుగోళ్లు చేపట్టాం. దీంతో దాదాపు రూ.వెయ్యి కోట్లు ఆదా అయ్యి ప్రజలపై భారం తగ్గింది' అని తెలిపారు. తెదేపా ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలతో ఆదివారం ఆయన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

**యోగాంధ్రను మించి విజయవంతం చేయాలి**

జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు కలిగే మేలును వివరిస్తూ అక్టోబరు 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' కార్యక్రమం నిర్వహించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. 60 వేల సమావేశాలు నిర్వహించి 1.60 కోట్ల కుటుంబాలను కలవాలని సూచించారు. జీఎస్టీ 2.0తో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్లు ఆదా అవుతుందని వివరించారు. ప్రభుత్వాదాయం తగ్గినా, ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' తరహాలోనే 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' కార్యక్రమం చేపట్టాలని, 'యోగాంధ్ర'ను మించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతనాధ్యాయం. ఇప్పటికే పారిశ్రామిక, ఆటోమొబైల్, ఫార్మారంగాల్లో వీటి ప్రభావం కనిపిస్తోంది. ద్విచక్ర వాహనాలు, ఏసీలు, కార్ల ధరలు తగ్గాయి" అని తెలిపారు.

**సభకు రారు... మండలిలో నాటకాలు**

ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడాన్నే వైకాపా పనిగా పెట్టుకుందని చంద్రబాబు దుయ్యబట్టారు. "ఆధారాలు లేకుండా తప్పుడు పోస్టులు పెడుతున్నారు. వైకాపా నేతలు అసెంబ్లీకి రారు. కానీ మండలిలో మాత్రం డ్రామాలాడతారు. వీళ్ల దుష్ప్రచారాలు, డ్రామాలనూ ప్రజలకు వివరించాలి. ఈ బాధ్యత నేతలు, కార్యకర్తలదే" అని చంద్రబాబు అన్నారు.

**కాలక్షేపం చేసేవారికి స్థానం లేదు**

ప్రజల్లోకి వెళ్లకుండా, పార్టీ కోసం పనిచేయకుండా మాటలు చెప్పి కాలక్షేపం చేసే నాయకులకు తన దగ్గర స్థానం లేదని చంద్రబాబు హెచ్చరించారు. ప్రజల కోసం పనిచేసేవారే తనకు దగ్గరవుతారని తేల్చిచెప్పారు. "ఏ పనిచేసినా ప్రజామోదం ఉందా.. లేదా? అనేది తెలుసుకోవాలి. ప్రభుత్వ కార్యక్రమాలు, నేతల పనితీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నాను. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతమయ్యాయి. అక్టోబరు 4న ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నాం. సముద్రంలోకి పోతున్న నీటిని వాడుకుంటే కరవు మాటే ఉండదు" అని చంద్రబాబు తెలిపారు.

## పక్షిరాజుపై.. పరంధాముడు

తిరుమల

గోవిందనామ స్మరణతో సప్తగిరులు ఓలలాడాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు ఆదివారం నిర్వహించిన గరుడోత్సవానికి లక్షల మంది భక్తులు తరలివచ్చారు. సాయంత్రం 6.08 గంటలకు మలయప్పస్వామి తనకెంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తకోటికి అభయప్రదానం చేశారు. కళాప్రదర్శనల మధ్య వాహనసేవ కోలాహలంగా సాగింది. మధ్యలో చిరుజల్లులు పడటంతో కొంతసేపు ఘటాటోపం వినియోగించారు. ఉదయం స్వామివారు మోహినీ రూపంలో దర్శనమిచ్చారు. మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు విహరించారు. వాహనసేవల్లో పెదజీయర్, చినజీయర్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**నేడు స్వర్ణరథం**

సోమవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు హనుమంత వాహనం, సాయంత్రం 4–5 గంటల వరకు స్వర్ణరథం, రాత్రి 7–9 గంటల వరకు గజవాహనంపై శ్రీవారు భక్తులను కటాక్షించనున్నారు.

## 'ఇది ప్రభుత్వానికి చెంపపెట్టు.. ఏపీ పోలీసుల పనితీరుకు నిదర్శనం'




తాడేపల్లి

సవీంద్ర కేసులో పోలీసుల వ్యవహార శైలిపై సీబీఐ విచారణకు హైకోర్టు ఆదేశించడం గొప్ప విషయమన్నారు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి. పోలీసుల వైఖరిపై హైకోర్టు సుమోటోగా స్వీకరించి సీబీఐకి అప్పగించడం అనేది మంచి పరిణామన్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అయితే, పోలీసుల పని తీరుకు నిదర్శనమన్నారు.

ఈరోజు(ఆదివారం, సెప్టెంబర్ 28వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన ఆయన.. వెంటనే హోంమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 'రాష్ట్ర ప్రభుత్వం పౌరుల హక్కులను కాలరాస్తోంది. హైకోర్టు ఎన్నిసార్లు హెచ్చరించినా పోలీసుల్లో మార్పు రాలేదు. బాలకృష్ణకు మెంటల్ సర్టిఫికెట్ ఇచ్చామని డాక్టర్ కాకర్ల సుబ్బారావే స్వయంగా చెప్పారు. ఆ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. జగన్ పర్యటనలను నియంత్రిస్తున్నారు. జగన్ సభలకు వచ్చే వారిని డ్రోన్ కెమెరాలతో గుర్తించి కేసులు పెడుతున్నారు. తప్పుడు కేసుల విషయంలో డీజీపీని కోర్టుకు పిలిపిస్తామని హెచ్చరించినా పోలీసుల్లో మార్పు రాలేదు. తప్పు చేస్తే కేసులు పెట్టాలిగానీ అరెస్టులు చేయటానికే కేసులు పెడుతున్నారు. పోసాని కృష్ణమురళి, తురకా కిషోర్ సహా అనేకమంది మీద పదుల సంఖ్యలో కేసులు పెట్టారు. ఆరేళ్ల క్రితం ఏదో జరిగిందని ఇప్పుడు కేసులు పెడుతున్నారు. సవీంద్ర కేసులో మఫ్టీలో వెళ్ళి అరెస్టు చేయటంపై హైకోర్టు సీరియస్ అయింది. హైకోర్టు ఉద్యోగి జడ్జీలకు ఫైళ్లను తీసుకెళ్తుంటే సీఐ శ్రీనివాస్ దాడి చేశాడు. జడ్జీల ఫైళ్లు ఉన్న వాహనాన్ని కూడా పీఎస్‌కి తరలించారు. ఏపీలో పోలీసుల పనితీరుకు ఇదే నిదర్శనం. టీడీపీ సోషల్ మీడియా వైఎస్సార్ సీపీ నేతల కుటుంబాలపై పెడుతున్న దారుణమైన పోస్టులు ప్రభుత్వానికి కనపడటం లేదా?, ఐ–టీడీపీ ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీపై చర్యలు తీసుకోవాలి. వ్యక్తిత్వ హననం చేస్తూ పెట్టిన పోస్టులపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది?, జగన్ ఫోటో వాట్సప్ డీపీ పెట్టుకుంటే కేసులు పెడుతున్నారు. బైకుల మీద జగన్ బొమ్మ కనపడితే సీజ్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఎల్లోమీడియా పైత్యం బాగా పెరిగింది. జగన్ రాష్ట్రం కోసం అప్పులు చేస్తే సోమాలియా, శ్రీలంక అవుతోందని రాశారు. అదే చంద్రబాబు అప్పులు చేస్తే రుణ సమీకరణ అంటూ ముద్దుగా రాస్తున్నారు' అని ధ్వజమెత్తారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

సోమవారం 29 సెప్టెంబర్ 2025





www.viswam voice.com


## అసాంఘిక పిశాచాలకు నిలయంగా

# ప్రభుత్వ ఆశయం



అక్రమార్కులకు ఆశ్రయంగా, పేదవాడి సొంత ఇంటి ఆశయం.

మందు,విందు,పొందులకు కొదువ లేకుండా పోయిన వైనం

పలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా టిడ్కో అపార్ట్మెంట్లు

టెక్నాలజీ సాయంతో హైటెక్ వ్యభిచారం షురూ.. గంజాయి సరఫరా, క్రయ విక్రయాల హోరు

బెల్టు షాపుల ద్వారా పగలు,రాత్రి మద్యం జోరు.,. పట్టనట్లు వ్యవహరిస్తున్న పట్టణ యంత్రాంగం తీరు








**మండపేట టౌన్.. విశ్వం వాయిస్ న్యూస్:**


తెలుగు దేశం పార్టీ 2014 అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టిన వెంటనే, మండపేట ప్రజల సొంతింటి కలను సాకారం చేసి, అద్దె ఇంటి కష్టాల నుండి పేద, మధ్య తరగతి ప్రజలకు విముక్తి కలిగించాలని, ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఆచరణలో పెడుతూ, అప్పటికే లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను తిరిగి స్వాధీన పరుచుకుని, టిడ్కో అపార్ట్మెంట్ లను నిర్మించడం ద్వారా, పేదవాడి సొంత ఇంటి కళను సాకారం చేసుకునేందుకు శ్రీకారం చుట్టగా ఆ భవనాలన్నింటిని అసంపూర్ణం గానే పూర్తి  చేయగా, వాటిని పూర్తిగా ప్రారంభించక ముందే పరిస్థితి మరోలా మారింది.




“వండి వార్చే వారు లేకపోతే వట్టి కుండకే ఎసరు పెడతారు” అని పెద్దలు సామెత చెప్పినట్లు, అసంపూర్తి గానే ప్రారంభించిన కొద్దిపాటి టిడ్కో గృహ సముదాయాలను పట్టించుకునే వారు లేక, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ ఆశయం, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు.  ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తూ, టిడ్కో అపార్ట్మెంట్ లలో కొన్ని ఫ్లాట్ లలో పలువురు గుట్టుచప్పుడు కాకుండా యువతులతో హైటెక్ వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు అందించిన వివరాల మేరకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట పట్టణంలో భాగమైన గొల్లపుంత కాలనీలో ప్రభుత్వం నిర్మించిన టిడ్కో అపార్ట్మెంట్ లలో కొందరు వ్యక్తులు టెక్నాలజీని ఉపయోగించుకోవడం లో ఒక అడుగు ముందుకు వేసి, సాంకేతికతను ఉపయోగించుకుంటూ, జిల్లా నలుమూలల నుంచి పెళ్ళికాని అమ్మాయిలు, మహిళల ఫోటోలు వాట్సాప్ ద్వారా విటులకు పంపించి, ఆన్లైన్ ద్వారా పరిచయాలు ఏర్పాటు చేస్తూ హైటెక్ వ్యభిచారం కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో మెసేజ్ పంపినంత సులువుగా టిడ్కో అపార్ట్మెంట్ లలో ఘరానా గా వ్యభిచారం నిర్వహిస్తున్నారు. ఈ వ్యవహారం గూర్చి విశ్వం వాయిస్ ప్రతినిధి టిడ్కోవాసుల తో చర్చించగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిర్వాహకులు తొలుత ఒక కుటుంబం గా ఏర్పడి, గృహిణులతో కూడిన కుటుంబ సభ్యులుగా టిడ్కో లో ఫ్లాట్లు అద్దెకు తీసుకొని కుటుంబ సమేతంగా నివసిస్తున్నట్లు అక్కడ నివాసం ఉంటున్న వారి మధ్యలో కాపురముంటూ, అక్కడి వారితో మాటలు కలిపి, వారికి ఏమాత్రం అనుమానం రాకుండా, మా ఇంటికి బంధువులు వస్తున్నారని నమ్మిస్తూ, వీరికి బంధువుల తాకిడి ఎక్కువ అని ఇరుగు పొరుగు వారు అనుకొనేలా చేసి, వస్తూ,పోతూ, ఉంటారు అనే విధంగా వ్యవహరిస్తారు. అనంతరం దూర ప్రాంతాలైన విజయవాడ, ఏలూరు, అమలాపురం, కాకినాడ, భీమవరం,  రాజమండ్రి, రావులపాలెం, పలు పరిసర ప్రాంతాల నుండి పెళ్ళికాని అమ్మాయిలు,విద్యార్థినిలు, గృహిణి లను తీసుకువచ్చి యధేచ్చగా హైటెక్ వ్యభిచార రాకెట్ నడుపుతున్నారు.

**ఇలా నడుస్తుంది**

మొదట అరచేతి లోని స్మార్ట్ ఫోన్ తో విటులకు, నిర్వాహకుల నుండి సందేశం వెళ్తుంది, సందేశంలో ఉన్న ఫోటోలను విటులు అంగీకరిస్తే, మధ్యవర్తులు, ప్రతినిధుల సహకారంతో వారిని గొల్లపుంత కాలనీ, టిడ్కో అపార్ట్మెంట్ల వద్దకు రమ్మని వారి ప్రతినిధుల ద్వారా ఎవరికి అనుమానం రాకుండా అపార్ట్మెంట్ లోనికి తీసుకువచ్చి, మా ఇంటికి చుట్టాలు వచ్చారని, ఇరుగుపొరుగు వారిని నమ్మిస్తూ అమ్మాయిలను, విటులను  ఏకం చేస్తూ, వ్యభిచారం నిర్వహిస్తున్నారనేది సమాచారం.. నియోజకవర్గ కేంద్ర స్థానమైన మండపేటలో  హైటెక్ వ్యభిచారం నిర్వహిస్తున్న విధానం చూస్తే టిడ్కో ఇళ్ళ విషయంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహించినట్లు తేటతెల్లమవుతోంది. ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఫ్లాట్లను కేటాయించగా, అక్కడి మౌలిక వసతులు, సరిగా లేవని లబ్ధిదారులు ఆ ఫ్లాట్లలోకి వెళ్ళకపోగా, వారికి కేటాయించిన ఫ్లాట్లను బయటి వ్యక్తులకు రూ.1000, 2000 లకు అద్దెకు ఇస్తూ,వాళ్ళు సరిపెట్టుకుంటున్నారు. ఇక మండపేట లోని యువత ఆ ఫ్లాట్లను అద్దెకు తీసుకుని, పలు అసాంఘిక కార్యక్రమాలకు వాటిని వినియోగిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా బెల్టు షాపుల ద్వారా, పగలు రాత్రి తేడా లేకుండా మద్యానికి కొదువే లేదు అనేట్టు కనబడుతున్న పరిస్థితి ఒకవైపు, టిడ్కో గృహ సముదాయాలు కేంద్రంగా మండపేట లో గంజాయి క్రయ విక్రయాలు జరుపుతూ, ఇక్కడి నుండే అనేక ప్రాంతాలకు సరఫరా జరుగుతుందనే ఆరోపణలు మరొకవైపు వినిపిస్తున్నాయి. కాగా స్థానిక శాసనసభ్యుల సొంత ఇలాఖా లో ఇంతటి ఆకృత్యాలు జరుగుతున్నప్పటికీ ఆయన మౌనం దాల్చడం విడ్డూరం. ఇప్పటికైనా దీనిపై ప్రభుత్వ అధికారులు, నాయకులు టిడ్కో గృహ సముదాయా లపై దృష్టి సారించి తగు ప్రక్షాళన చర్యలు చేపట్టి, ఎవరికి కేటాయించిన ఫ్లాట్ లలో వారే నివసించేలా ఏర్పాట్లు చేసి, మంచి ఆశయంతో ముందడుగు వేసిన, ప్రభుత్వ ఆలోచన సఫలీకృతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజానీకం కోరుతున్నారు.



టిడ్కో లోనే మా కుటుంబం అంతా కలిసి నివసిస్తున్నాము. ఈ అపార్ట్మెంట్ల లోనికి ఎవరెవరో వస్తుంటారు, పోతుంటారు. ఎవరి ఫ్లాట్ లో ఎవరు ఉంటున్నారనేది తెలియడం లేదు. ఇదే అదునుగా పలువురు ఆసాంఘిక  కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనికి పరిష్కారం అధికారులు చర్యలు తీసుకుని ఎవరి ఫ్లాట్ లో వారే ఉండేలా చర్యలు చేపడితే పరిస్థితి చక్కబడవచ్చు..



**పి. సుబ్రహ్మణ్యం.. మండపేట**
**(టిడ్కో నివాసి)**

టిడ్కో అపార్ట్మెంట్ల లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించ గలిగితే, సొంతింటి లబ్ధిదారులు నివాసం ఉండటానికి వీలుంటుంది. అలా లేకపోవడం వల్ల కొత్త ,కొత్త వారు అద్దెకు వచ్చి నివాసం ఉంటున్నారు. ఎవరు ఏమిటో అనేది అర్థం కాక ఏమీ అనలేక ఇబ్బంది పడుతున్నాము.



**వెత్స దుర్గాప్రసాద్ ..మండపేట**
**(టిడ్కో నివాసి)**

## ఎడిటర్ వాయిస్

# లేహ్ లో ఏం జరుగుతోంది

లేహ్‌లో జరిగిన హింసాత్మక నిరసనల నేపథ్యంలో విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన స్వగ్రామం ఉలే టోక్పోలో అరెస్టు చేశారు. ఇంజినీర్, ఇన్నోవేటర్, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త అయిన సోనమ్ గత ఏడాది కాలంగా వివిధ సందర్భాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేశారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ దిల్లీకి పాదయాత్ర కూడా చేశారు.కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ రాజధాని లేహ్‌లో యువత చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు చనిపోగా, 50 మందికి పైగా గాయపడ్డారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, ఆరో షెడ్యూల్ కింద రక్షణ కల్పించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు.లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఈ ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నాయి.కార్గిల్‌లో ముస్లింలు, లేహ్‌లో బౌద్ధులు ఎక్కువగా ఉంటారు.రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ గిరిజనుల హక్కులు, వారి గుర్తింపు, ప్రయోజనాలను రక్షిస్తుంది.తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ లేహ్ అపెక్స్ బాడీ సెప్టెంబర్ 10న నిరాహార దీక్ష ప్రారంభించింది.ఈదీక్షలో ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొన్నారు. బుధవారం జరిగిన హింస తర్వాత నిరాహార దీక్షను తాత్కాలికంగా నిలిపేశామని, ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని సోనమ్ వాంగ్‌చుక్ చెప్పారు."ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. వారికి ఓర్పు నశించింది. ఇంతమంది ఇన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం అక్టోబర్ 6న మాట్లాడదాం అని చెప్పడం వారికి కోపం తెప్పించింది. కానీ, పోలీసులు కాస్త సంయమనం పాటించి ఉండాల్సింది. ప్రాణనష్టం లేకుండా పోలీసులు హెచ్చరించాల్సింది. మొదట్లో పోలీసుల తప్పు లేదు. కానీ, ఆ తర్వాత వారు నిరాయుధులైన ప్రజలపై కాల్పులు జరిపారు" అని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. హింసకు సోనమ్ వాంగ్‌చుక్ కారణమని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది."సోనమ్ వాంగ్‌చుక్ తన ప్రకటనల ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టారు. హింస మొదలవగానే నిరాహార దీక్ష ముగించి అంబులెన్స్‌లో తన గ్రామానికి వెళ్లిపోయారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సోనమ్ వాంగ్‌చుక్ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. లద్దాఖ్ ప్రజల ఆశయాలకు తగినంత రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది.హోం మంత్రిత్వ శాఖ చేసిన ఈ వ్యాఖ్య గురించి సోనమ్ వాంగ్‌చుక్‌ను అడిగినప్పుడు 'ఇదేమంత ఆందోళన చెందాల్సిన విషయం కాదు' అన్నారు."ప్రభుత్వం నా గొంతును అణచివేయాలని చూస్తోంది. బుధవారం జరిగిన దానికి నన్నే బాధ్యుడిని చేస్తోంది. ప్రభుత్వం నన్ను జైల్లో వేయచ్చు. నా స్కూల్‌కు చెందిన భూమిని తిరిగి తీసుకున్నారు. చాలా ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. రాజద్రోహం ఆరోపణ కూడా మోపారు. నన్ను లద్దాఖ్‌కు దూరంగా ఉంచాలనుకుంటున్నారు. అందుకే పీఎస్ఏ విధించడానికి కూడా ప్రయత్నిస్తున్నారు" అని ఆయన బదులిచ్చారు.ఈ హింస తర్వాత సోనమ్ వాంగ్‌చుక్, పాకిస్తాన్ పర్యటన గురించి సోషల్ మీడియాలో చాలా మంది ప్రశ్నిస్తున్నారు.పాకిస్తాన్ పర్యటన గురించి ఆయన మాట్లాడుతూ, "ఐక్యరాజ్యసమితికి సంబంధించిన పర్యావరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేను ఈ ఏడాది జనవరిలో పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళాను. ఆ కార్యక్రమంలో పర్యావరణానికి సంబంధించి మోదీ సాబ్ చేస్తున్న మంచి కార్యక్రమాలను మెచ్చుకున్నాను కూడా. అది చాలా మంచి కార్యక్రమం. అందులో నేను మాత్రమే కాదు, భారత్ నుంచి మరో ఆరుగురు నిపుణులు కూడా పాల్గొన్నారు. ఇది నేను రహస్యంగా చేసిన పర్యటనేమీ కాదు" అని వివరించారు. లద్దాఖ్ ప్రజల డిమాండ్లను చాలా సున్నితత్వంతో వినాలని భారత సైన్యంలో నార్తర్న్ కమాండ్‌కు కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) దీపేంద్ర హుడా అన్నారు.లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన కొత్తలో అక్కడి ప్రజలు ఈ నిర్ణయంపై సానుకూలంగానే ఉన్నారని, క్రమంగా ఈ నిర్ణయం తమకు అనుకూలంకాదనుకోవడం మొదలుపెట్టారని హుడా అభిప్రాయపడ్డారు."తమ ఉద్యోగాలను బయటివాళ్లు లాక్కుంటున్నారని, తమ సంస్కృతి దెబ్బతింటోందని లద్దాఖ్ ప్రజలు భావించారు. నా అభిప్రాయం ప్రకారం లద్దాఖ్ ప్రజల డిమాండ్లు తప్పు కాదు. కానీ, వాటిని సాధించుకోవడానికి హింస సరైన మార్గం కాదు""చైనా, పాకిస్తాన్ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్న లద్దాఖ్, భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. చైనాతో సరిహద్దుల్లో భారత్ కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఇక పాకిస్తాన్‌తో ఉద్రిక్తత ఎప్పుడూ ఉంటుంది. భారత్ భద్రతకు లద్దాఖ్ చాలా ముఖ్యమైన ప్రాంతం" అని జనరల్ హుడా వివరించారు."లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదు. 2019లో లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఇప్పుడు కోపంగా ఉన్నారు. మోసపోయినట్లుగా భావిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వకపోతే మేం ఎంత బాధ పడతామో, నష్టపోయినట్లుగా భావిస్తామో ఇప్పుడు మీరు అర్థం చేసుకోవచ్చు. మేం మా డిమాండ్‌ను ప్రజాస్వామ్యయుతంగా, శాంతిపూర్వకంగా, బాధ్యతాయుత పద్ధతిలో చేస్తున్నాం" అని లద్దాఖ్‌లో జరుగుతున్న నిరసనలపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.లద్దాఖ్‌ను 2019లో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చినప్పుడు చాలా సానుకూల వాతావరణం ఉంది. హఠాత్తుగా ఈ పరిస్థితులు ఎందుకు మారాయి?లద్దాఖ్ ప్రజలు అప్పటి పరిస్థితులను తప్పుగా అర్థం చేసుకున్నారా? అని ప్రస్తుత లద్దాఖ్ ఉద్యమం వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రశ్నిస్తే."మేమెప్పుడు చట్టసభలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాన్ని డిమాండ్ చేశాం. కశ్మీర్ తరహాలో లద్దాఖ్ కూడా శాసనసభతో కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటుందని భావించాం. ఇక్కడ ఒక వ్యక్తే పాలిస్తారు. ఆయన చేతుల్లోనే సర్వాధికారాలు ఉంటాయి. ఇక్కడ ఎటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండవు. అంతా ఏకపక్షం, అవినీతి ఉంటాయి..లద్దాఖ్ ఆందోళనలను ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతే, వాటి ప్రభావం కశ్మీర్‌పై కూడా పడుతుందని రాహుల్ పండిత అన్నారు."దేశ అంతర్గత, బాహ్య భద్రతలకు లద్దాఖ్ చాలా కీలకం. ఇక్కడ జరిగే పరిణామాలను కశ్మీర్ యువకులు చాలా శ్రద్ధగా చూస్తుంటారని నేను అనుకుంటున్నా. కశ్మీర్ ప్రజలు రాజకీయంగా చాలా చురుకుగా ఉంటారు. 2019లో కశ్మీర్ ప్రత్యేక హోదా రద్దు అయిన తర్వాత కశ్మీర్‌లో నిరసనలు జరుగలేదు.
వారిలో కోపం అలాగే ఉండొచ్చు. అందుకే లద్దాఖ్ నిరసన ప్రదర్శనల ప్రభావం కశ్మీర్‌పై కూడా పడొచ్చు" అని రాహుల్ వివరించారు.జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ప్రాణాంతకం జలభీతి వ్యాధి



ర్యాబీస్ అనేది ఒక వైరస్ వల్ల సంభవించే ఒక వ్యాధి, ఇది వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ద్వారా వ్యాపిస్తుంది. ర్యాబీస్ వ్యాధిని వ్యాపింపజేయు అనేక వాహకాలు ఉన్నాయి. ఎక్కువ గా కుక్కలు మరియు గబ్బిలా లు. వైరస్ ఒక కాటు ద్వారా లేదా వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ఒక గాయం కలిగిన చోట తాకినా సంక్రమిం చ వచ్చు. ఒకసారి సంక్రమించి నప్పుడు, వైరస్ శరీరంలో ప్రవేశిస్తుంది మరియు నాడీ వ్యవస్థపై దాడి చేసి కోమాకు దారి తీస్తుంది మరియు సరియైన చికిత్స చేయకపోతే చివరకు మరణానికి దారి తీస్తుంది. ర్యాబీస్‌లో రెండు రకాల ఉన్నాయి -అధిక కోపం మరియు పక్షవాతం. ర్యాబీస్ యొక్క ప్రధాన లక్షణాలు కాంతి కి తట్టుకోలేక పోవడం, నొప్పి, కండరాల స్పందనలు, చొంగ కార్చడం (అధిక - లాలాజలం, నీటిని చూసి భయపడటం. వ్యాధి యొక్క తదుపరి దశలలో, పక్షవాతం, కోమా సాధారణంగా సంభవిస్తాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో రాబిస్ ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా మిగిలి పోయింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 18 నిర్లక్ష్యం చేసిన ఉష్ణమండల వ్యాధులలో ఇది ఒకటిగా జాబితా చేయబడింది. రాబిస్ దాదాపు ఎల్లప్పుడూ ప్రాణాంతకం. ఇది ఏదైనా వ్యాధి యొక్క అత్యధిక మరణాల రేటులో ఒకటి. ఏదేమైనా, రాబిస్ 100% నివారించ దగినది. క్రూరమైన కుక్క కాటు వలన సంభవించే మానవ మరణాల లో 99% పైగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో జరుగు తున్నాయి. రాబిస్ గురించి ప్రపంచ అవగాహన పెంచడానికి, ప్రమాదంలో ఉన్న వర్గాలలో వ్యాధిని ఎలా నివారించాలో సమాచారం అందించడానికి మరియు రాబిస్ నియంత్రణలో పెరిగిన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి 2007 లో ప్రపంచ రాబిస్ దినోత్సవం ఏర్పాటు చేయబడింది. ఇది ఏటా సెప్టెంబర్ 28 న జరుగుతుంది. అంతర్జాతీయ ప్రభుత్వ సంస్థలు, విద్యావేత్తలు, ఎన్జిఓలు మరియు వ్యాక్సిన్ తయారీదారుల నెట్వర్క్ 2011 లో చేసిన సమీక్షలో రాబిస్ నివారణకు సహాయ పడటా నికి, ప్రమాదకర వర్గాలను లక్ష్యంగా చేసుకుని, జంతు ఆరోగ్య కార్యకర్తలు, ప్రజారోగ్య అభ్యాసకులు, ప్రభుత్వాలు, ముఖ్య అభిప్రాయ నాయకులు ప్రపంచ రాబిస్ దినోత్సవాన్ని ఉపయోగకరమైన సాధనంగా గుర్తించారు. మొదటి రాబిస్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన ఫ్రెంచ్ రసాయన శాస్త్రవేత్త మరియు మైక్రోబయాలజిస్ట్ లూయిస్ పాశ్చర్ మరణించిన సందర్భాన్ని సెప్టెంబర్ 28 కూడా సూచిస్తుంది. 59,000 మంది ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా వ్యాధి మరణి స్తున్నారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ , యునై టెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ (యుఎస్డిఎ)తో సహా ప్రధాన ఆరోగ్య సంస్థలు, ప్రపం చ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యాని మల్ హెల్త్, ఐక్యరాజ్య సమితి యొక్క ఆహార మరియు వ్యవసాయ సంస్థ, 2030 నాటికి కుక్కల ద్వారా వ్యాపించే రాబిస్ నుండి మానవ మరణాలను తొలగిస్తా మని ప్రతిజ్ఞ చేశారు. రేబీస్ ను పిచ్చికుక్క వ్యాధి, జలభీతి వ్యాధి అని కూడా అంటారు. ఇది క్షీరదాలకు చెందిన జంతువుల నుండి జంతువులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఉదాహరణకు కుక్కలు, నక్కలు, తోడేళ్లు, పిల్లులు, ఎలుగు బంట్లు, కోతులు, తదితర కార్నివరస్ తదితర జబ్బుతో ఉన్న జంతువు మనిషికి కరిచినచో ఈ వ్యాధి మనుషులలో వ్యాప్తి చెందును. జంతువులలో నైనా, మనుషులలో నైనా ఈ వ్యాధి కనిపిస్తే చని పోవడము తప్ప మందులేదు. పిచ్చికుక్క కరిచిన వెంటనే టీకాలు (వ్యాక్షిన్) వేసుకుంటే ప్రమాదమేమీ ఉండదు. నూటికి నూరుపాళ్లు సురక్షితము.రేబిస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో 'ఎన్-సెఫలైటిస్' అనే ఇన్ఫమేషన్ లక్షణాలను కలుగజే యును. మిగతా ఏ వైరస్ వ్యాధి వలనైనా ఈ ఎన్-సెఫలైటిస్ లక్షణాలు కనిపించ వచ్చును. హెర్పీస్ వైరస్, ఎంటిరో వైరస్, ఆర్బో వైరస్, ముఖ్యముగా హెర్పెస్ సింప్లెక్స్ టైప్ 1, వేరిసెల్లా జోస్టర్, మొదలగునవి. కొన్ని లేబొరేటరీ పరీక్షల వలన తేడాను కనిపెట్టాలి. ఏ క్షీరదమైనా, మానవులతో కలిపి ఈ వ్యాధికి గురి కావచ్చును. ఈ వైరస్ ఉన్న జంతువు ఇతర జంతువులను, మనుషులను కరడం వలన ఒకరి నుండి ఇంకొకరికి ఈ వ్యాధి వ్యాపిం చును. కొన్ని సమయాలలో గాలిలో ఈ వైరస్ ఎగిరి వ్యాపించే అవకాశమూ ఉంది. గబ్బిలాలు కరడం ద్వారానే ఈ జబ్బు సోకే అవకాశము చాలా ఎక్కువ. మనుషుల నుండి మనుషులకు కరుచుట వలన, కొంతమేరకు చర్మం లేదా కార్నియా ట్రాన్స్ - ప్లాంటేషన్, ముద్దుల వలన వ్యాపించే అవకాశమూ ఉంది. జబ్బుతో బాధ పడుతున్న ఏ జంతువైనా మనుషులకు కరిస్తే రేబీస్-వైరస్ బాహ్య నాడీ మండలము ద్వారా కేంద్రనాడీ మండలం చేరి వ్యాధి లక్షణాలు కలుగ జేయును. ఇలా జరుగ డానికి పట్టే కాలము 9 రోజుల నుండి 90 రోజులలో జరుగును, దీనినే ఇంకుబేషన్ కాలము అంటాము. మన శరీరము పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశ ముంది. గాభరాగా ఉండడం, తికమక పడడం మితిమీరిన భయము, భయంకర మైన చూపు, తనదైన లోకములో విహరించ డం, నోటి వెంబడి లాలాజలం కారడం, గొంతు నొప్పి, ఏమీ మింగలేక పోవడం, నీటిని, ద్రావకాలను చూస్తే భయ పడడం. ఈ లక్షణాలు ముదిరి, గొంతు కండరాలు పెరాలసిస్ కి గురియై మనిషి ఏమీ తినలేక కోమాలోకి పోయి చని పోవును. జబ్బు లక్షణాలు కనిపించిన 2 నుండి 10 రోజులలో చని పోవును. ఒక వేళ అరుదుగా బ్రతికినా మెదడు దెబ్బతిని పిచ్చి వాడుగా బ్రతుకును. మనుషుల లోను, జంతువుల లోను ఈ వ్యాధి రాకుండా టీకా మందు వేసుకొని కాపాడు కోవచ్చు. 1885 లో లూయిస్ పాచ్చర్, ఇమిలె రౌక్స్ ఈ వాక్షిన్ ని కనుగొన్నారు. దీనిని ూా=ఎ(ూాత్అ ఞఎఅం ఋఎఎఅఅవ) అంటాము. దీనిని మొదట 9 సంవత్సరాల బాలుని (జోసెఫ్ మైస్టర్) పై 1885 జూలై 06 లో ఉపయోగించారు. రేబిస్ వైరస్ క్రిములను జంతువుల (గొర్రె) మెదడు కణాలలో ప్రయోగ శాలలో పెంచి వాటిని నిర్జీవము చేసి శుద్ధిచేసి తగినటువంటి ద్రావకములో నిలువచేసి సుబ్కుటేనియస్ గా ఇంజక్షన్ చేస్తారు. ఈ పాత వాక్షిన్ వల్ల పోస్టు వాక్షినేషన్ ఎన్కెఫలైటిస్ అనే సీడు ఎఫక్ట్ ఉన్నందున రాను రాను హూమన్ డిప్లోయిడ్ సెల్ వాక్షిన్ 1967 లో తయారవడం మొదలైనది. తరువాత చిక్ ఎంబ్రియో, డక్ ఎంబ్రియో, ఆ తరువాత వెరో సెల్ కల్చర్ ద్వారా కోతి మూత్రపిండాల కణాల కల్చర్ ద్వార, పూరిఫైడ్ వెరోసెల్ రేబిస్ - వాక్షిన్ తయారవుతుంది. ఎక్కువగా పెంపుడు జంతువులతో గడిపే వారు, పశు వైద్యులకు, పశు వైద్య సిబ్బందికి, జంతు ప్రదర్శన శాలలో పనిచేసే వారికి రేబిస్ ఎక్కువగా వున్న ప్రదేశాలలో తిరిగేవారికి ఇవ్వాలి. వీరోసెల్ కల్చర్ వాక్షిన్ 1వ,7వ,14వ రోజులలో 3 వాక్షిన్లు తీసుకొని, ప్రతి సంవత్సరము 1 డోసు బూస్టర్ డొసుగా తీసుకోవాలి. ఇలా చేయడం వలన ఎటు వంటి ప్రమాదము ఉండదు. ఈ కుక్క కాటు (ఏ జంతువైనా సరే) మూడు రకాలు మైల్డ్, మోడరేట్, సివియర్. ఏది ఏమైనా కరిచిన చోట సబ్బుతో బాగా కడగాలి, యాంటిసెప్టిక్ లోషన్ రాయాలి. గాయము బాగా ఎక్కువైనా కుట్లు వేయ కూడదు, వేసితే వైరస్ క్రిములు కుట్లు లోపల ఉండిపోయి జబ్బు ఎక్కువ అవడానికి ఆస్కార ముంటుంది. రోజూ క్లీనింగ్ చేసుకోవడం మంచిది. సివియర్ కాటు అయితే గాయము చుట్టూ పాసివ్ వాక్షిన్ ఇంజక్షన్ చేయాలి. నొప్పి తగ్గడానికి డాక్టర్ సలహా మేరకు నొప్పిని తగ్గించే మాత్రలు వాడాలి.

# జ్ఞాన సంపన్నులు దివ్యాంగులు

ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ చివరి వారం, అనగా 22 నుంచి 28 సెప్టెంబర్ 2025 వరకు "అంతర్జాతీయ వినికిడా లోప దివ్యాంగుల వారం (ఇంటర్నేషనల్ వీక్ ఆఫ్ డెఫ్ పీపుల్)"ను పాటించడంతో పాటు సెప్టెంబర్ చివరి ఆదివారం, అనగా 28 సెప్టెంబర్ 2025 రోజు "అంతర్జాతీయ వినికిడి లోప దివ్యాంగుల దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ డెఫ్ పీపుల్స్ డే)" పాటించడం కూడా జరుగుతోంది. అంతర్జాతీయ వినికిడిలోప దివ్యాంగుల వారం-2025 ఇతివృత్తంగా "సంజ్ఞ భాషా హక్కులు లేకుండా చెవిటి వారికి మానవ హక్కులు సాధ్యపడవు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. దివ్యాంగుల్లో వినికిడి లోపం, చెవిటితనం, చెవుడు లేదా బధిర లక్షణాలను గుర్తించి ఆ వర్గాలకు మానవ హక్కుల కల్పనతో పాటు సంజ్ఞ భాషలను నేర్పడం విధిగా జరగాలని ప్రచారం నిర్వహించడం కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 466 మిలియన్ల అభాగ్యుల వినికిడిలోప సమస్యలతో బాధ పడుతున్నట్లు తేలింది. వినిడిలోప సమస్యలు అనుభవిస్తున్న వారిలో 34 మిలియన్ల పిల్లలు కూడా ఉండడం విచారకరం. వినికిడిలోప సమస్యల్లో 60 శాతం నివారించదగినవే. నేటి డిజిటల్ యుగంలో డిజే మోతలు, శబ్ద కాలుష్య కోరల్లో చిక్కి 1.1 బిలియన్ల యువత వినికిడిలోప విష వలయం బారిన పడుతున్నట్లు తేల్చారు. చెవిటి సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగుల హక్కులను కాపాడడం, ఉచిత విదియను కల్పించడం, సంజ్ఞ భాషలను నేర్పడం, జీవనోపాధులు కల్పించడం, వినికిడి పరికరాలను పంపిణీ చేయడం, వృత్తి ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వడం, వారి కుటుంబాలకు చేయూత ఇవ్వడం, దివ్యాంగులను గౌరవించడం, క్రీడల్లో ప్రోత్సహించడం, పలు ఉత్సవాల్లో భాగస్వామ్యం కల్పించడం, పలు రంగాల్లో రాణించిన వారిని సన్మానించుకోవడం లాంటి చర్యలు నిరంతరం కొనసాగాలి. దివ్యాంగులు 21 రకాలుగా ఉన్నారు. భారత్‌లో 2.21 శాతం జనాభా దివ్యాంగుల వర్గంలో ఉన్నారు. వీరిలో 56 శాతం వరకు పురుషులు, 44 శాతం మహిళలు ఉన్నారు. భారతీయ దివ్యాంగుల్లో 69 శాతం వరకు గ్రామాల్లోనే నివసిస్తున్నారు అంగవైకల్య జనాల్లో 20 శాతం నడవలేని వారు, 19 శాతం దృష్టిదోషం ఉన్న వారు, 18 శాతం ఇతర వైకల్యాలు ఉన్న వారు, 8 శాతం బహు విధ వైకల్యాలతో బాధ పడుతున్న అభాగ్యులు ఉన్నారు. దివ్యాంగుల్లో 42 శాతం వరకు వివాహాలకు దూరంగా దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంగవైకల్య వర్గాల్లో 36 శాతం మాత్రమే ఉద్యోగ ఉపాధులు పొంది ఉన్నారు. దివ్యాంగుల్లో 62 శాతం పురుషులు, 42 శాతం స్త్రీలు మాత్రమే అక్షరాస్యతను కలిగి ఉన్నారు. వీరిలో 8.5 శాతం మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారు. అంగవైకల్యం పుట్టుకతో లేదా ప్రమాదాలు, అసంబద్ధ జీవనశైలి పాటించడంతో రావచ్చు. అంగవైకల్యం ఎలా సంభవించినా వారి బాధలు మాత్రం వర్ణణాతీతం. సాధారణంగా వినికిడి లోపంతో మాట్లాడలేక పోవడమనే సమస్య కూడా ఇమిడి ఉంటుంది. చెవిటి వ్యక్తులు సమాజంతో మమేకం కావడంలో ఇబ్బందులు, విద్యా సమపార్జన సమస్యలు, సంభాషణా సామర్థ్య ఇక్కట్లు లాంటివి ఎదురు అవుతాయి. దివ్యాంగుల్లో దైవత్వాన్ని దర్శిస్తూ, చేయి చేయి కలిపి, సాధారణ జనజీవన స్రవంతిలో కలిసి పోయే విధంగా ఆదరిద్దాం, గుండెల్లో పెట్టి చూసుకుందాం.

# టారిఫ్ ఎఫెక్ట్... వేగంగా ఇండియా అడుగులు

భారత్‌పై టారిఫ్‌లతో ఒకవైపు.. ఇంకోవైపు హెచ్?1బీ వీసాల చార్జీల పెంపుతో విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పటికే టాటా కంపెనీ బిగ్ షాక్ ఇచ్చింది. 40 వేల బిలియన డాలర్ల డీల్ రద్దు చేసుకుంది. తాజాగా రియలన్స్ సంస్థ కూడా ట్రంప్‌కు షార్ ఇవ్వబోతోంది. రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీపీఎల్) భారతదేశంలో ఆహార ఉత్పత్తి రంగంలో భారీ పెట్టుబడులతో ముందడుగు వేస్తోంది. దేశవ్యాప్తంగా రూ.40 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇవీ భారత్‌ను మాన్యుఫాక్చరింగ్ రంగంలో కీలకంగా మారనున్నాయి. యువతకు ఉపాధి పెంచడంతోపాటు ఎగుమతులకూ అవకాశం ఉంటుంది.ఆర్‌సీపీఎల్ కర్నూల్‌లో ఏర్పాటు చేయనున్న ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ రాష్ట్రంలో ఆహార పరిశ్రమను బలోపేతం చేయనుంది. స్థానిక రైతులకు, చిన్న వ్యాపారులకు కొత్త మార్కెట్ అవకాశాలను అందించనుంది. ఈ యూనిట్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల సమీకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి అనేక రంగాల్లో ఉపాధి కల్పన జరుగుతుంది. అంతేకాకుండా, రిలయన్స్ యొక్క ఈ పెట్టుబడి స్థానిక ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచే అవకాశం ఉంది.రిలయన్స్‌తోపాటు, ఎల్ఎంజీ, హిందుస్థాన్ కోకకోలా బెవరేజెస్, కంధారి గ్రూప్‌లు కూడా ఆంధ్రప్రదేశ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాల్లో రూ.27,760 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ సంయుక్త పెట్టుబడులు రాష్ట్రంలో ఆహార, పానీయరంగాల్లో మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆహార పరిశ్రమలో ఒక కీలక కేంద్రంగా మారే సామర్థ్యం కనిపిస్తోంది.రిలయన్స్, ఇతర సంస్థల పెట్టుబడులు దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడను న్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక వృద్ధికి బలమైన పునాది వేయ నున్నాయి. కర్నూల్‌లో రిలయన్స్ యూనిట్ ఏర్పాటు వల్ల స్థానికంగా వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు సృష్టించబడ తాయి. అదనంగా, ఈ ప్రాజెక్టులు రైతుల ఆదాయాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లలో గుర్తింపును తెచ్చిపెట్టడం వంటి ప్రయోజనాలను అందించనున్నాయి.మొత్తంగా ట్రంప్ ఆడుతున్న టారిఫ్ నాటకంలో భారత్ నిలబడేలా మోడీ ప్లాన్ చేస్తున్నాడు. దానికి అంబానీ కూడా పెట్టుబడులతో ముందుకొస్తున్నాడు. అమెరికా ఫుడ్ మ్యానూఫ్యాక్చరింగ్ కు చెక్ పెట్టేలా ఇండియాలోనే ఆ యూనిట్లను నెలకొల్పి మన వస్తువులను మనమే అమ్ముకొని అమెరికా వస్తువులకు చెక్ పెట్టి భారత ఆర్థికాభివృద్ధిని పడకుండా చూడడం.. నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.



# ప్రభుత్వ కార్యాలయంల్లో ఆంగ్ల బాషను రద్దు చేయాలి.

## - రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధినేత మేడా శ్రీనివాస్ డిమాండ్ ,

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** న్యాయస్థానాల్లో సైతం మాతృ బాష లోనే తీర్పులు అమలు చేస్తేనే ఆంగ్ల నేరాలు తగ్గుముఖం పడతాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ మోసాలకు, అక్రమాకలకు,అధికార దుర్వినియోగ చర్యలకు ఆంగ్ల బాష ప్రసిద్ధి చెందింది.అత్యధిక మోసాలు అన్ని ఆంగ్ల బాష లోనే జరుగుతుండటం విశేషం.ఆంగ్ల దేశాల వలే ఆంగ్ల బాషకు కూడా ఒక రకమైన ఆధిపత్య ధోరణికి మార్గం ఉంటుంది.ఆంగ్ల బాష పుట్టుకలోనే మోసం, దగా, ఆధిపత్యంతో కూడిన మూలాలు బలంగా ఉంటాయి.బలవంతంగా ఆంగ్ల బాషను యావత్ భారతీయులపై రుద్దుతున్నారు.ఆంగ్ల బాష భారతీయులకు శత్రు బాష అని ప్రతి భారతీయుడు విశ్వసిస్తాడు.ఆంగ్ల బాష , ఆంగ్ల దేశాలు భారతీయుల చెడు కోరేవి,ఆ బాష , ఆ దేశాల స్వభావం విష పాములను పెంచి పోషిస్తున్నట్టే నని భారతీయులు భావిస్తారు . ఆంగ్ల బాష,ఆంగ్ల దేశ సంప్రదాయాలకు బానిసలుగా మారుతున్న మన కార్పొరేట్ పాలకులు ఆ భాషతో అనేక కుంబకోణాలు,అనేక నేరాలకు కేంద్ర బిందువుగా చారిత్రిక స్థానం కైవసం చేసుకుంటుంన్నారు. ప్రపంచం మొత్తంగా జరిగే ప్రతి మోసం కు ప్రధాన చిరునామాగా ఆంగ్ల బాష కీర్తింప బడుతుందని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు. అనేక కార్పొరేట్ నేరగాళ్లు ఆంగ్ల బాషను అస్త్రంగా మార్చుకుని లక్షల కోట్లు ఆర్థిక నేరాలకు మార్గం చేసుకుంటున్నారు.ప్రతి అధికారిక



మోసం,కుట్ర, దగా లకు ఆంగ్ల భాష వెన్నంటే ఉంటుంది,ప్రతి మోసానికి ఆంగ్ల బాష ఒక ఆయుధం వలే ఉంటుంది . ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అధికారదుర్వినియోగ కార్యకలాపాలాన్ని ఆంగ్ల బాషను ప్రోత్సహించేదిగానే ఉంటుందని ఇందుకు అనేక బలమైన కారణంగా సైతం ఉంటాయి.మాతృబాషలో పాలనా సంస్కారణలను అమలు చేస్తే మోసం చేయటం, %శ్రీ%మోసపోవటం అంత సులువైనది కాదు అని గుర్తించాలి.ప్రభుత్వ కార్యాలయాల్లో ఆంగ్ల బాషను రద్దు చేసి మాతృ బాషలను ప్రోత్సహించే విధంగా చట్టాలను సవరించాలని ఆయన కోరారు . ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు అన్ని మాతృ బాష లోనే వుండే విధంగా ప్రభుత్వాలు చర్యలకు ఆదేశించాలి.ప్రభుత్వ కార్యకలాపాల అన్నింట ప్రతి చర్య కూడా మాతృ బాషను ప్రేమించే విధంగా ఉండాలి . ఆంగ్ల బాషను ఒక టీష్యు పేపర్ వలే వినియోగించుకోవాలి తప్ప నెత్తిన పెట్టుకుని పూజించరాదు . న్యాయస్థానాల్లో సైతం మాతృ భాషల్లోనే మొత్తం పూర్తి ప్రక్రియ జరిగే విధంగా సంస్కరణలు అమలు జరగాలి . అత్యున్నత భారతదేశ ప్రధాన న్యాయమూర్తులు సైతం అనేక సందర్భాల్లో మాతృ భాష ల్లోనే తీర్పులు వెలువడే విధంగా ప్రణాళికలు అమలు చేయటంపై ఉన్నత న్యాయస్థానం దృష్టి సారిస్తుందని చెప్పిన ఘటనలు వున్నాయి . భారతదేశ వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లోను, న్యాయస్థానాల్లోను ఆంగ్ల బాష ను పూర్తిగా రద్దు చేసి మాతృ బాషలను అమలు చేసే విధంగా విప్లవాత్మక తిరుగుబాటు వస్తుందని , ఆంగ్లం వద్దు , మాతృ బాష ముద్దు అనే నినాదాన్ని దేశ వ్యాప్తంగా రగిలించాలి . ఆంగ్లం మాట్లాడటం అవమానం అనే రోజులు భారత్ లో మొదలవుతా యి.

**సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెంద్యాల కామరాజు అధ్యక్షత వహించారు .**

ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తిసిమ్మా దుర్గారావు,దుడ్డే త్రినాద్ , వర్ధనపు శరత్ కుమార్ , వల్లి శ్రీనివాసరావు,గుడ్ల దుర్గా ప్రసాద్,చల్లా సాంబ శివరావు,బసా సోనియా,కాకర ప్రసాద్ , రెడ్డి స్వర్ణలత,కోట సుశీల , చల్లా దుర్గారావు , కందివలస రమణ , కందివలస హైమావతి , యర్రా బాలమురళికృష్ణ , ముగ్గుల రాజేష్,అల్లాడ రమేష్,సుంకర వెంకట భాస్కర రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం చెయ్యండి, మంచి ఆహారపు తీసుకోవాలి

- గుండె జబ్బుల నుంచి రక్షణ పొందవచ్చు.
- గుండెను భద్రపరుచుకోవాలి.
- వరల్డ్ హార్ట్ డే సందర్భంగా 3కే రన్
- డాక్టర్ గూడూరి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** మంచి ఆహారపు అలవాట్లు,ప్రతిరోజు వ్యాయామం ద్వారా గుండె సంబంధిత వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటు ఇంచార్జ్ డాక్టర్ గూడూరు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా రాజమండ్రిలో 3కే రన్ నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రాజమండ్రి ఐకాన్ రోటరీ క్లబ్, పల్స్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో గుండె సంబంధిత వ్యాధుల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.రాజమండ్రి తిలక్ రోడ్డు పల్స్ హాస్పిటల్ నుంచి జెఎన్ రోడ్ లోని వెంకటేశ్వర నగర్ లో ఉన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. డాక్టర్ గూడూరు శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాయామం చెయ్యండి, ఆహారపు అలవాట్లు మార్చుకొని గుండెను భద్రపరుచు కోవాలని సూచించారు. గుండె సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన ఉండాలని పేర్కొన్నారు.పల్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వంశీకృష్ణంరాజు మాట్లాడుతూ గుండె వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.







గుండె వైద్య నిపుణులతో హృదయ పరీక్ష చేయించుకోండి. దాగి ఉన్న ప్రమాద కారకాలను ముందుగా గుర్తించండని అన్నారు.జీవితంలో తప్పనిసరిగా ఒక్కసారి మీ లైపో ప్రోటీన్ – ఏ స్థాయిలను చెక్ చేయించుకోవాలని సూచించారు.చెడు ఆహారపు అలవాట్లను మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాజీ కార్పొరేటర్ గూడూరి రాధిక మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన విధానం వల్ల ఆరోగ్యకరమైన మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. సెప్టెంబర్ 29వ తేదీన పల్స్ హాస్పటల్ వద్ద విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా కార్డియాక్ క్యాంప్ జరుగుతుందని తెలిపారు. ఈ సదా అవకాశాన్ని ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ శరీరంలో గుండె ముఖ్యమైన భాగం అని,ప్రతిరోజు లక్ష సార్లు కొట్టుకుంటుందని తెలిపారు. ప్రతిస్పందన కు ప్రాముఖ్యత ఉందని, గుండె ఆరోగ్యం చాలా ముఖ్యమైనది అన్నారు. ఈ నెల 29వ తేదీన పల్స్ హాస్పిటల్ వద్ద మెగా కార్డియాక్ క్యాంపు జరుగుతుందని తెలిపారు. చిన్న వయసులో గుండె సంబంధిత వ్యాధులతో ఎక్కువమంది మృత్యువాత పడుతున్నారని అన్నారు .ప్రతి ఒక్కరూ ఆహారపు అలవాట్లు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఐకాన్స్ రోటరీ క్లబ్ అధ్యక్షులు తీగల రాజా, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగలు అరెస్ట్...

ముద్దాయిలు పై దాదాపు 50 పైగా కేసులు..

ఆభరణాలు నగదు రికవరీ

ఊళ్ళకు వెళ్లేటప్పుడు పోలీసులను సంప్రదించి, ఎల్ హెచ్ ఎం ఎస్ ను ఉపయోగించుకోండి..

పాత్రికేయుల సమావేశంలో డిఎస్పి భవ్య కిషోర్...

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కరుడుగట్టిన ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను బొమ్మూరు పోలీసులు అరెస్టు చేశారు.శనివారం స్థానిక బొమ్మూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్ జోన్ డిఎస్పి భవ్య కిషోర్ కేసు వివరాలు వివరించారు.తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నరసింహకిషోర్ ఆదేశాలు మేరకు తూర్పు గోదావరి జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ క్రైమ్ పర్యవేక్షణలో తూర్పుగోదావరి జిల్లా ఈస్ట్ జోన్ డిఎస్పి ఒక స్పెషల్ టీం గా ఏర్పడి దొంగతనం కేసును చేయించమని ఆమె చెప్పారు.డీఎస్పీ తెలిపిన వివరాలు ప్రకారం... బొమ్మూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కు వచ్చిన సమాచారం మేరకు తూర్పుగోదావరి జిల్లా సౌత్ జోన్ డిఎస్పీ భవ్య కిషోర్, పర్యవేక్షణలో బొమ్మూరు ఇన్స్పెక్టర్, సిబ్బందితో



కలిసి బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి దొంగతనాలు చేస్తున్న అంతరాష్ట్ర దొంగలు ప్రశాంత్ కుమార్ కారడ, సాగర్ కుమార్ పాండా లను శుక్రవారం లాలాచెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద పట్టుకొని అరెస్ట్ చేశామని డీఎస్పీ అన్నారు. చోరీ చేసిన నగదును, మరియు బంగారు వస్తువులు, ముద్దాయిల వద్ద నుండి రికవరీ చేసామని ఆమె చెప్పారు. ముద్దాయిల నుండి నాలుగు బంగారు ఉంగరాలు 23.63 గ్రాములు, మూడు బంగారపు చైన్స్ 66.41 గ్రాములు, బంగారుపు లాకెట్ 4.97 గ్రాములు, ఒక ప్లాటినం ఉంగరం 8.25 గ్రాములు, బంగారు కడ్డీ 125.956 గ్రాములు, నాలుగు లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు నగదు స్వాధీనపరచుకున్నట్లు వీటి మొత్తం విలువ మొత్తం సుమారు 8 లక్షల పదివేల రూపాయలు ఉంటుందని ఆమె తెలిపారు. నగరంలో గాని చుట్టుపక్కల ఎవరైనా ఊర్లకి వెళ్ళేటప్పుడు సమీప పోలీస్ స్టేషన్ కు సంప్రదించి వివరాలను ఇవ్వాలని, అలా సమాచారం ఇచ్చిన యెడల పోలీసులు ఎల్ హెచ్ ఎం ఎస్ సిస్టం ద్వారా ఇంటిని మానిటరింగ్ చేస్తారని, తద్వారా దొంగతనాలను అరికట్టే ప్రయత్నం ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించు కోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరచి, ఎంతో చాకచక్యంగా స్పెషల్ టీములుగా ఏర్పడి, ముద్దాయిలను అరెస్టు చేసిన కాశీ విశ్వనాథం (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) బొమ్మూరు,ఆర్ మురళీమోహన్ (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) బొమ్మూరు పిఎస్, పి వెంకటేశ్వరరావు, ఎం ప్రసాద్, డి వెంకటరమణ, కే సురేష్ బాబు, బి హరీష్, వై పూర్ణిమ రాజ్, మణికంఠ, లను తూర్పుగోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నరసింహ కిషోర్ అభినందించారు.

# పరస్పర రాళ్ళు దాడి వ్యక్తి మృతి

**స్థల వివాదంలో ఇరువర్గాల మధ్య పరస్పర రాళ్ళదాడి, ఒకరు మృతి, పలువురికి గాయాలు**

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసు అధికారులు**

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** భూ వివాద విషయంలో జరిగిన ఘర్షణలో రాళ్ళతో దాడి చేయడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన రాయవరంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద గల స్థలం విషయంలో రాయవరం గ్రామంలో నివాసం ఉంటున్న వెలమ సామాజిక వర్గానికి చెందిన ప్రజలకు, తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం,కొమరిపాలెం గ్రామానికి చెందిన రేలంగి నాగేశ్వరరావు కు మధ్య కొంత కాలంగా భూవివాదం కొనసాగుతుండగా, ఆదివారం వెలమ సామాజిక వర్గ ప్రజలు ముత్యాలమ్మ అమ్మవారికి రేకు షెడ్డు ఏర్పాటు ప్రయత్నాలు చేపట్టగా ఘర్షణ చోటు చేసుకోవడంతో ఇరు వర్గాల మధ్య పరస్పరం రాళ్ళ దాడికి దారి తీసింది. ఈ దాడిలో రాయవరం గ్రామం వెలమ సామాజిక వర్గానికి చెందిన బోజంకి సత్యనారాయణ (51)కు రేలంగి నాగేశ్వరరావు విసిరిన ఇటుక రాయి బలంగా తాకడంతో కొద్దిసేపటికి అతను





మృతిచెందగా, పలువురికి గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. ఘర్షణలో సత్యనారాయణ మరణించిన విషయం తెలిసి నిందితుడు నాగేశ్వరరావు పరారైనట్లు స్థానికుల సమాచారం. కాగా విషయం తెలిసిన వెంటనే అమలాపురం డి.ఎస్.పి ఆర్.కె ప్రసాద్, మండపేట రూరల్ సీఐ పీ దొర రాజు, మండపేట టౌన్ సిఐ సురేష్ , మండపేట రూరల్ ఎస్సై కిషోర్ కుమార్, రాయవరం ఎస్సై డి సురేష్ బాబు లతో ఘటనా స్థలికి చేరుకుని స్థానికులను ఆరా తీసారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం.

## జి ఎస్ టి తగ్గింపు పై అవగాహన కల్పిస్తున్న రాజ్యసభ ఎమ్పి

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం పట్టణం లోని వేంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న సంపూర్ణ ఫర్నీచర్,లక్ష్మీ కాస్మోటిక్స్ వద్ద ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్య వరప్రసాద్ అధ్యక్షతన జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ పాకా సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ నూతన జీఎస్టీ మార్పు వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపశమనం లభిస్తుందన్నారు. జీఎస్టీ వల్ల వ్యక్తుల కంటే దేశం బలపడింది. కోవిడ్ వచ్చాక ప్రపంచం లో 5 వ శక్తిగా భారత్ ఏర్పడింది అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్ ను మనం తయారు చేసి 80 దేశాలకు మనం వ్యాక్సిన్ అందించే శక్తి మనకు వచ్చింది అన్నారు. 28 ప్రాణాంతక వ్యాధుల మందులకు జీఎస్టీ 0 శాతం కి తగ్గించారు. నిత్యవసర వస్తువులు మీద 18 శాతం నుంచి 5 శాతానికి తెచ్చారు. 75 సంవత్సరాలు కాలంలో ఏ ప్రభుత్వం కూడా పన్నులు పెంచింది కానీ తగ్గించింది లేదన్నారు. మన వస్తువులు మనమే తయారు చేద్దాం, మనమే కొనుగోలు చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, ఛాంబర్ ప్రధాన కార్యదర్శి కొమ్మూరి వెంకటాచల ప్రసాద్, ఛాంబర్ కోసాధికారి దొమ్మేటి సాయిబాబు, నల్లా సుబ్బారావు, బేకరీ, స్వీట్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లా మల్లిబాబు, వ్యాపార సంఘాల ప్రతినిధులు అరిగెల నాని, గోకరకొండ గంగన్న స్వామి, మాజీ ఎంఈవో రాజేంద్ర కుమార్, అయ్యల భాషా తదితరులు పాల్గొన్నారు.



## మోడీ పుట్టినరోజు సందర్భంగా కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు

బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసిన బి జె పి నేతలు

ముఖ్య అతిధిగా రాజ్యసభ ఎమ్ పి పాకా

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు లో భాగంగా ఆదివారం అమలాపురం పట్టణంలో ఉన్న బుద్దాల బ్లడ్ బ్యాంకు లో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ ఎంపీ పాకా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, మాకిరెడ్డి మనోజ్, నాగిరెడ్డి స్వామి, మంచిగంటి రామకృష్ణ, మాకిరెడ్డి శివరామకృష్ణ తదితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు జిల్లా కార్యదర్శి అనంతలక్ష్మి, రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు గనిశెట్టి అరవింద్, అల్లవరం మండల అధ్యక్షులు కట్టా నారాయణస్వామి, అయినవిల్లి మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ, డీవీఎస్ రాజు, పొలమూరి వెంకట్, పునుగుపాటి శ్రీనివాసరావు, కొండేటి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ రహదారులే కీలకమన్న మంత్రి వాసంశెట్టి సుభాష్

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** జాతీయ రహదారులు పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తాయని రాష్ట్ర కార్మిక కర్మాగార బాయిలర్లు మరియు బీమా వైద్య సేవలమంత్రి వర్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆది వారం రామచంద్ర పురం ఉండూరు రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యం లో రహదారి కి.మి. 0/0 నుండి 7/240, వెల్ల, కాప వరం, ఉండూరు బ్రిడ్జి వరకు అభివృధి పనులకు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం వెల్ల గ్రామం ఆంజనేయ స్వామి వద్ద మంత్రిచే నిర్వహించి పనులను ప్రారంభించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర రహదారుల నిధుల నుండి ఈ రోడ్డుకు అభివృద్ధికి రూ. 3 కోట్లు అంచనా విలువ తో గ్రానైట్ మెటల్ గ్రానైట్ చిప్స్ రోడ్డుకు ఇరువైపులా బెరమ్స్ ఏర్పాటుకు పనులు నిర్వ హిస్తారన్నారు. ఈ రహదారి అభివృద్ధి మూలంగా ఈ ప్రాంత ప్రజలకు వేగవంతమైన కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. రహదారి కనెక్టివిటీ పెరగడంతో ఎగుమతులు దిగుమతులు పెరగడంతో పాటు పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగుప డతాయన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ డివిజనల్ ఇంజనీర్ సూర్యనారాయణ, జూనియర్ ఇంజనీర్ వెంక టరమణ, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అక్కల రిషిత్ రామ్, స్థానిక ప్రజాప్రతినిధులు అధికార సిబ్బంది పాల్గొన్నారు



## ఉమ్మడి తూర్పు గోదావరిజిల్లా మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ కార్యవర్గం ఎన్నిక

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ఆదివారం రామచంద్రపురంలో కాకినాడ కరాటే మాస్టర్ శంకర్, పిఠాపురం ఆర్చరీ, బాక్సింగ్,టైక్వాండో స్పోర్ట్స్ గేమ్స్ ప్రెసిడెంట్ గా ఉన్న లక్ష్మణ్, ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో నూతనంగా ఏర్పడింది. అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అసోసియేషన్ నెంబర్స్ ఈ మీటింగ్ చాలా ఆనందంగా ఆహ్లాదకరంగా జరిగింది. ఈ సంతోషాన్ని సభ్యులందరితో పంచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గా రాజమండ్రి సీనియర్ కరాటే మాస్టర్ శీలం వెంకటరావుని, ఎన్నుకోవడం జరిగింది. సెక్రటరీ గా అమలాపురం కరాటే మాస్టర్ దేశంశెట్టి సాయిబాబుని, ట్రెజరర్ గా కాకినాడ సత్తిబాబుని,. వైస్ ప్రెసిడెంట్ గా క్రాపవరం శేఖర్ని, .జాయింట్ సెక్రటరీ గా రామచంద్రపురం నుండి పి గణేష్ ని ఆదివారం రామచంద్రపురంలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో నూతనంగా అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అసోసియేషన్ నెంబర్స్ ఈ మీటింగ్ చాలా ఆనందంగా ఆహ్లాదకరంగా జరిగింది. ఈ సంతోషాన్ని సభ్యులందరితో పంచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గా రాజమండ్రి సీనియర్ కరాటే మాస్టర్ శీలం వెంకటరావు ని ఎన్నుకోవడం జరిగింది.



# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

మందమర్రి



స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ జయంతి వేడుకలను ఆదివారం రాజేష్ పివ్వాల్, రాణి పివ్వాల్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాల ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజేష్ పివ్వాల్ మాట్లాడుతూ భగత్ సింగ్ పంజాబీ జాట్ సిక్కు కుటుంబంలో 27 సెప్టెంబరు 1907న పంజాబ్‌లోని లియాల్‌పూర్ జిల్లాలోని బంగా గ్రామంలో అప్పటి బ్రిటిష్ ఇండియా నేటి పాకిస్తాన్‌లో జన్మించాడు విద్యావతి ఆమె భర్త కిషన్ సింగ్ సంధులకు భగత్ సింగ్ జన్మించారు.లాలా లజపత్ రాయ్ మరణం,సాండర్స్ హత్యల తరువాత 1928లో భారత్ లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్ ను ఏర్పాటుచేసింది.అయితే కమిషన్ సభ్యుడిగా ఒక్క భారతీయుడిని కూడా నియమించకపోవడంతో భారత రాజకీయ పార్టీలు దానిని బహిష్కరించాయి. ఫలితంగా దేశవ్యాప్తంగా పలు నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి. 30 అక్టోబరు 1928న కమిషన్ లాహోర్ ను సందర్శించినప్పుడు సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా లాలా లజ్పత్ రాయ్ నేతృత్వంలో నిశ్శబ్ద అహింసా పద్ధతిలో ఒక నిరసన కార్యక్రమం జరిగింది. అయితే హింస తలెత్తడానికి పోలీసులు కారణమయ్యారు.లాలా లజ్పత్ రాయ్ ఛాతీపై పోలీసులు లాఠీలతో కొట్టారు.దాంతో అతను తీవ్రంగా గాయపడ్డారు.ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. పోలీసు అధికారి స్కాట్ను హతమార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్గురు, జై గోపాల్. సుఖ్వ థాపర్లతో అతను చేతులు కలిపాడు. స్కాట్ను గుర్తించిన జై పాల్ అతనును కాల్చమంటూ సింగ్ కు సంకేతాలిచ్చాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ %జీ.ౡ%. సాండర్స్ కనిపించినప్పుడు సింగ్ కు జై పాల్ సంకేతమిచ్చాడు. ఫలితంగా స్కాట్కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంటపడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. భగత్ సింగ్ ను పిన్న వయసులోనే బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జయంతి వేడుకల్లో హెచ్ రవీందర్, సుందిళ్ల రాజన్న, దానపల్లి తిరుపతి, రామిరెడ్డి, లక్ష్మి దేవి, నక్కవెంకటస్వామి, కుమార స్వామి, కొమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## లంచాల మత్తులో అధికారులు!

# పైసలు ఇస్తేనే ఫైల్ పై సంతకం!

మంచిర్యాల



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివిధ మండలాలలోని పలు ప్రభుత్వ శాఖలలోని అధికారులు ఈ ఏడాదిలో గడిచిన 9 నెలల కాలంలో పలువురు అధికారులు విధి నిర్వహణలో లంచం డిమాండ్ చేసి రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు చిక్కారు.నస్పూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించిన ఎన్.సుగుణాకర్ ఒక దోపిడి కేసులో 2లక్షలు తస్కరణకు సంబంధించిన ఫిర్యాదు అందించిన బాధితుడిని బెదిరించి 30 వేలు లంచం డిమాండ్ చేసిన కేసులో ఏసీబీ అధికారులు ఏప్రిల్ 18న ఎస్సై కేసు నమోదు చేశారు. మంచిర్యాల మండల తహసీల్దార్ కార్యాలయంలో రైతు భూమి సర్వే చేసి నివేదిక, పంచనామ కాపీని అందించేందుకు సహాయం చేయడానికి 16 వేలు డిమాండ్ చేసి నాలుగు వాయిదాలుగా ఫోన్ పే ద్వారా తీసుకొని మళ్ళీ 10 వేలు డిమాండ్ చేసి నగదు రూపంలో అందించాలని రైతును డిమాండ్ చేసిన నేరంలో డిప్యూటీ సర్వేయర్ పోలం మంజుల,ప్రైవేట్ వ్యక్తి ప్యాగ ఉదయ్ కుమార్ ను జూన్ 4న ఏసిబి అధికారులు వీరిపై కేసు నమోదు చేశారు. కోటపల్లి మండలంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తించిన అకిరెడ్డి నవీన్ కుమార్ ఒక రైతు భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు తండ్రి ఆధార్ నమోదు చేసి ప్రాసెస్ చేసి ఉన్నతాధికారులకు దస్తావేజులు సమర్పించడానికి 10 వేలు లంచం డిమాండ్ చేసిన నేరంలో ఏసీబీ అధికారులు డిప్యూటీ తహసీల్దార్ తో పాటుగా ప్రైవేట్ వ్యక్తి అంజన్న పై జూలై4న వీరీ పై కేసు నమోదు చేశారు.మంచిర్యాల సహాయ కార్మిక అధికారి, సిర్పూర్ కాగజ్ నగర్ ఇన్చార్జి కాటం రామ్మోహన్, భవన నిర్మాణ సంఘం లో కార్మికుడిగా నమోదు చేసుకొని విధులు నిర్వర్తిస్తున్న వ్యక్తి మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు అతని మరణానికి సంబంధించిన అంత్యక్రియలు ఖర్చు కోసం పత్రాలు ప్రాసెస్ చేయడానికి 50 వేలు లంచం డిమాండ్ చేసిన కేసులో జూలై 18న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు.ఇదే రోజున బెల్లంపల్లి సహాయ కార్మిక అధికారిని పాక సుకన్య భవన నిర్మాణ కార్మికుడు సహజ మరణ దావతో పాటుగా అంత్యక్రియలు ఖర్చుల దస్తావేజును ప్రాసెస్ చేయడానికి ఉన్నతాధికారుల అనుమతికి పంపడానికి 30 వేలు లంచం డిమాండ్ చేసిన కేసులో ఏసీబీ అధికారులు ఆమెతో పాటుగా వ్యక్తిగత సహాయకురాలు రాజేశ్వరి పై కేసు నమోదు చేశారు.కోటపల్లి ఆరోగ్య కేంద్రం ఇన్చార్జితో పాటుగా అంగరాజు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించిన గడియారం శ్రీనివాస్ ఒక వ్యక్తికి సంబంధించిన కరువు బత్యాల బిల్లులు సిద్ధం చేయడానికి వాటిని కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డి.డి.ఓ.కి సమర్పించడానికి 6వేలు లంచం డిమాండ్ చేసిన నేరంలో ఏసీబీ అధికారులు ఆగస్టు 12న కేసు నమోదు చేశారు.హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ కార్యదర్శి అక్కల వెంకటస్వామి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుడి ఇంటి బిల్లు కోసం 1 లక్ష మంజూరుకి బేస్మెంట్ ఫోటోలు తీసి దశలవారీగా పురోగతి ని యాప్ లో అప్లోడ్ చేయడానికి లబ్ధిదారుని నుండి కార్యదర్శి 20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు సెప్టెంబర్ 3న రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.కన్నేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోని పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి విభాగంలో టెక్నికల్ అసిస్టెంట్ బానోతు దుర్గాప్రసాద్,లబ్ధిదారుడికి సంబంధించిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద నిర్మింపబడిన పశువుల కొట్టడానికి సంబంధించిన కొలతను కొలతల పుస్తకంలో నమోదు చేసి పెండింగ్ బిల్లును మంజూరుకై 10 వేలు లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులు ఈనెల 28న రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని కేసు నమోదు చేశారు.ప్రభుత్వాధికారులకు వేలల్లో,లక్షల్లో జీతాలు అందిన కొంతమంది అక్రమ సంపాదనకు పక్కదారులు తొక్కుతూ ప్రజల రక్తం పిలుస్తూ పైశాచిక ఆనందం పొందుతూ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారు.ఏసీబీ అధికారులు అవినీతి అధికారులపై దాడులు ముమ్మరం చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని ప్రజలు గ్రామాలలో చర్చించుకుంటున్నారు.

# పంట సాగుకు సమృద్ధిగా యూరియా నిల్వలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల

జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని చెన్నూరు మండలం సుద్దాల గ్రామంలో గల ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి యామిని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి ఆకస్మికంగా సందర్శించి యూరియా నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ, సంబంధిత శాఖల సమన్వయంతో జిల్లాలోని రైతులందరికీ పంట సాగుకు అవసరమైన యూరియా అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, సాగుకు అవసరమైన యూరియా తీసుకొని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ముందస్తు సాగుకు, అవసరానికి మించి యూరియా తీసుకోకూడదని, యూరియా పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సాగు చేస్తున్న రైతులకు సమయానుసారంగా యూరియా అందించడం జరుగుతుందని, ఈ మేరకు రైతులు సహకరించాలని తెలిపారు. అంతకుముందు చెన్నూరు మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సర్వే ల్యాండ్ ఎ.డి. శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ప్రభుత్వం త్వరలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు ఇతర సంబంధిత ఎన్నికల అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు శిక్షణలో అందించిన అంశాలను నేర్చుకుని ఎన్నికల నిర్వహణలో ఖచ్చితంగా వ్యవహరించాలని, ప్రక్రియ నిర్వహణలో అనుమానాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తిగా యువత విద్యార్థులు తీసుకోవాలి

**పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్**

ఆదిలాబాద్



అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి జిల్లా అధ్యక్షులు ప్ర ధాన కార్యదర్శి సాయికుమార్ అశోక్ మాట్లాడుతూ స్వాతం త్ర్య సమర యోధుడు, ప్రఖ్యా త ఉద్యమకారుడు, ఎర్ర కాగి తాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడని కొనియాడారు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదా న్ని ఇచ్చింది కూడా భగత్ సిం గే నని, భారత స్వాతంత్ర్యోద్య మం లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో అతను ఒకడు. ఈ కారణంగా నే షహీద్ భగత్ సింగ్ గా కొని యాడబడుతున్నాడు.1929 లో భగత్ సింగ్ జననం 28 సెప్టెంబరు 1907బంగా, జార న్వాలా తహ్సీల్, ఫైసలాబాద్ జిల్లా(ల్యాల్‌పూర్ జిల్లా), పంజా బ్, బ్రిటిష్ పాలిత భారతదేశం (నేడు పాకిస్తాన్) మరణం (వ యసు 23) లాహోర్, పంజాబ్, బ్రిటిష్ పాలిత భారతదేశం, (నే డు పాకిస్తాన్) నవజవాన్ భా రత సభహిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ కీర్తి కి సాన్ పార్టీ ఉద్యమంభారత స్వాతంత్ర ఉద్యమంహిందు స్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ స్థాపక సభ్యులలో ఆయన ఒక డు. ఇప్పటి పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా గ్రామం లో కిషన్ సింగ్, విద్యావతి దం పతులకు భగత్ సింగ్ జన్మిం చాడు. భారత్‌లో బ్రిటీషు పా లన ను వ్యతిరేకిస్తూ విప్లవాత్మ క ఉద్యమాలను చేపట్టిన కు టుంబంలో అతను జన్మించా డు. యుక్త వయస్సులోనే ఐరో పా విప్లవ ఉద్యమాలను గురిం చి చదివిన సింగ్ అరాజకవా దం, సామ్యవాదమునకు ఆకర్షి తుడయ్యాడు. అనేక విప్లవా త్మక సంస్థల్లో అతను చేరాడు. గణతంత్ర సంఘంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ అనతికాలం లోనే అందులోని నాయకుల్లో ఒకడుగా ఎదిగిన అతను, ఆ తర్వాత దానిని హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం గా మార్చాడు. భారత, బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డి మాండ్ చేస్తూ 64 రోజులు చే పట్టడం ద్వారా సింగ్ విపరీత మైన మద్దతును కూడ గట్టుకు న్నాడు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజ్‌ప త్ రాయ్ హత్య నేపథ్యంలో ఒ క పోలీసు అధికారిని కాల్చినం దుకు అతనిని ఉరితీశారు. అ తను ఉత్తరదాయిత్వం భారత స్వాతంత్ర్య సిద్ధికి పోరాడేలా భారత యువతను ప్రేరేపించిం ది. నాయకులు రవి తుకారం జ్యోతిరామ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 13 జడ్పీలు

**ఎస్సీలకు 6, ఎస్టీలకు 4, అన్ రిజర్వ్‌డ్ 8 రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి**

**లాటరీ పద్ధతిలో మహిళలకు 50 శాతం స్థానాల ఎంపిక**

ఆదిలాబాద్

రాష్ట్రంలోని జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలలో బీసీలకు 13 కేటా యించారు. ఎస్సీలకు 6, ఎస్టీ లకు 4, మిగిలిన 8 స్థానాలను జనరల్ కేటగిరీకి నిర్దేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీరాజ్ శాఖ శనివా రం రాత్రి తుది రిజర్వేషన్లను ఖరారు చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఈ జాబి తాలను రూపొందించింది. ఇ ప్పటికే వార్డులు, గ్రామ పంచా యతీలు, ఎంపీటీసీ, జడ్పీటీ సీ, ఎంపీపీ, జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ రి జర్వేషన్లను ఖరారు చేయ గా శనివారం మహిళా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయింది. పంచా యతీరాజ్ డైరెక్టరేట్‌లో రాష్ట్రం లోని 31 జిల్లా పరిషత్ ఛైర్ ప ర్సన్ స్థానాల రిజర్వేషన్ల ప్రక్రి యను నిర్వహించారు. రాజ కీయ పార్టీల సమక్షంలో మొ త్తం స్థానాలలో 50 శాతానికి లాటరీలు తీసి వాటిని మహి ళా రిజర్వేషన్ స్థానాలుగా ఎం పిక చేశారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల జాబితా ను రూపొందించి శనివారం రా త్రి గెజిట్ నోటిఫికేషన్ విడుద ల చేశారు. జిల్లాల్లో కలెక్టర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలలో మ హిళా రిజర్వేషన్లను ఖరారు చేయగా ఆర్డీవోలు తమ పరి ధిలోని సర్పంచులు, ఎంపిటీ సీల రిజర్వేషన్ల జాబితాను, ఎంపీడీవోలు పంచాయతీ వార్డులలో రిజర్వేషన్ల జాబితా ను సిద్ధం చేశారు. రాత్రి పొద్దు పోయేంతవరకు జిల్లాల నుంచి డైరెక్టరేట్‌కు సమాచారం రాగా వివరాలను క్రోడీకరించి గెజిట్ల ను విడుదల చేశారు. ఆదివా రం ఉదయం రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించారు.


**ఛైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేష న్లు ఇలా**

ఎస్టీలకు ఖమ్మం, వరంగల్. ఈ కేటగిరీలో మహిళలకు కేటా యించిన స్థానాలు– ములుగు, నల్గొండ.ఎస్సీలకు సంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల, జోగులాంబ గద్వాల. ఈ కేటగిరీలో మహి ళలకు కేటాయించిన స్థానాలు– హనుమకొండ, జనగామ, రం గా రెడ్డి, బీసీలకు జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, కు మురంభీం ఆసిఫాబాద్, నిర్మ ల్, సిద్దిపేట, సూర్యాపేట, వికా రాబాద్, ఈ కేటగిరీలో మహిళ లకు కేటాయించిన స్థానాలు మహబూబ్‌నగర్, మంచిర్యా ల, నాగర్‌కర్నూల్, నిజామాబా ద్, యాదాద్రి భువనగిరి, వన పర్తి.జనరల్ కేటగిరీలో భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, మహ బూబాబాద్, మెదక్ ఉండగా ఈ కేటగిరీలో మహిళలకు కే టాయించిన స్థానాలు– ఆదిలా బాద్, జగిత్యాల, నారాయణ పేట, పెద్దపల్లి.

**అక్కడా మహిళలు పోటీ చేయవచ్చు**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేట గిరీల్లో తమకు కేటాయించిన స్థానాల్లోనే గాక మహిళలు ఇ తర స్థానాల్లోనూ పోటీ చేయ వచ్చని ప్రభుత్వం గెజిట్‌లో పే ర్కొంది.

## దసరా సెలవుల్లో ఉచిత నృత్య శిక్షణ శిబిరం



కాగజ్ నగర్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని బాలభారతి స్కూల్‌లో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, మోక్షిత డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో దసరా సెలవుల సందర్భంగా గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు ఉచిత నృత్య శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జడ్‌పిఎస్‌ఎస్ స్కూల్ పెట్రోల్ పంప్, గౌట్ హైస్కూల్, శిశుమందిర్ హైస్కూల్, భట్టుపల్లి గౌట్ హైస్కూల్ విద్యార్థులతో పాటు పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. శిక్షణ శిబిరాన్ని జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్ మరియు కేశవ్ సర్ సందర్శించి, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉచితంగా నృత్య కళను నేర్పిస్తున్న డాన్స్ మాస్టర్ డోంగ్రే సంతోష్ ను అభినందించారు. మాస్టర్ డోంగ్రే సంతోష్ మాట్లాడుతూ, శిక్షణ పొందిన విద్యార్థులతో వచ్చే నెలలో ప్రత్యేక నృత్య ప్రదర్శన నిర్వహిస్తామని, ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తామని తెలిపారు. సుమారు 60 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. వీరిలో జడ్.పి.ఎస్.ఎస్ స్కూల్ పెట్రోల్ పంప్, ఓల్డ్ హైస్కూల్, కేరళ స్కూల్, డి.ఏ.వి స్కూల్, శిశుమందిర్ హైస్కూల్, వివేకానంద జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఉన్నారు.



# అక్టోబర్ 16న హౌస్ ఆఫ్ గ్రేస్ ప్రేయర్ ఫెలోషిప్ వారి రెండవ కృతజ్ఞత పండుగ

- అందరినీ ప్రేమ పూర్వకంగా ఆహ్వానిస్తున్నాం,
- గ్రేస్ గార్డెన్ ప్రార్థన స్థలం శంకుస్థాపన
-అవమానాలు,అనుభవాలుఅద్భుతాలు పుస్తకం ఆవిష్కరణ
- పాస్టర్ శ్రీనివాస్ రావు, జ్యోతి దంపతులు వెల్లడి






**కొవ్వూరు,విశ్వం వాయిస్ న్యూస్:** హౌస్ ఆఫ్ గ్రేస్ ప్రేయర్ ఫెలోషిప్ వారు రెండవ కృతజ్ఞత పండుగ అక్టోబర్ 16న జరుగును అని పాస్టర్ శ్రీనివాస్ రావు,జ్యోతి దంపతులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు వివరాలు తెలుపుతూ...అక్టోబర్ 16న కొవ్వూరు హౌస్ ఆఫ్ గ్రేస్ ప్రేయర్ ఫెలోషిప్ గ్రేస్ గార్డెన్, లే అవుట్ 2 ప్రభుత్వ కాలనీ నందు 7 గంటలు నిర్విరామంగా గొప్ప బహిరంగ కూడిక జరుగును, కృతజ్ఞత పండుగకు ముఖ్య అతిథులుగా పాస్టర్ పాల్, పాస్టర్ జాన్ కన్నా,పాస్టర్ పెద్దిరాజు,బిషప్ జోసఫ్, బ్రదర్ రవికుమార్,బ్రదర్ దుర్గా ప్రసాద్ పాల్గొంటారు, సభలో డాక్టర్ డి చార్లెస్ స్టీఫేన్, బిషప్ లాల్ బహదూర్ శాస్త్రి,పాస్టర్ బిజాయ్ తుడియన్,బ్రదర్ విజయ్ కుమార్,పాస్టర్ లేవీ లక్ష్మణ్,బ్రదర్ రాజ్ పాల్ రాజమండ్రి,పాస్టర్ బుచ్చిబాబు, బ్రదర్ స్టీఫెన్ బాబు,వాక్యోపదేశం అందించెదరు,ఈ కృతజ్ఞతా పండుగా ముఖ్య ఉద్దేశం అందరూ రక్షించబడాలని, దేవుని వాక్యము ఎరిగి దేవుని ప్రేమను,ఆశీస్సులు పొందాలని,అలాగే ఏడు భాషలతో కూడిన వాక్యము,ఏడు సంగీత వాయిద్యములతో దేవునిని స్తుతించుట ప్రత్యేక ఆకర్షణగా క్వయర్ వారు మంచి గీతాలు ఆలపించెదరు. అద్భుతమైన సజీవ సాక్షములు కలవు, కృతజ్ఞత పండుగకు ప్రజలందరూ విచ్చేసి దేవుని దీవెనలు పొందాలని,ఒక్క రోజు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన వారు 9553501501, 938115451ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,ముందుగా గ్రేస్ గార్డెన్ ప్రార్థన స్థలాన్ని దైవజనుల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం అనంతరం పాస్టర్ శ్రీనివాస్ రావు నేను స్వయంగా రాసిన అవమానాలు,అనుభవాలుఅద్భుతాలు అనే పుస్తకం ఆవిష్కరణ వేడుక కూడా నిర్వహించబోతున్నాం, విచ్చేసిన క్రైస్తవ విశ్వాసులందరికీ ప్రేమ ఎందుకు కలదని ఆయన అన్నారు.సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆంధ్రానగర్ ప్రార్థన మందిరంలో ఆదివారం ఆరాధనలో బ్రదర్ రాజు పాల్ ప్రార్థన చేసి విశ్వాసులకు పంపిణీ చేశారు.

## గుర్రంజాషువా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరిన టి.కే విశ్వేశ్వరరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక గోకవరంబస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ క్యాంస విగ్రహం వద్ద ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ రాజమండ్రిలో పర్యటించి 81 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేయబడినటువంటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ టీ.కే విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, గుర్రం జాషువా పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గుర్రం జాషువా విగ్రహాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుని కోరగా అందుకు అంగీకరించి రాజమండ్రిలో గుర్రం జాషువాకి విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజమండ్రి నగరంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ నాయకులందరూ కూడా పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగరాన్ని పర్యటించడం ప్రజలకు మహాభాగ్యం

గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా
సొంత ఖర్చుతో విగ్రహం ఏర్పాటు చేస్తా
ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజమండ్రిలోపర్యటించడం,ప్రజాకవి గుర్రం జాషువా రాజమండ్రి కోటిలింగాల పేటలో ఐదేళ్ళు నివసించడం ఇక్కడి ప్రజలకు మహాభాగ్యమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కొనియాడారు. డాక్టర్ అంబెద్కర్ రాజమండ్రి పర్యటించిన 81 సంవత్సరాల వేడుక,గుర్రం జాషువా 130 వ జయంతి వేడుకలు దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కోరుకొండ చిరంజీవి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు,ఇతర నాయకులు తొలుత అంబెద్కర్ విగ్రహానికి, గుర్రం జాషువా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జాషువా జయంతి సందర్భంగా నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు.అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమండ్రి నగరంలో దళిత నాయకులు కోరిక మేరకు పలు ప్రాంతాల్లో అంబెద్కర్,బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలు నెలకొల్పుతున్నామని చెప్పారు. అంబేద్కర్ లాంటి మేధావి దేశానికి తరగని ఆస్తి అని కొనియాడారు. ఆలాంటి గొప్ప మేధావి రాజమండ్రిలో పర్యటించిన సంగతిని నేటి తరం ప్రజలకు నిర్వాహకులు ఈ కార్యక్రమం ద్వారా తెలియచేయడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు.1930 సంవత్సరం నుంచి కోటిలింగాలపేటలో ఐదేళ్ళు నివసించిన గుర్రం జాషువా చిత్రపరిశ్రమకు చేసిన సేవలు అమోఘమని, కవికోకిల గుర్రం జాషువా విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేయాలో నాయకులు సూచిస్తే ఆ ప్రాంతంలో తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తానని ఆయన హామీ

ఇచ్చారు.అధ్యక్షత వహించిన కోరుకొండ చిరంజీవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, వైస్రాయ్ కౌన్సిల్ మెంబరుగా 1944 సెప్టెంబరు 28 న రాజమండ్రి పర్యటించారని, ఆనాటి మున్సిపల్ కౌన్సిల్ ఆయనకు పౌర సన్మానం చేసిందని చెప్పారు.నవయుగ కవి చక్రవర్తి, కవికోకిల, కళా ప్రపూర్ణ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత స్వర్గీయ గుర్రం జాషువా కోటిలింగాల పేటలో నివసించి ఎన్నో రచనలు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్య శిష్యుడైనటువంటి పంతగడ బాలకృష్ణ కుమారులైన పంతగడ పావన పండరిరామ్ (బిఎస్ఎన్ఎల్ డివిజనల్ ఇంజనీర్), పీహెచ్ వి వి ప్రసాద్( టుబాకో బోర్డు ఆక్షన్ సూపర్నెంట్) ను ఎమ్మెల్యే చేతుల మీదుగా దుస్సాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్ ,దారా ఏసురత్నం ,అర్ధాల కుమార్ బాబు, టికె విశ్వేశ్వరరెడ్డి, మజ్జి రాంబాబు,చాపల చినరాజు, సోమా బత్తుల విజయ్, మొకమాటి సత్యనారాయణ, కాపారపు రాజబాబు బొర్ర చిన్ని ,మోతా నాగ లక్ష్మి ,తురకల నిర్మల, మహమ్మద్ భాష, బి రత్నం, కోరుమిల్లి విజయ శేఖరు, తాళ్లూరు విజయ్ కుమార్ ,అజ్జరపు రమేష్, కోరుకొండ మురళీకృష్ణ,గండి ప్రదీప్ కుమార్,పాడి రామారావు, డిఎంఆర్ శేఖర్,విజయ్ పాల్, దాసి వెంకట్రావు , ఎల్వి ప్రసాద్ రావు,కేకే సంజీవరావు,సానబోయిన రామారావు,బి సత్య వెంకట ప్రతాప్,పోలవరపు రాము, రఫాయెల్,దియ్యన ఠాగూర్, కాశీ నవీన్ కుమార్ ,రాచపల్లి ప్రసాద్ , మర్రి బాబ్జి ,సిహెచ్ సుబ్బారావు,అంబటి సత్యనారాయణ ,జల్లి ప్రసాద్,మోత్రపు రాజబాబు,కొల్లాటి చిట్టిబాబు,బర్రె కొండబాబు, నాయక్, బత్తుల కిరణ్ బాబు,కడలి రామకృష్ణ , మామిడి శ్రీనివాసరావు , ఉల్లంపర్తి ఆనంద్, ఉడమల నాగేశ్వరరావు, జాగృతి కుమార్,బి రత్నం, తగరం సురేష్, పివి సమీరా, టీఎస్ ప్రభాకర్, సిహెచ్ కుర్మయ్య, కొమ్మర్తి బాబ్జి, ప్రభాకర్, కొండపు ప్రాన్సిస్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## వై.ఎస్ షర్మిలరెడ్డిని కలిసిన డాక్టర్ టి.కె.విశ్వేశ్వరరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, రాజమండ్రి జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.కె. విశ్వేశ్వరరెడ్డి,ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా అన్ని జిల్లాలో ఎదుర్కొంటు న్న సమస్యలను వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డి సానుకూలంగా స్పందించి నేనున్నాను అని భరోసా ఇవ్వడం జరిగింది.


## భగత్ సింగ్ ను యువతకు ఆదర్శంగా తీసుకోవాలి.



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సర్దార్ భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ సీనియర్ నాయకులు నల్లా రామారావు,పీఎంపీ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు అన్నారు. భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా స్థానిక రాజేంద్రనగర్ లో భగత్ సింగ్ విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ విగ్రహానికి సీపీఐ సీనియర్ నాయకులు నల్లా రామారావు,నల్లా భ్రమరాంబ,పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నల్లా రామారావు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో భగత్ సింగ్ పాత్ర మరవలేనిదని, భగత్ సింగ్ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు.బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28 న బంగా అనే గ్రామంలో జన్మించారని, 23 సంవత్సరాల వయస్సు లోనే దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ త్యాగనిరతి నేటి యువతకు స్ఫూర్తి అని అన్నారు, ప్రతీ ఏడు జయంతిని వర్ధంతిని నిర్వహిస్తున్న నల్లా రామారావు,నల్లా భ్రమరాంబ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బొట్టా వీరబాబు, కేటీ శ్రీనివాస్, కొడమటి బవర్రాజు,పేర్ని నూకరాజు,కొణపల సుబ్రహ్మణ్యం,గుంటముక్కల కుమార్ వేగు,కొండపల్లి ప్రసాద్,కర్రా మురళి, గుత్తి నాగు,జెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని నమ్ముకుంటే అంతటా శుభమే

బైపాస్ రోడ్డు శ్రీ కనక దుర్గ అమ్మవారిని దర్శించుకున్న
చైర్మన్ కుడుపూడి సత్తిబాబు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** కనకదుర్గ అమ్మవారి కృప ప్రజలందరికీ అందాలని రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆకాంక్షించారు.అమ్మవారి ని నమ్ముకుంటే అంతటా శుభమే జరుగుతుందని తెలిపారు.స్థానిక బైపాస్ రోడ్డులోని అశోక్ నగర్ రెల్లిపేటలో కొలువై ఉన్న శ్రీకనక దుర్గ అమ్మవారిని ఆదివారం సత్తిబాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా విజయ దశమి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధి బంగారు నాగేశ్వరరావును అభినందించారు. అనంతరం అక్కడ జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో కుడు పూడి సత్తిబాబు పాల్గొని, భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.సత్తిబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ అమ్మ వారిని నమ్ముకున్న వారికి శాంతి, సౌకర్యాలకు లోటు ఉండదని చెప్పారు. విజయదశమి పండుగ మనుషులందరినీ ఒక్కటిగా చేసే గొప్ప పర్వదినం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బంగారు వెంకట రమణ,దంగేటి అన్నవరం,గొర్రెపర్తి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ధార్ గ్యాంగ్ కదలికలపై పోలీసుల నిఘా

మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న ఎస్ఐ డి రామ్ కుమార్




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలంలో ధార్ గ్యాంగ్ దొంగలు తిరుగుతున్నారని కావున మండల ప్రజలు ఒంటరిగా తిరగవద్దని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ డి రామ్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.రామ్ కుమార్ విలేకరులకు తెలియజేస్తూ అర్ధరాత్రి ఎవరైనా తలుపు తడితే తీయవద్దని నిర్ధారించుకుని తలుపు తీయాలని అన్నారు. ధార్ గ్యాంగ్ కదలికలపై పోలీసుల నిఘా ఉంచామని అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే 112 కు ఫోన్ చేయాలని సీతానగరం ఎస్ ఐ తెలిపారు. ఈ ధార్ గ్యాంగ్ దోపిడీలకు,దాడులకు పాల్పడే మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారని ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా పరిసరాల ప్రాంతాల్లో తిరుగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం ఉందని అన్నారు. ఈ ధార్ గ్యాంగ్ గ్రామాల చివర్లో ఉంటున్న ఇళ్లను లక్ష్యంగా పెట్టుకుంటారని అన్నారు. ప్రాదమిక సమాచారం ప్రకారం ఈ గ్యాంగ్ ఈ నెల 18న రాత్రి సమయంలో నెల్లూరు జిల్లా,కావలి టు టౌన్ ఏరియాలో, 23న రాత్రి సమయంలో కాకినాడ జిల్లా,పత్తిపాడులో ఒక గోల్డ్ షాప్ లో మరియు 24న రాత్రి సమయంలో తూర్పుగోదావరి జిల్లా,నల్లజర్లలో 26 న తణుకులో కూడా ఈ ధార్ గ్యాంగ్ దొంగతనానికి పాల్పడ్డారని అన్నారు. ఈ ధార్ గ్యాంగ్ పగలు రిక్కీ చేసి రాత్రులు నలుగురు లేక ఐదుగురు కలసి దొంగతనం చేస్తారని అన్నారు.ఈ గ్యాంగ్ ఉదయం వేళల్లో ఆటోల్లో తిరుగుతూ రెక్కీ నిర్వహిస్తున్నారని అర్ధరాత్రి కాగానే రెక్కీ నిర్వహించిన ఇళ్లలోకి చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. వారు దొంగతనానికి పాల్పడుతుండగా అడ్డువచ్చిన కుటుంబ సభ్యులపై దాడులు చేస్తున్నారని ఆపై ఇళ్లల్లో ఉన్న బంగారం,డబ్బు,ఇతర విలువైన ఆభరణాలు ఎత్తుకెళ్లిపోతున్నారని తెలియజేశారు. కావున మండల ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులు ఎవరన్నా మీ ఏరియాలలో తిరుగుతూ ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఎస్ఐ డి రామ్ కుమార్ తెలియజేశారు.

## గోదావరిలో ఇద్దరు భవానీ భక్తుల గల్లంతు..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి నదిలో స్నానమాచరించడానికి వచ్చిన ఇద్దరు భవానీ భక్తులు రాజమండ్రి పుష్కరాలరేవు వద్ద శనివారం సాయంత్రం గల్లంతయ్యారు.గోదావరి నది ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో స్నానమాచరించడానికి వచ్చిన ఇరువురు భవాని భక్తులు నీటి ప్రవాహంలోకి కొట్టుకొని పోయారు.ఈ విషయం తెలుసుకున్న త్రీ టౌన్ పోలీసులు హుటాహుటిన జాలర్లను పెట్టి గాలించినప్పటికీ వారి ఆచూకీ కనబడలేదు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పుష్కరాలరేవు దగ్గరకు వచ్చి లబోదిబోమని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆదివారం ఉదయం వారి ఆచూకీ కోసం మళ్లీ గాలింపు చర్యలు ప్రారంభించనున్నారు. సంఘటనా స్థలానికి సెంట్రల్ జోన్ డిఎస్పి, 3 టౌన్ సిఐ చేరుకున్నారు. వరద ప్రవాహం ఉధృతంగా ఉన్న పరిస్థితుల్లో స్నానానికి అనుమతించడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.



# స్వదేశీకి దన్ను!



న్యూఢిల్లీ

అమెరికా సుంకాల వేళ.. స్వదేశీ ఉత్పత్తులే కొనాలని ప్రధాని మోదీ మరోసారి దేశ ప్రజలకు పిలుపిచ్చారు. గాంధీ జయంతి (అక్టోబరు 2) నాడు ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేయాలని కోరారు. ఇవి దేశీయ ఉత్పత్తులని సగర్వంగా చెబుతూ.. సోషల్ మీడియాలో పోస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. దానికి 'స్థానిక ఉత్పత్తులకే ప్రాధాన్యం (వోకల్ ఫర్ లోకల్)' అనే హాస్టాగ్ జోడించాలన్నారు. ఆర్ఎసఎస్ ఆవిర్భవించి ఈ విజయదశమితో వందేళ్లవుతున్న సందర్భంగా ఆ సంస్థపై ప్రశంసలు కురిపించారు. క్రమశిక్షణ, నిస్వార్థ సేవే సంఘ్ బలమని తెలిపారు. ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమైన 'మన్ కీ బాత్' 126వ సంచికలో ప్రధాని ప్రసంగించారు. స్వాతంత్ర్యానంతరం ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు వెలవెలబోయిందని.. గత 11 ఏళ్లలో తన పాలనలో దేశమంతా ఖాదీకి ఆకర్షితమవుతోందని తెలిపారు. చేనేత, హస్తకళల రంగాల్లో కూడా గుణాత్మక మార్పులు వస్తున్నాయని చెప్పారు.

**సంఘ్ అసాధారణ ప్రయాణం..**

స్వయంగా ఆర్ఎసఎస్ ప్రచారక్ అయిన మోదీ.. దసరాకు ఆర్ఎసఎస్ ఏర్పాటై నూరేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆ సంస్థను శతధా కొనియాడారు. సంఘ్ కార్యకర్తలకు 'దేశమే ఫస్ట్' అని స్పష్టంచేశారు. 'మేధో బానిసత్వం నుంచి దేశాన్ని విముక్తి చేసేందుకు 1925లో విజయదశమినాడు కేశవ్ బలిరాం హెడ్గేవార్ ఆర్ఎసఎసను నెలకొల్పారు. వందేళ్లుగా సంఘ్ జాతి సేవలో అవిశ్రాంతంగా నిమగ్నమైంది' అని తెలిపారు. ఆర్ఎసఎస్ ప్రస్తుత చీఫ్ సర్‌సంఘుచాలక్ భాగవత్ నాయకత్వాన్ని ప్రధాని కొనియాడారు.

**నేవీ అధికారిణులకు ప్రత్యేక ప్రశంస**

మన్ కీ బాత్ ప్రసంగం సందర్భంగా ప్రధాని భారత నౌకాదళానికి చెందిన ఇద్దరు మహిళా అధికారులతో ప్రత్యేకంగా సంభాషించారు. లెఫ్టినెంట్ కమాండర్లు దిల్‌నా,రూప.. ప్రపంచ ప్రదక్షిణ నిమిత్తం 'నావికా సాగర్ పరిక్రమ'లో పాలుపంచుకోవడం ద్వారా నిజమైన ధైర్యసాహసాలను, మొక్కవోని సంకల్పాన్ని ప్రదర్శించారని కొనియాడారు. ఐఎన్ఎసవీ 'తరిణి' నౌకలో వారి పరిక్రమ యాత్ర గత ఏడాది అక్టోబరు 2న గోవాలోని నేవల్ ఓషన్ సెయిలింగ్ నోడ్ నుంచి ప్రారంభమైంది. నాలుగు ఖండాలు, మూడు మహాసముద్రాలు, మూడు ద్వీపకల్పాలు, ప్రతికూల వాతావరణం, సవాళ్ల నడుమ 50 వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఈ ఏడాది మే 29న తిరిగి గోవా తీరానికి చేరుకున్నారు.

**భగత్ సింగ్, లతా మంగేష్కర్‌లకు నివాళి..**

స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ భారతరత్న, ప్రముఖ గాయని లతా మంగేష్కర్ ల జయంతి సందర్భంగా ప్రధాని మోదీ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ ఉరికంబం ఎక్కారని..దానికి ముందు ఆయన ఆంగ్లేయులకు లేఖ రాశారని అన్నారు. ఇందులో తమను ఉరి కంబాలకు బదులు తూటాలతో చంపాలని భగత్‌సింగ్ కోరినట్లు తెలిపారు. ఆ లేఖ ఆయన సాహసానికి నిదర్శనమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భగత్ సింగ్ ఎప్పుడూ ముందుండే వారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. ప్రముఖ గాయని లతా మంగేష్కర్ పాడిన దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయన్నారు. భారతీయ సంస్కృతి, సంగీతంపై ఆసక్తి ఉన్న ఎవరైనా ఆమె పాటలను విని మంత్రముగ్ధులైపోతారని కొనియాడారు.

**ఛత్ పూజకు యునెస్కో గుర్తింపు: ప్రధాని మోదీ**

ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు (సెప్టెంబర్ 28) తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 126వ ఎపిసోడ్‌లో ప్రసంగించారు. ముందుగా ఆయన స్వాంతత్ర్య సమరయోధుడు భగత్ సింగ్‌కు నివాళు లర్పించారు. భగత్ సింగ్ ప్రతి భారతీయునికి, ముఖ్యంగా దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకుడని అన్నారు. ఉరి తీయడానికి ముందు భగత్ సింగ్.. బ్రిటిష్ వారికి ఒక లేఖ రాశారు. 'నన్ను, నా సహచరులను యుద్ధ ఖైదీలుగా చూడాలని నేను కోరుకుంటున్నాను. అందుకే ఉరితీయడంతో కాకుండా నేరుగా కాల్చి చంపడం ద్వారా మా ప్రాణాలను తీయాలి' అని ఆయన కోరారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. లతా మంగేష్కర్ జయంతి కూడా ఈ రోజే కావడంతో ప్రధానమంత్రి ఆమెను స్మరించుకున్నారు. ఆమె పాడిన దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని అన్నారు. లతా దీదీకి హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఆమె ప్రతి సంవత్సరం తప్పకుండా నాకు రాఖీ పంపేదని ?ప్రధాని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రధాని మోదీ లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపతో సంభాషించారు. ఈ ఇద్దరు ధైర్యవంతులైన అధికారులను ప్రజలకు పరిచయం చేయాలనుకుంటున్నానని అన్నారు. ఛత్ పూజను యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. ఛత్ పూజ సూర్య దేవునికి సంబంధించిన పూజ. భక్తులు అస్తమించే సూర్యుని ముందు ప్రార్థనలు చేస్తారని ప్రధాని వివరించారు. ఈ పండుగ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందన్నారు. ఛత్ పూజ దీపావళి తర్వాత వచ్చే ముఖ్యమైన పండుగ. భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాల కారణంగా, కోల్‌కతా దుర్గా పూజ కూడా యునెస్కో జాబితాలో భాగమైంది. మన సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తే, ప్రపంచం కూడా వాటి గురించి తెలుసుకుంటుందని మోదీ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న కొన్ని ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను కోరారు. గత 11 ఏళ్లలో దేశ ప్రజలలో ఖాదీపై ఆకర్షణ గణనీయంగా పెరిగిందన్నారు. మన చేనేత, హస్తకళల రంగం కూడా గణనీయమైన మార్పులను చూస్తోందన్నారు. ఇదే కార్యక్రమంలో 100 ఏళ్ల ఆర్ఎస్ఎస్ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. త్యాగం, సేవా స్ఫూర్తి, క్రమశిక్షణ సంఘ్‌కున్న నిజమైన బలమని ప్రధాని అన్నారు. లక్షలాది మంది స్వచ్ఛంద సేవకులు తమ ప్రతి ప్రయత్నంలో దేశం ముందు అనే స్ఫూర్తితో ముందడుగు వేస్తారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# కల్లోల కరూర్!



చెన్నై

చెల్లాచెదురుగా పడి ఉన్న చెప్పులు.. చిరిగిన పార్టీ జెండాలు.. విరిగిన స్తంభాలు.. నలిగిపోయిన మంచినీటి బాటిళ్లు.. తమిళనాట కరూర్‌లోని వేలుచ్చామిపురం ప్రాంతంలో ఆదివారం నెలకొన్న పరిస్థితి ఇది. సినీనటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ పర్యటన సందర్భంగా శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య 40కి పెరిగింది. కరూర్ ప్రభుత్వాస్పత్రి అత్యవసర చికిత్సా విభాగంలో చికిత్స పొందుతున్న కవిన్(31) ఆదివారం మధ్యాహ్నం మృతిచెందినట్లు అధికారులు ప్రకటించారు. మరో 50మంది వరకూ క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ దుర్ఘటనలో మృతుల కుటుంబాలను కలుసుకుని ఓదార్చేందుకు, గాయపడినవారిని పరామర్శించేందుకు అనుమతించాలంటూ పోలీసులను విజయ్ కోరారు. ఈ ఘటన సమాచారం తెలియగానే సీఎం స్టాలిన్ శనివారం రాత్రి 11 గంటలకు సచివాలయానికి వెళ్లి అధికారులతో సమీక్షించారు. ఆదివారం వేకువజాము కరూర్ ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. పోస్టుమార్టం విభాగం వద్ద మృతులకు నివాళులర్పించారు. బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీఎం పరామర్శించారు. కాగా, మృతులకు నివాళులర్పిస్తూ కరూర్‌లో వ్యాపారులు ఆదివారం స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

**నివేదిక కోరిన అమిత్‌షా**

కరూర్ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దీనికి సంబంధించిన సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వు జారీ చేశారు. సభ కోసం స్థలం ఎంపిక, పోలీసులు కల్పించిన భద్రతా ఏర్పాట్లు, టీవీకే పార్టీకి విధించిన నిబంధనలు, తొక్కిసలాట జరగటానికి గల కారణాలు తదివివరాలతో సమగ్రమైన నివేదికను పంపాలని గవర్నర్ ఆర్ఎన్ రవి కూడా ప్రభుత్వాన్ని ఆదేశించారు.

**ఎలా ఓదార్చాలో తెలియడం లేదు: విజయ్**

కరూర్ పర్యటన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మృతి చెందినవారి కుటుంబ సభ్యులకు రూ.20లక్షలు, గాయపడినవారికి రూ.2లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు విజయ్ ప్రకటించారు. ఈ ప్రమాదం తనకు తీవ్ర దిగ్భ్రాంతిని, మనోవేదనను కలిగించిందని పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయి బాధపడుతున్నవారిని తలచుకుని తీవ్రంగా ఆవేదన చెందుతున్నానని, వారిని ఎలా ఓదార్చాలో తెలియక కన్నీటి పర్యంతమవుతున్నానని తెలిపారు. ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి ప్రకటించిన ప్రధాని మోదీ.. బాధిత కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున సాయం అందించనున్నట్లు ప్రకటించారు. ఇక తమిళనాడు కాంగ్రెస్ పార్టీ కూడా మృతుల కుటుంబీకులకు, క్షతగాత్రులకు కలిపి మొత్తం రూ.కోటి సాయం ప్రకటించింది.

**రాజకీయాలు వద్దు: సీఎం స్టాలిన్**

కరూర్ దుర్ఘటనపై రాజకీయపరమైన వ్యాఖ్యలు చేయదలచుకోలేదని, బాధితులను కాపాడటం, మృతుల కుటుంబాలను ఓదార్చి, వారిని అన్ని విధాలా ఆదుకోవడమే తన కర్తవ్యంగా భావిస్తున్నానని సీఎం స్టాలిన్ అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదనే విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా చెన్నై నీలాంగరైలోని టీవీకే నేత విజయ్ నివాసగృహాన్ని ఆదివారం ఉదయం డీఎంకే విద్యార్థి విభాగం కార్యకర్తలు ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా 50మంది కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. కాగా, కరూర్‌లో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని, తగిన భద్రత కల్పించలేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఆరోపించారు.

**సీబీఐ విచారణకు ఆదేశించండి: టీవీకే పిటిషన్**

కరూర్ దుర్ఘటనపై సీబీఐ విచారణకు ఆదేశించాలని టీవీకే కోరింది. చెన్నైలోని హైకోర్టు మదురై డివిజన్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ దండపాణి నివాసగృహానికి వెళ్లిన ఆ పార్టీ డిప్యూటీ కార్యదర్శి నిర్మల్‌కుమార్ ఈ మేరకు పిటిషన్ దాఖలు చేశారు. విజయ్ పర్యటన సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నాయని, పోలీసులు తగినంత భద్రత కల్పించలేదని అందులో ఆరోపించారు. ఆ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయమూర్తి.. సోమవారం మధ్యాహ్నం హైకోర్టు మదురై డివిజన్ బెంచ్‌లో విచారణ జరిపేందుకు అంగీకరించారని నిర్మల్‌కుమార్ తెలిపారు.

## నా పార్టీ టాప్‌లో లేదా కింద ఉంటుంది

పాట్నా

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ టాప్‌లో లేదా అట్టడుగున ఉంటుందని జన్ సూరజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ తెలిపారు. జేడీ(యూ) 25 కంటే తక్కువ సీట్లు గెలుచుకుంటుందని, బీజేపీ కూడా ఓడిపోతుందని జోస్యం చెప్పారు. ప్రతిపక్ష కూటమి మూడో స్థానానికి పరిమితమవుతుందని అంచనా వేశారు. తన పార్టీ జన్ సూరజ్ 243 సీట్లలో పోటీ చేస్తుందని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదని స్పష్టం చేశారు. తన పార్టీ అగ్రస్థానంలో లేదా దిగువన ఉంటుందని అన్నారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అన్నది నాలుగు లేదా ఐదు రోజుల్లో తాను నిర్ణయిస్తానని ఎన్నికల వ్యూహకర్తగా, సలహాదారుగా పనిచేసి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే తన కుటుంబంలో ఎవరూ ఎన్నికల్లో పోటీ చేయబోరని స్పష్టం చేశారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వంపై ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. జేడీ(యూ) నేత, బీహార్ మంత్రి అశోక్ చౌదరికి పరువు నష్టం నోటీసు పంపుతానని తెలిపారు. రూ. 200 కోట్ల అవినీతికి ఆయన పాల్పడినట్లు ఆరోపించారు. కోట్ల విలువైన ఆ భూమిని తన పీఏ పేరుతో ఆయన ఎందుకు కొన్నారు? అని ప్రశ్నించారు. త్వరలోనే నలుగురు లేదా ఐదుగురు ప్రముఖ నేతల గుట్టు బయటపెడతానని ఆయన అన్నారు.

## 470 మంది పరిశీలకులు

న్యూఢిల్లీ

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మరో ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారంనాడు నియమించింది. ఎన్నికలు సజావుగా, నిషాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారు. ఎన్నికల పరిశీలకులు బీహార్‌లోని నియోజకవర్గాలతో పాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్) ఘాట్‌సిలా (జారా?ండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), డంపా (జార?ండ్), నువాపడా (ఒడిశా)లో మోహరిస్తారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులలో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది.

## మావోయిస్టులతో కాల్పుల విరమణ ప్రసక్తే లేదు

ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. భద్రతాదళాలు వారిపై ఒక్క బుల్లెట్ కూడా ప్రయోగించబోవని హామీ ఇచ్చారు. దిల్లీలో 'నక్సల్ రహిత భారత్'పై నిర్వహించిన సెమినార్ ముగింపు సమావేశంలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. "గందరగోళం సృష్టించేందుకే మావోయిస్టుల నుంచి ఇటీవల ఓ లేఖ బయటకు వచ్చింది. ఇప్పటివరకు జరిగింది పొరపాటు అని, కాల్పుల విరమణ ప్రకటించాలని, తాము లొంగిపోవాలనుకుంటున్నామని అందులో పేర్కొన్నారు. ఒకవేళ మావోయిస్టులు లొంగిపోవాలనుకుంటే.. కాల్పుల విరమణ అవసరం లేదు. ఆయుధాలను వీడి ముందుకు రండి. ఒక్క బుల్లెట్ కూడా పేలదు. రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతాం. పునరావాసం కల్పిస్తాం" అని అమిత్ షా (%ూఎఠ రాష్ట్రుష్ట్ర%) తెలిపారు. అభివృద్ధి లేకపోవడమే మావోయిస్టు హింసకు దారితీసిందనే వామపక్షాల వాదనలను తోసిపుచ్చారు. ఈ హింస కారణంగానే దేశంలోని అనేక ప్రాంతాలు దశాబ్దాల తరబడి అభివృద్ధికి దూరంగా ఉండిపోయాయన్నారు.

**మావోయిస్టుల్లో తీవ్ర విభేదాలు!**

"దేశంలో నక్సలిజం సమస్య ఎందుకు తలెత్తింది? వారికి సైద్ధాంతిక, ఆర్థిక, చట్టపరమైన మద్దతును ఎవరు అందిస్తున్నారు? వీటన్నింటినీ అర్థం చేసుకోనంత వరకు.. నక్సలిజంపై పోరాటం ముగియదు. మావోయిస్టుల హింసపై మౌనం వహించిన వామపక్ష పార్టీలు.. 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'ను ప్రారంభించినప్పుడు మాత్రం మానవ హక్కుల గురించి మాట్లాడటం ప్రారంభించాయి. మావోయిస్టులను ఆ పార్టీలు ఎందుకు రక్షించాలి? గిరిజన బాధితుల హక్కులను కాపాడేందుకు నక్సల్ సానుభూతిపరులు ఎందుకు ముందుకు రారు?" అని అమిత్ షా ప్రశ్నించారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని తుదముట్టిస్తామని పునరుద్ఘాటించారు.

అమెరికాకు వెళ్లాలా?

## భారీగా తగ్గిన విద్యార్థి, పర్యాటక వీసా ప్రయాణాలు

**ఈ ఆగస్టులో ఏకంగా 14.8 శాతం తగ్గుదల నమోదు**

**జనవరి%-%ఆగస్టులో 26 శాతం తగ్గిన స్టూడెంట్ వీసాలు**

**ఈ ఆర్థిక సంవత్సరంలో తగ్గనున్న భారతీయుల సంఖ్య?**



అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక.. 'డాలర్ డ్రీమ్స్'కి బ్రేకులు పడటం మొదలయ్యాయి. కొత్తగా పెట్టిన హెచ్%-%1బీ వీసా 'లక్ష డాలర్ల' నిబంధన.. పెద్ద స్పీడ్ బ్రేకర్ అంటున్నారు నిపుణులు. ఇప్పటికే అమెరికాకు వెళ్లే భారతీయుల సంఖ్య ఈ ఏడాది గణనీయంగా తగ్గింది. 2024 మొదటి 8 నెలలతో పోలిస్తే.. 2025లో ఆగస్టు వరకు అమెరికా వెళ్లిన వారి సంఖ్య 4.3 శాతం తగ్గింది. ప్రత్యేకించి ఆగస్టులో ఇది ఏకంగా 14.8 శాతం తగ్గింది. గతంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా ఈ సంఖ్య భారీగా తగ్గే అవకాశం ఉంది. అమెరికా అంతర్జాతీయ వాణిజ్య విభాగం (యూఎస్ ఐటీఏ) గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది మొదటి 8 నెలల్లో... విద్యార్థి వీసాపై అమెరికా వెళ్లిన భారతీయులు 1,77,435. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 26.1 శాతం తక్కువ. ఇక పర్యాటక వీసాల మీద వెళ్లినవారు 9.98 లక్షలు. గతేడాది మొదటి 8 నెలలతో పోలిస్తే ఇది 2.7 శాతం తక్కువ.

**ఏయే వీసా మీద ఎంతమంది?**

ప్రత్యేకించి విద్యార్థి వీసా మీద అమెరికా వెళ్లే వారి సంఖ్య.. 2024 ఆగస్టుతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో 44.5 శాతం తగ్గిపోయింది. పర్యాటక, విద్యార్థి వీసాలపై వెళ్లినవాళ్లు తగ్గడంతో మొత్తం సంఖ్యలోనూ భారీ తగ్గుదల నమోదయింది.

**యూకే తరవాత మనమే**

యూఎస్ ఐటీఏ గణాంకాల ప్రకారం.. గత రెండేళ్లలో ఆగస్టు నెలలో అమెరికాకు వచ్చిన విదేశీ విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే.. ఈ ఏడాది ఆగస్టులో వీరి సంఖ్య భారీగా తగ్గిపోయింది. 2025లో ఆగస్టు వరకు చూస్తే.. యూకే తరవాత అమెరికాను అత్యధికంగా సందర్శించింది భారతీయులే. ఈ ఏడాది మొదటి 8 నెలల్లోమొత్తం 14.87 లక్షల మంది అమెరికాకు వెళ్లారు. 2024 జనవరి %-% ఆగస్టుతో పోలిస్తే ఇది 4.3 శాతం తక్కువ.

**ఈ ఏడాది తగ్గుతుందా?**

భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ గణాంకాల ప్రకారం.. అమెరికాకు వెళ్తున్న భారతీయుల సంఖ్య 2022 నుంచి భారీగా పెరుగుతోంది. కానీ, ఈ ఏడాది గణనీయంగా తగ్గే అవకాశాలున్నాయి. అమెరికా ఆర్థిక సంవత్సరం అక్టోబరు 1న ప్రారంభమై సెప్టెంబరు 30న ముగుస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరం 11 నెలల్లో యూఎస్ వెళ్లిన మొత్తం భారతీయులు సుమారు 19.4 లక్షలు. గతేడాది సెప్టెంబర్‌లో 1.81 లక్షల మంది వెళ్లారు. ఈసారి సెప్టెంబరులో ఈ సంఖ్య భారీగా తగ్గే అవకాశం ఉంది. కాబట్టి మొత్తం సంఖ్య 21 లక్షలు దాటకపోవచ్చునని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మన వ్యవస్థలోనే ఏదో లోపముంది

**ఇంటర్నెట్ డెస్క్:** కరూర్‌లో సినీనటుడు, టీవీకే పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట లో 39మంది ప్రాణాలు కోల్పోవడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ విచారం వ్యక్తం చేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఇటువంటి ఘటనలు మన వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతున్నాయన్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడాన్ని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమవ్వాలని అన్నారు. ప్రముఖులు నిర్వహించే అన్ని రకాల కార్యక్రమాలకు కఠిన నియమాలను, భద్రతా ప్రోటోకాల్‌లను రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మన దేశంలో జనసమూహ నిర్వహణను అమలు చేయడంలోనే ఏదో తప్పు జరుగుతోందని..అందువల్లే ప్రతి ఏడాది ఏదో ఒక ప్రాంతంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. సాధారణ ప్రజల భద్రత, ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని.. జాతీయ స్థాయిలో ఇటువంటి సభలు, సమావేశాల ఏర్పాటుకు కఠిన నిబంధనలు రూపొందించాలని కోరారు. తమిళనాడు కరూర్‌లో విజయ్ ప్రచార ర్యాలీలో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఇక్కడ జరిగిన తొక్కిసలాటలో 40 మంది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో విజయ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 20లక్షలు, గాయపడిన వారికి రూ. 2లక్షలు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ. 10లక్షలు, గాయపడినవారికి రూ. లక్ష పరిహారం అందిస్తామని తమిళనాడు సీఎం స్టాలిన్ పేర్కొన్నారు.

# తారు మర్రైనా రిజర్వేషన్లు తలకిందులైన ఆశావాహుల కలలు

**ఖానాపూర్**



స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి జడ్పిటిసి ఎంపీపీ రిజర్వేషన్లు ఊహించిన విధంగా కాకుండా తార్మారవ్వడంతో ఆశావాహుల కలలు తలకిందులు అయ్యాయి ఖానాపూర్ మండల జడ్పిటిసి ఎస్టి గిరిజన తెగకు రిజర్వేషన్ కాగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బీసీ మహిళకు కేటాయించబడింది అయితే ఖానాపూర్ కడం మండలాల జడ్పిటిసి గెలిచి జిల్లా పరిషత్ చైర్మన్ కలలో కన్నా పలువురి ఆశావాహుల కలలు తలకిందులయ్యాయి ఖానాపూర్ నియోజకవర్గం లోని పూర్తిస్థాయి ఎస్సీ ఎస్టీ జనాభా కలిగిన మండలాల్లో బిసి ఓసీ జనరల్ కాగా ఖానాపూర్ కడెం మండలాలు జెడ్పిటిసి లు ఎస్టీగా ఎస్టి ప్రభావిత మండలాలైన పెంబి ఇంద్రవల్లిలు జనరల్గా కావడం తదితర పార్టీల నాయకులను విస్మయానికి గురిచేసింది ఖానాపూర్ కడం మండలం జడ్పిటిసి బిసి జనరల్లేదా మహిళా రిజర్వుడ్ అయితే ఈ స్థానం నుంచి పోటీ చేసి జిల్లా పరిషత్ చైర్మన్ గా కావాలన్నా జాతీయ పార్టీల నాయకుల ఆశలు నిరాశలయ్యాయి ఖానాపూర్ పట్టణం మున్సిపాలిటీ కావడంతో జడ్పిటిసిగా పోటీ చేసేందుకు పక్క గ్రామాల్లో సైతం ఓటర్ లిస్టులో పేరు నమోదు చేసుకున్న నాయకులు రిజర్వేషన్లతో కంగుతిన్నారు నిర్మల్ జిల్లా ప్రజా పరిషత్ బీసీకి రిజర్వేషన్ కాగా ఖానాపూర్ నియోజకవర్గానికి అధికార పార్టీ ఎమ్మెల్యేగా గెలవడంతో ప్రతిపక్ష బి ఆర్ ఎస్ బిజెపి పార్టీ నాయకులు ఎలాగైనా ఇక్కడ ప్రాంతం నుంచి గెలిచి జిల్లా పరిషత్ చైర్మన్గా కొనసాగేందుకు కలలు కన్నారు నిర్మల్ జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో నిర్మల్ ముధోల్ బిజెపి ఎమ్మెల్యేలు ఉండగా ఖానాపూర్ నియోజకవర్గం లో అధికార పార్టీ ఎమ్మెల్యే కొనసాగుతున్నారు అయితే ప్రతిపక్షం బిజెపి పార్టీఈ ప్రాంతం నుంచి జెడ్పిటిసి గా గెలిచి ఖానాపూర్ నియోజకవర్గానికి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు వ్యూహాన్ని పన్నారు ప్రతిపక్ష హెూదాలో ఉన్న ఈ ప్రాంతానికి కచ్చితంగా చైర్మన్ తీసుకుంటామన్న ధీమా నిరాశగా మారింది ఇదిలా ఉండగా ఆశా వా హుల్లో లో ఎంపిటిసి స్థానాలు గెలిచి మండల అధ్యక్షులుగా కూర్చోవాల్సిన సీట్లు సైతం తార్మర్ కావడంతో అధికార పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీల్లోనూ నిరాశ నిశ్రుహలు కొనసాగుతున్నాయి అయితే ఈ రిజర్వేషన్లు ఎలాంటి పైరవీలకు తావు లేకుండా జరిగాయని ఎన్నికల కమిషన్ సంబంధిత అధికారులు తెలియజేస్తున్నారు

## పంట పొలంలో కరెంటు వైర్ పెట్టి ఒక వ్యక్తి మృతికి కారణ మైన వ్యక్తుల అరేస్ట్,రిమాండ్

**పంట పొలాలలో కరెంటు వైర్లు పెట్టినట్లయితే ఇక జైలుకే**

**ఇచ్చోడ**




పంట పొలాల్లో కరెంట్ వైరు పెట్టి ఒక వ్యక్తి మృతి కి కారణ మైన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన ట్లు ఇచ్చోడ సిఐ బండారి రా జు తెలిపారు. రోల్ మామడ గ్రామానికి చెందిన సడుమాకే సంతు బాయ్ తన తండ్రి అ యిన మెండాడి రంబు అనే వ్యక్తి గత 20 న కనిపించకుం డా పోయి ప్రమాద వశాత్తు క రెంటు వైర్ తగిలి చనిపోయా డని ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయడం జరిగిం దని, అయితే కేసు దర్యాప్తులో భాగంగా ఈ కరెంటు వైర్ ను బాబ్జీ పేట్ గ్రామానికి చెందిన చిక్రమ్ పాండు అనే వ్యక్తి అమ ర్చినట్లు తేలిందని, ఈ విచార ణలో భాగంగా చిక్రంపాండు అ డవిపందులకు రక్షణ కొరకై అ తి ప్రమాద మైన కరెంటు వైర్ ను ఏర్పాటు చేసాడని,ఈ కరెం టు వైర్ ముట్టి నట్లయితే చని పోతారని తెలిసి కూడా ఆయ న కరెంట్ వైర్ ను తన పొలం చుట్టూ ఏర్పాటు చేసి మండా డే రంబు మృతికి కారమయ్యా డని, ఆ శవం దొరికి నట్లైతే అ తని పై కేసు అవుతుందని, ఆ శవాన్ని మాయం చేయాలని తన బామ్మర్ది అయిన మండా డి ఈశ్వర్ సహాయం తీసుకుని ఆ శవాన్ని కడెం వాగులో పారే యడం జరిగిందని తెలిపారు. ఈ కేసు పూర్తి విచారణ అనం తరం చిక్రం పాండు ఏ పాండు రంగ్, మండాడి ఈశ్వర్ లను ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇచ్చోడ పో లీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రాజు వివరించారు.ఎవరైనా రైతులు పంట రక్షణ కొరకై ప్రమాద కర మైనటువంటి కరెంటు వైర్లు పె ట్టి నట్లయితే వారి పై కేసు న మోదు చేసి రిమాండ్ కు తరలి స్తామని ఇచ్చోడ సీఐ బి.రాజు తెలిపారు.

## న్యాయ వాది సుధీర్ కుమార్‌కు అత్యున్నత సేవా పురస్కా రం




**ఆదిలాబాద్**

న్యాయవాది, సేవా నిరతి, విజ య దశమి పురస్కరించుకొని హైదరాబాద్ లోని శ్రీ త్యాగ రా య గాన సభలో సమాజ సేవ లకు అత్యున్నత సేవాపురస్కా రం ప్రముఖ న్యాయవాది సుధీ ర్ కుమార్ సంగెంను వరించిం ది. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని అడేగామ (కె) గ్రామానికి చెందిన సంగెం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుదీ ర్ చేస్తున్న సేవలకు తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ, సేవా ఫౌండేషన్, సత్య సంగీత ఇం టర్నేషనల్ సంయుక్తంగా నిర్వ హించిన సేవా అవార్డు వారికి సొంతం అయింది. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ మధుసూదన చారి, సం ఖ్యా శాస్త్ర పితా మాహులు శ్రీ దైవజ్ఞ శర్మ, సినీ తారలు శృతి, మాణిక్, సత్య, సంగీత, ఇంట ర్నేషనల్ అధ్యక్షులు శ్రీ ఓంకార్ రాజు, తదితరులు పాల్గొని వా రికి సేవా పురస్కారం తో సత్క రించారు. ఈ పురస్కారం తన భాద్యత ఇంకా పెంచిందని న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం పేర్కొన్నారు. ఆదిలాబా ద్ న్యాయ వాదికి అవార్డు వ రించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంద్రనగర్ దుర్గా మాత మండపంలో కన్య పూజ

**ఖానాపూర్**



శరన్ నవరాత్రల్లో భాగంగా పట్టణం లోని ఇంద్రనగర్ లో కన్యపూజా ఆదివారం అర్చకులు అభిషేక్ శర్మ నిర్వహించారు మాతా కరుణ కటాక్షాలు కన్యలపై ఉండి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలన్న దృక్పథంతో ప్రత్యేక పూజ చేశామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ దేవతి గంగాధర్ నేత శ్యామ్ సుందర్ బూర్గుల శంకర్ ఇంద్ర నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**నిర్మల్**

శనివారం కలెక్టరేట్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్పతనాన్ని వివరించారు. భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవాడు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని వివరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు కలెక్టరేట్ లో లక్కీడ్రా



**నిర్మల్**

నిర్మల్ జిల్లాలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల స్థానాల రిజర్వేషన్ల ఖరారుకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎం.పి.పి., ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాలకు ఎస్.సి., ఎస్.టి., బి.సి., మహిళా, జనరల్ రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పూర్తిస్థాయి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియ జరిపామని తెలిపారు. జిల్లాలోని 18 జెడ్పీటీసీ, ఎం.పి.పి. స్థానాల రిజర్వేషన్లను 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి., ఎస్.టి. వాటాలను నిర్ణయించగా, బి.సి. రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం కేటాయించామన్నారు. మొత్తం ప్రక్రియ వీడియో రికార్డింగ్ మధ్యన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా కొనసాగిందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిప్యూటీ సీఈవో శంకర్ తదితరులు పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరై రిజర్వేషన్ల ఖరారును పరిశీలించారు.

## ఘణంగా ప్రారంభం అయిన శ్రీ నవశక్తి దుర్గామాత పాదయా త్ర ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్**

వైశ్య రక్షక్ ఆధ్వర్యంలో చలో శ్రీ నవశక్తి దుర్గామాత పాద యాత్ర ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ పాదయాత్రకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆది లాబాద్ పట్టణం శ్రీ వాసవి క న్యకా పరమేశ్వరి ఆలయం నుంచి పాద యాత్రను ఎమ్మె ల్యే పాయల్ శంకర్ ప్రారంభిం చారు. అంతకు ముందు ఆల యంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూ జలు నిర్వహించారు. కాషాయ జెండాలను చేతపట్టుకుని భక్తు లు పాదయాత్రలో పాల్గొనగా జై మాతాజీ నినాదాలతో ప్ర ధాన వీధులు మారు మ్రోగా యి. ఈ కార్యక్రమంలో ఆర్య వై శ్య సంఘం నాయకులు, బిజె పి నాయకులు లాలా మున్నా, రత్నాకర్ రెడ్డి తదితరులు పా ల్గొన్నారు.

## కొత్త డిజిపి ని కలిసిన ఆదిలా బాద్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్**



నూతనంగా నియామకమైన డీజీపీ శివధర్ రెడ్డి ఐపిఎస్ ని ఆయన కార్యాలయంలో ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శం కర్ మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్ష లు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్రా బి గ్రామస్తులు

**స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం దిశగా అడుగులు**

**గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**ఇచ్చోడ**

ఇచ్చొడ మండలంలోని ముఖ్రా (బి)గ్రామ పంచాయతీ పరిధి లోని రఘు గూడ, మంకు గూ డ గ్రామానికి చెందిన సోంరావ్, పరమేష్, శేఖర్, భీంరావ్, సురే ష్, రవి, గంగారాం, జంగుబా పు లతో పాటు పలువురుబోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమ క్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తోనే నియోజకవర్గ అ భివృద్ధి సాధ్యమని తెలుసుకొ ని వారి వెంటే నడవాలని నిర్ణ యించుకున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జా దవ్ మాట్లాడుతూ గులాబీ జెండా విజయం దిశగా అడు గులు వేస్తున్నామని, కేసీఆర్ ని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసే బాధ్యత ప్రజలు తీసుకున్నార ని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారుతి, శేఖర్ తదితరులు ఉన్నారు.

## హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్




**లక్ష్మణ్ చందా**

హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోనెల శశిరాజ్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ ధర్మారం శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోచమ్మ మందిర్ దగ్గర విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు , మహిళలు, బాలలు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకై పోరాడుదాం

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య**

**ఖానాపూర్**



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలోఉమ్మడిజిల్లాలు కార్యదర్శి నంది రామయ్య ఆదివారం ఖానాపూర్ మండలంలోని అడవి సారంగాపూర్, జిల్లేడు కుంట గ్రామాలలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సదస్సులు నిర్వహించారు ఆయా గ్రామాల్లో జరిగిన సదస్సులకు పార్టీ నాయకులు మడావి అంకుష్ రావు, ఆత్రం భీమ్రావులు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య మాట్లాడుతూ జ్యోతిరావు బాపులే సత్యశోధకు సమాజ్ స్థాపించి 152 సంవత్సరాలు అయినందున స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని ఏ దేశంలో లేని కుల వ్యవస్థ ఈ దేశంలో అత్యంత దుర్మార్గంగా కొనసాగుతుందని కూకటి వేళ్ళతో కుల వ్యవస్థను పెకిలించాలని నందిరామయ్య అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు జక్కుల రాజన్న, లింగు, భీమ్రావు, చందు, మోహన్ సుందర్, గంగారాం, రాజు తదితరులు పాల్గొన్నారు

# సెల్ఫ్ ఎక్స్‌ప్రెషన్ సరికొత్త రూపం!



ఒకప్పుడు రంగు రంగుల పూల డిజైన్ కలిగిన కుర్తాలు అమ్మాయిలే ధరించేవారు.. ఇప్పుడు అబ్బాయిలు కూడా ధరిస్తున్నారు. ఒకప్పుడు పొడవాటి జుట్టు యువతులకే కనిపించేది.. ఇప్పుడు యువకులు సైతం బారెడు జుట్టు పెంచి క్లిప్పులు పెడుతున్నారు. ఒకప్పుడు చెవిపోగులు లేడీస్‌కే అందం అనుకునేవారు.. ఇప్పుడు జెంట్స్ కూడా ఒక చెవిలో స్టైల్ కోసం వాటిని పెట్టుకుంటున్నారు. ఒకప్పుడు ప్యాంటు షర్టులు పురుషులే ధరించేవారు.. ఇప్పుడు స్త్రీలు సైతం ధరిస్తున్నారు. మొత్తానికి వస్త్ర ధారణలో, ఆధునిక ఫ్యాషన్ పోకడల్లో అబ్బాయిలకు, అమ్మాయిలకు పెద్ద తేడా ఏమీ ఉండట్లేదు. చూడగానే అబ్బాయా..? అమ్మాయా? అని సందేహం వచ్చేలా ఉంటోంది కొందరు టీనేజర్ల ఆహార్యం. దీనినే జెండర్ న్యూట్రల్ ఫ్యాషన్ గా అభివర్ణిస్తారు నిపుణులు. యెస్.. ఈతరం అన్నింటిలో డిఫరెంటే.. అది ఫ్యాషన్‌లో కూడా కనబడుతోంది. సంప్రదాయాలు, కట్టుబాట్లు జాన్తానై.. మాకు నచ్చితే చాలు ఫాలో అయిపోతాం.. అనే ధోరణి ఆధునిక యువత సరికొత్త మార్గంగా విస్తరిస్తోంది. ఎవరో ఏదో అనుకుంటారని తమ అభిరుచులను, అలంకరణ పద్ధతులను, భావాలను దాచడం లేదు నేటి యువత. తప్పేముంది? కాలానుగుణంగా ఫ్యాషన్ పోకడలు కూడా మారుతున్నాయి. జెన్ జీలను తప్పు పట్టడానికి లేదంటూ యువతను సమర్థించేవారూ ఎక్కువే ఉంటున్నారు. ముఖ్యంగా మోడ్రన్ ఫ్యాషన్ డిజైనర్లు ఈ మార్పులను స్వాగతించాలే తప్ప వ్యతిరేకిస్తే మాత్రం మార్పు ఆగుతుందా అంటున్నారు. పైగా అది ఆత్మ వ్యక్తీకరణ ప్రతీక. ఆత్మగౌరవంలో భాగమని పేర్కొంటున్నారు. జెన్ జీలు మనసులో మాట కూడా ఇదే. జెండర్ న్యూట్రల్ ఫ్యాషన్ అనేది ఇప్పుడొక ప్రాంతానికో, ఒక పట్టణానికో పరిమితమై లేదు. భారతదేశమంతటా విస్తరిస్తోంది. ఇదొక శక్తివంతమైన మూమెంట్‌గా మారుతూ ఆధునిక యువతను ఆకట్టుకుంటోంది. లింగ ఆధారిత దుస్తులు మాత్రమే ధరించాలన్న అడ్డంకులను, సామాజిక ఒత్తిళ్లను ఛేదిస్తూ.. ఈ తరం స్వేచ్ఛను, చాయిస్‌ను, సెల్ఫ్‌ఎక్స్‌ప్రెషన్‌ను దుస్తుల ద్వారా ప్రదర్శిస్తోంది. అందుకనుగుణంగా ఫ్యాషన్ బ్రాండ్‌లు సైతం తమ ప్రొడక్ట్ శైలిని మార్చుకుంటున్నాయి. థ్రిఫ్ట్ షాప్‌లు మొదలుకొని యూనిసెక్స్ వార్డ్‌రోబ్‌ల వరకు, జెన్ జెడ్ ఫ్యాషన్‌ను సమగ్రంగా, సమానత్వంతో కూడిన ఒక కళారూపంగా మార్చేస్తున్నాయి. ఏదేమైనా జెండర్ న్యూట్రల్ ఫ్యాషన్ పోకడలు సామాజిక నిబంధనలను సవాలు చేస్తూ, స్వేచ్ఛను, వ్యక్తిగత ఆసక్తులను, అభిరుచులను, శైలిని హైలెట్ చేస్తున్నాయి. ఇండియన్ ఫ్యాషన్ డిజైనర్లు, వివిధ బ్రాండ్‌లు సైతం యువత పోకడలను స్వీకరిస్తూ, సమర్థిస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరుకాయలుగా మల్చుకుంటున్నాయి. షెర్వాణీలు, కుర్తాలు, జాకెట్లు వంటి సాంప్రదాయ దుస్తులను ఇప్పుడు జెండర్ న్యూట్రల్ శైలులుగా రీడిజైన్ చేస్తున్నారు. లిల్లీ సింగ్ వంటి స్టైల్ ఐకాన్‌లు సైతం షెర్వాణీలను లెహంగాలకు బదులుగా ఎంచుకోవడం ద్వారా ఈ మార్పును ప్రోత్సహిస్తున్నారు. మొత్తానికి ఈ ఫ్యాషన్ విప్లవం భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని స్వీకరిస్తూనే.. ఖాదీ నుండి ఇండో–వెస్ట్రన్ స్టైల్స్ వరకు బ్యాలెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. అంతేకాకుండా ఈ సరొత్త ట్రెండ్ స్థిరత్వాన్ని , సమగ్రతను కూడా ప్రోత్సహిస్తున్నది. స్థానిక చేనేతలను, బ్రాండ్లను ఉపయోగించడం ద్వారా పొదుపును, పర్యావరణ బాధ్యతను సైతం ప్రోత్సహిస్తోంది.

## తాగుడులో ఇక్కడ లేడీస్‌దే ఫస్ట్ ప్లేస్..



భారతదేశంలోని ఒక రాష్ట్రానికి చెందిన అమ్మాయిలు అధికంగా మద్యం సేవించటంలో ముందంజలో ఉన్నారు. ఆశ్చర్యకరంగా పెద్ద కార్పొరేట్ రంగాలకు పేరుగాంచిన మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక వంటి మెట్రోపాలిటన్ రాష్ట్రాలు ఈ జాబితాలో ప్రముఖంగా చోటు దక్కించుకోలేదు. ఇండియాలో ఏయే రాష్ట్రాలకు చెందిన అమ్మాయిలు డ్రింక్ చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మద్యం వినియోగం భారీగా పెరుగుతోంది. మద్యం పురుషులే కాదు మహిళలు కూడా ఎక్కువగానే తాగుతున్నారు. అవును, వినడానికి కాస్త షాకింగ్‌గా అనిపించినప్పటికీ ఇది నిజమేనంటున్నాయి గణాంకాలు. భారతదేశంలోని ఒక రాష్ట్రానికి చెందిన అమ్మాయిలు అధికంగా మద్యం సేవించటంలో ముందంజలో ఉన్నారు. ఇండియాలో ఏయే రాష్ట్రాలకు చెందిన అమ్మాయిలు డ్రింక్ చేస్తున్నారు. భారతదేశంలో అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన అమ్మాయిలు అత్యధికంగా మద్యం సేవిస్తారట. అరుణాచల్ ప్రదేశ్‌లో 24.2 శాతం మంది మహిళలు మద్యం సేవిస్తున్నారు. ఆ తరువాత స్థానంలో సిక్కింలో 16.2 శాతం మంది అమ్మాయిలు మద్యం సేవిస్తున్నారట. సిక్కిం తర్వాత అస్సాంలోని 7.3 శాతం మంది అమ్మాయిలు ఎక్కువగా డ్రింక్ చేస్తున్నారు. సిక్కింలో మద్యం తయారు చేసే, తాగే ఒక పురాతన సాంప్రదాయం ఉంది. ఇక్కడ విస్కీ ప్రసిద్ధి చెందింది. అస్సాం తర్వాత మేఘాలయ ఉంది. ఇక్కడ అదే వయసు గల 8.7శాతం మంది మహిళలు మద్యం సేవిస్తున్నట్లు నివేదిస్తున్నారు. అస్సాం కంటే తక్కువగా ఉన్నప్పటికీ, ఈ సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉంది. ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణలో 6.7 శాతం మంది డ్రింక్ చేసేందుకు ఇష్టపడుతున్నారట. ఆశ్చర్యకరంగా పెద్ద కార్పొరేట్ రంగాలకు పేరుగాంచిన మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక వంటి మెట్రోపాలిటన్ రాష్ట్రాలు ఈ జాబితాలో ప్రముఖంగా చోటు దక్కించుకోలేదు.

## పదేపదే మూత్రవిసర్జన చేస్తున్నారా?



మీరు పదేపదే మూత్రవిసర్జన కోసం బాత్రూమ్‌కి వెళ్ళాల్సి వస్తోందా? మూత్ర ప్రవాహం బలహీనంగా ఉందా? లేదా మధ్యమధ్యలో ఆగి ఆగి వస్తుందా? అయితే ఈ లక్షణాలను తేలికగా తీసుకోవడం ప్రమాదకరం. ముఖ్యంగా పురుషులకు ఈ సంకేతాలు అస్సలు మంచివి కావు. ఇది ప్రొస్టేట్ క్యాన్సర్‌కు సంబంధించిన లక్షణాలు కావచ్చునని, 50 ఏళ్లు పైబడిన పురుషులలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుందని వైద్యులు చెబుతున్నారు. క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఒక వ్యాధి. ఇది శరీరంలోని అనేక అవయవాలలో రావచ్చు. కొంతకాలంగా పురుషులలో ప్రొస్టేట్ క్యాన్సర్ ఎక్కువగా కనిపిస్తోంది. ఇది పురుషులలోని ప్రొస్టేట్ గ్రంధి నుండి మొదలవుతుంది. ఈ క్యాన్సర్ మూత్రాశయం దగ్గర వస్తుంది. ప్రొస్టేట్ అనేది పురుషులలో స్పెర్మ్ తయారు చేసే ఒక గ్రంధి. దీనిని ప్రొస్టేట్ నోడ్యూల్ అని కూడా అంటారు. మూత్రవిసర్జన చేసేటప్పుడు వచ్చే ఇబ్బందులను నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు చెబుతున్నారు. ఇది క్యాన్సర్ కూడా కావచ్చు. ఈ 5 సంకేతాలను గమనించండి. రాత్రి సమయంలో పదేపదే మూత్రవిసర్జనకు వెళ్లడం. మూత్రంలో రక్తం రావడం. మూత్రవిసర్జన సమయంలో మంటగా ఉండటం. మూత్ర ఇన్ఫెక్షన్ రావడం. మూత్ర ప్రవాహం నెమ్మదిగా ఉండటం. క్యాన్సర్ ఉందో లేదో ఎలా తెలుసుకోవాలి? ఎగువన తెలిపిన లక్షణాలలో ఏ ఒక్క లక్షణం మీకు కనిపించినా మీరు వెంటనే కొన్ని పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పరీక్షలలో బ్లడ్ టెస్ట్, పీఎస్ఏ టెస్ట్, ఎంఆర్ఐ చేయించుకోవాలి. అయితే దీనికి ముందు మీరు ఒక వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోవాలి. క్యాన్సర్ చివరి దశలో పూర్తిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. అయితే తక్కువ స్థాయి క్యాన్సర్ ఉంటే ఎక్కువగా యాక్టివ్ సర్విలెన్స్ సహాయంతో ఫాలోఅప్ ట్రీట్‌మెంట్ చేస్తారు. ఇందులో శస్త్రచికిత్స, రేడియోథెరపీ ఉంటాయి. ఈ క్యాన్సర్‌ను పూర్తిగా నిరోధించడానికి కచ్చితమైన మార్గం లేదు. కానీ ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా ముఖ్యం. మీ ఆహారం పట్ల శ్రద్ధ వహించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ధూమపానం, మద్యం సేవించడం మానేయడం చాలా అవసరం.

## చపాతీలు రోజు తింటే అంత డేంజరా



చాలామంది చపాతీలను తెగ ఇష్టంగా తింటూ ఉంటారు. ఇంకొందరు మాత్రం చపాతీలను తినడానికి అంతగా ఇష్టపడరు. ఈ మధ్యకాలంలో డయాబెటిస్ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరిగిపోవడంతో చాలామంది చపాతీలను ఎక్కువగా తింటున్నారు.అయితే చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ శృతిమించి, ప్రతిరోజు తింటే మాత్రం సమస్యలు తప్పవు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. మరి చపాతీలను ప్రతిరోజు తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. షుగర్ సమస్యతో బాధపడేవారు అన్నానికి బదులుగా ఎక్కువగా గోధుమపిండి చపాతీలను తింటూ ఉంటారు. వీటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలో అదుపులో ఉంటాయని అనుకుంటూ ఉంటారు. ఇది కొంతవరకు నిజమే అయినప్పటికీ ప్రతిరోజు ఎక్కువ మొత్తంలో చపాతీలు తింటే మాత్రం రక్తంలో షుగర్ లెవెల్స్ బాగా పెరిగిపోతాయట. గోధుమ చపాతీలో కూడా గ్లూటెన్ ఉంటుంది. కాబట్టి ఇది షుగర్ లెవెల్స్ ను పెంచుతుందట. అందుకే డయాబెటీస్ ఉన్నవారు చపాతీలను రోజూ తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధిక బరువు సమస్యతో బాధపడేవారు బరువు తగ్గడం కోసం అన్నానికి బదులుగా ఎక్కువగా చపాతీలను తింటూ ఉంటారు. ఇలా ఎక్కువగా తింటే వీటిలో ఉండే పిండి పదార్థాలు బరువు పెరిగేలా చేస్తాయట. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు వీటిని తక్కువగా తినడం మంచిది. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడే వారు గోధుమపిండి చపాతీలను రోజు తినకపోవడం మంచిదని, లేదంటే ఇవి జీర్ణ సమస్యలను మరింత పెంచవచ్చని చెబుతున్నారు. అదేవిధంగా హైపోథైరాయిడిజం సమస్య ఉన్నవారు గోధుమ చపాతీలను ఎక్కువగా, రోజూ తినకూడదట. ఎందుకంటే గోధుమలు కూడా హైపోథైరాయిడిజం సమస్యను మరింత పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే రోజుకు మూడు లేదా నాలుగు చపాతీలను అస్సలు తినకూడదట.



## రోజూ ఈవెనింగ్ ఇలా చేస్తే.. సక్సెస్ మీకు దాసోహం అవ్వడం పక్కా!

జీవితంలో ఏదో సాధించాలని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. కానీ, దానికి అడ్డుపడేది కేవలం మీ అలవాట్లే అని మీకు తెలుసా? మీ అలవాట్లే మిమ్మల్ని తీర్చుదిద్దుతాయి. రోజువారీ జీవితంలో కొన్ని చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఈజీగా ఎందులోనైనా సక్సెస్ అవ్వొచ్చు. చిన్న చిన్న అలవాట్లే జీవితంలో పెద్ద మార్పుని తీసుకురాగలవు. ముఖ్యంగా ఎందులోనైనా సక్సెస్ అవ్వాలనుకునేవాళ్లు మీ సాయంత్రం దినచర్యలో కొన్ని అలవాట్లను చేర్చుకుని చూడండి. కొంతకాలానికి డిఫరెన్స్ మీరే చూస్తారు. ప్రపంచంలోని సక్సెస్‌ఫుల్ పర్సన్స్ అంతా దాదాపు ఇవే అలవాట్లను ఫాలో అవుతారట. సాయంత్రం వర్క్ అయిపోయిన తర్వాత చాలామంది తీరిగ్గా రిలాక్స్ అవుతారు. ఇది మంచిదే. అయితే ఇలా రిలాక్స్ అయ్యేటప్పుడే రేపటి కోసం ఏం చేయాలో ప్లాన్ చేసుకోవాలి. సక్స్రెఫుల్ పర్సన్స్ అందరూ ఇలాగే చేస్తారు. తెల్లారి పొద్దున్నే ఒత్తిడి లేకుండా ముందు రోజు పనులను ప్లాన్ చేసుకుంటారు. మీ రోజంతా ఎలా సాగిందో ప్రతిరోజూ సాయంత్రం రివ్యూ చేసుకోవాలి. ఈ రోజు చేసిన మిస్టేక్స్, నేర్చుకున్న లెసన్స్.. ఇలా రోజులో జరిగిన విషయాలను ఒకసారి రివ్యూ చేసుకుంటే ప్రతిరోజూ కొద్దికొద్దిగా ఎదుగుతుంటారు. ఇది విజయానికి తొలిమెట్టు వంటిది. పని అయిపోయిన తర్వాత పని గురించి మర్చిపోయి పర్సనల్ లైఫ్ లోకి వచ్చేయాలి. మీరు సాధించాలనుకున్న దాని గురించి ఆలోచించాలి. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ సరిగ్గా చేసుకోలేకపోతే జీవితంలో ఎదగడం కష్టమవుతుంది. ఇకపోతే ప్రతి రోజూ సాయంత్రం ఏదైనా కొత్త విషయం నేర్చుకోవడానికి సమయం కేటాయించాలి. ఉదాహరణకు ఏదైనా పుస్తకం చదవొచ్చు. ఆన్ లైన్ లో ఏదైనా నేర్చుకోవచ్చు. ఇలా రోజూ మిమ్మల్ని మీరు సాన పెట్టుకుండూ ఉండాలి. ప్రతిరోజూ ఈవెనింగ్ కొంత సమయం ఎక్సర్‌సైజుకి కేటాయించాలి. శరీరం ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉన్నప్పుడే మనసు కూడా సరిగ్గా పనిచేస్తుంది. ఎమోషన్స్ కంట్రోల్ లో ఉంటాయి. సక్సెస్‌ఫుల్ పర్సన్స్ ఎప్పుడూ ఎక్సర్ సైజ్ ను మిస్ చేయరు. ప్రతిరోజూ సాయత్రం రిలాక్స్‌డ్ గా కూర్చుని మీకు నచ్చని విషయాలు, కోపం తెప్పించే విషయాలను గుర్తుకు తెచ్చుకుని వాటిని భరిస్తున్నట్టు, క్షమిస్తున్నట్టు భావన చెందాలి. జీవితం మీకు ఇచ్చిన దాని పట్ల కృతజ్ఞతా భావనతో ఉండాలి. ఇలా చేస్తే మీ మనసు రోజురోజుకీ తేలిక అవుతుంది. మీ గోల్ పై ఫోకస్ పెరుగుతుంది. చాలామంది ఈవెనింగ్ కాస్త టైం దొరగ్గానే ఫోన్ లో మునిగిపోతుంటారు. దీనివల్ల సమయం వృథా అవ్వడమే కాకుండా నిద్రలేమి వంటి సమస్యలొస్తాయి. కాబట్టి రాత్రివేళల్లో ఫోన్ వాడడాన్ని పూర్తిగా అవాయిడ్ చేయాలి. మానసిక ఆరోగ్యానికి క్వాలిటీ టైం గడపడం చాలాముఖ్యం. అంటే మీకు బాగా నచ్చిన పని కోసం కొంత సమయం గడపాలి. అది ఫ్యామిలీతో గడపడం కావొచ్చు. పిల్లలతో ఆడుకోవడం కావొచ్చు. లేదా ఏదైనా ఆటలు ఆడడం.. ఇలా మనసుకి నచ్చిన దానికోసం కొంత సమయం కేటాయించాలి. మెడిటేషన్ చేసే అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు. అందుకే ప్రతి రోజూ సాయంత్రం లేదా పడుకునే ముందు ఒక 20 నిముషాల పాటు ధ్యానం చేయండి. దీని వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. అలాగే ఒత్తిడి, డిప్రెషన్ వంటివ ఉంటే పూర్తిగా తగ్గుతాయి. ఇక అన్నింటికంటే ముఖ్యమైనది.. నిద్ర. రోజూ ఎర్లీగా పడుకుని ఎర్లీగా లేవడాన్ని అలవాటు చేసుకోవాలి. కనీసం ఆరు నుంచి ఏడు గంటల సుఖ నిద్ర ఉండేలా చూసుకోవాలి. సక్సెస్‌ఫుల్ పర్సన్స్ అందరూ క్వాలిటి నిద్రకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు.

## బిజినెస్

### అండమాన్ లో ఆయిల్ ఇండియాకు జాక్‌పాట్




**న్యూఢిల్లీ:** అండమాన్ తీర ప్రాంత సముద్ర గర్భంలోనూ సహజ వాయువు (గ్యాస్) నిక్షేపాలు బయట పడుతున్నాయి. అండమాన్ దీవుల తూర్పు ప్రాంతంలో తీరానికి 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్రంలో ప్రభుత్వ రంగ కంపెనీ ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఓఐఎల్)కి సహజ వాయువు నిక్షేపాల జాడ లభించింది. ఈ ప్రాంతంలో తవ్విన ఒక అన్వేషణాత్మక బావిలో 295 మీటర్ల లోతులో గ్యాస్ నిక్షేపాల జాడ లభించినట్టు ఓఐఎల్ వెల్లడించింది. అయితే ఈ బావి నుంచి రోజుకు ఎంత మొత్తంలో గ్యాస్ లభించే అవకాశం ఉందనే విషయంపై కంపెనీ ఇంకా ఒక అంచనాకు రాలేదు. నిర్ణీత 2,650 మీటర్లు తవ్వితే గానీ దీనిపై ఒక అంచనాకు రాలేమని అధికార వర్గాలు చెప్పాయి. ఆంధ్రప్రదేశ్, కాకినాడలోని లేబొరేటరీలో జరిపిన పరీక్షలో ఈ గ్యాస్‌లో 87 శాతం వరకు మిథేన్ ఉన్నట్టు తేలినట్టు ఆయిల్ ఇండియా తెలి పింది. అండమాన్ దీవులకు సమీపంలో మయన్మార్, ఇండోనేషియా తీరాల్లో ఇప్పటికే భారీ చమురు, గ్యాస్ నిక్షేపాలు బయటపడ్డాయి. దీంతో అండమాన్, నికోబార్ దీవులు, వాటి తీర ప్రాంతంలోనూ భారీగానే చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉండే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇటీవల వెలువడిన 'ఇండియా హైడ్రోకార్బన్ రిసోర్స్ అసెసమెంట్ స్టడీ' నివేదిక ప్రకారం చూసినా, ఈ ప్రాంతంలో దాదాపు 37.1 కోట్ల టన్నుల చమురుకు సమానమైన చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ రంగంలోని ఓఎన్‌జీసీ, ఓఐఎల్ కంపెనీలు రూ.3,200 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాంత సముద్ర జలాల్లో చమురు, గ్యాస్ నిక్షేపాల కోసం అన్వేషణ ప్రారంభించాయి. కాగా కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి కూడా అండమాన్ ప్రాంతంలో భారీగానే చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉండే అవకాశం ఉందని ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే.

### అక్కడ బంగారం ధర రూ.2.23 లక్షలు..!



ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్స్ కు 3,759 డాలర్ వద్ద ట్రేడవుతోంది. భారత్‌కు సరిహద్దున ఉన్న నేపాల్‌లోనూ బంగారానికి మంచి డిమాండే ఉంటుంది. దీంతో ఇక్కడ బంగారం ధర ప్రస్తుతం టోలాకు (11.66 గ్రాములు) రూ.2,23,200 (నేపాలీ రూపాయలు) లకు చేరింది. భారత రూపాయితో పోలిస్తే నేపాలీ రూపాయి విలువ తక్కువగా ఉంటుంది. ఒక్క భారత రూపాయి 1.6 నేపాలీ రూపాయలకు సమానం. ఇక భారత్ విషయానికి వస్తే బంగారం ధరలు గత వారం రోజులుగా స్థిరమైన పెరుగుదలను చూశాయి. కాలానుగుణ డిమాండ్, స్థూల ఆర్థిక అనిశ్చితి కారణంగా విస్తృత జాతీయ, ప్రపంచ ధోరణికి అనుగుణంగా పసిడి ధరలు ఎగిశాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాలు సహా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ .11,548 వద్ద ఉంది. ఇది వారం క్రితం ఉన్న రూ .11,215 తో పోలిస్తే రూ .333 పెరిగింది. అంటే తులానికి (10 గ్రాములు) రూ.3300 పెరిగి రూ.1,15,480 కి చేరింది. మరోవైపు 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ.305 పెరిగి రూ.10,280 నుంచి రూ.10,585కు చేరుకుంది. వారం రోజుల్లో తులం బంగారం ధర ఏకంగా రూ.3050 పెరిగి రూ.1,05,850 లకు ఎగిసింది.

# సెలబ్రిటీలకు షాక్ ఇవ్వబోతున్న ఈడీ..!

## రూ.కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసేందుకు సన్నాహాలు!

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలువురు క్రీడాకారులతో పాటు నటీనటులకు చెందిన రూ.కోట్ల విలువ చేసే ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు సన్నాహాలు చేస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ ప్లాట్‌ఫామ్ వన్ ఎక్స్‌బెట్ కు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేంద్ర ఏజెన్సీ ఈ చర్యలు తీసుకోబోతున్నది. ఆ కంపెనీ నుంచి వచ్చిన డబ్బులను చాలామంది సెలబ్రిటీలు ఉపయోగిస్తున్నట్లుగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని ఈడీ అధికారులు పేర్కొన్నారు. చట్టం ప్రకారం.. అటాచ్ చేయబడే ఆస్తుల్లో భారత్‌తో పాటు విదేశాల్లోనూ అనేక ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. ఎండార్స్‌మెంట్ ఫీజులను ఉపయోగించడాన్ని చట్టం దృష్టిలో 'క్రిమినల్ ఇన్‌కం' ఈడీ పరిగణిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ కంపెనీల నుంచి వచ్చిన ఎండార్స్‌మెంట్ ఫీజులను ఉపయోగించి అనేక మంది సెలబ్రిటీలు ఆస్తులను కొనుగోలు చేస్తున్నారని ఏజెన్సీ దర్యాప్తులో తేలింది. ఈడీ నిఘాలో ఉన్న ఆస్తుల్లో భారత్‌తో పాటు విదేశాల్లో ముఖ్యంగా యూఏఈలో స్థిరచరాస్తులు ఉన్నాయి. ప్రస్తుతం సెంట్రల్ ఏజెన్సీ ప్రస్తుతం ఆస్తులను పరిశీలిస్తుండగా.. త్వరలోనే తాత్కాలిక అటాచ్‌మెంట్ కోసం ఉత్తర్వులు జారీ చేయనున్నారు. అవసరమైన ఆమోదం కోసం ఈ ఆర్డర్ పీఎంఎల్ఏ అథారిటీకి పంపనున్నారు. ఆమోదం లభిస్తే ప్రత్యేక కోర్టులో ఈడీ చార్జిషీట్ దాఖలు చేయనున్నది. ఆయా ఆస్తులను శాశ్వతంగా జప్తు చేయనున్నారు. అయితే, గత కొద్దిరోజులుగా ఈడీ పలువురు ప్రముఖ క్రికెటర్లతో పాటు




సినీ నటులను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈడీ జాబితాలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనా, రాబిన్ ఉతప్ప, శిఖర్ ధావన్, నటుడు సోను సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా పేర్లు సైతం ఉన్నారు. అదే సమయంలో పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సైతం ఈడీ రాడార్‌లో ఉన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో వారిని కూడా ఈడీ ప్రశ్నించింది. పీఎంఎల్ఏ సెక్షన్ 50 కింద ఏజెన్సీ ప్రశ్నిస్తోంది. బ్యాంకు ఖాతాలు, లావాదేవీలకు సంబంధించిన పత్రాలను కూడా ఈడీ పరిశీలిస్తున్నది.
ఈడీ ఆన్‌లైన్ బెట్టింగ్ కంపెనీని ఎలా సంప్రదించారు? ఏ ఛానెల్ ద్వారా (హవాలా/బ్యాంకింగ్) చెల్లింపు జరిగింది? భారతదేశంలో లేదా విదేశాల్లో చెల్లింపులు జరిగాయా? ఆర్థిక లావాదేవీ సమయంలో భారత్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ చట్టవిరుద్ధమని తెలుసా? అని ఈడీ ఆయా సెలబ్రెటిలను ప్రశ్నించింది. ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం ఉపయోగించే ప్లాట్‌ఫారమ్‌లు, కంపెనీల నుంచి పొందిన ఎండార్స్‌మెంట్ ఫీజుల ద్వారా సంపాదించిన ఏదైనా ఆస్తి నేరం మార్గంలో వచ్చిన ఆదాయమేనని ఈడీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏజెన్సీ ఆయా ఆస్తులను స్వాధీనం చేసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోనున్నది. బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా సైతం భారత్ %వాఅవశదీవ్% బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఈడీ ఆమెకు సైతం సమన్లు జారీ చేసింది. ఊర్వశి విదేశీ పర్యటనలో ఉన్నందున ఈడీ విచారణకు హాజరు కాలేదు. అదే సమయంలో పలువురు ఆటగాళ్లతో పాటు నటీనటులు వాంగ్మూలం ఇవ్వలేదు. భారత్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ నియంత్రణలో ఉంది. %వాఅవశఎవ్% ద్వీప దేశమైన కురాకోలో నమోదైన కంపెనీ. వెబ్‌సైట్, మొబైల్ యాప్ దాదాపు 70 భాషల్లో అందుబాటులో ఉంది. రూ.వేలకోట్ల విలువైన బెట్టింగ్ జరిగే ఈ ప్లాట్‌ఫారమ్‌పై ఇప్పటి వరకు ఈడీ నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ, ఇటీవల భారత ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధిస్తూ ఒక చట్టాన్ని చేసింది. ఓ అంచనా ప్రకారం.. నిషేధానికి ముందు భారతదేశంలో దాదాపు 22 కోట్ల మంది వినియోగదారులు వివిధ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు కనెక్ట్ అయ్యారు. ఇందులో సగం క్రమం తప్పకుండా యాక్టివ్‌గా ఉండేవారని సమాచారం.

# ఒక్క క్లిక్ చాలు.. వెంటనే చేతిలో ఫొటో

మునుపటి రోజుల్లో ఫొటో అంటే ఒక్క క్లిక్ చాలు. వెంటనే ఆ ఫొటో చేతిలోనే ఉండేది. వేలకొద్దీ బ్లర్‌లు, సెల్ఫీ డిలీట్స్, ఎడిట్స్ ఏమీ ఉండేవి కాదు. ఆ మ్యాజిక్‌ను మళ్లీ మన చేతిలో తేవడానికి వచ్చింది %-% ఇన్‌స్టాక్స్ మినీ ఇవో ప్రీమియం ఎడిషన్! ఇది కేవలం కెమెరా మాత్రమే కాదు, ప్రింటర్ కూడా. ఒక్క క్లిక్‌తో ఫొటో తీయవచ్చు, అదే క్షణంలో ప్రింట్ చేసుకోవచ్చు. పది లెన్స్ ప్రభావాలు, పది ఫిల్మ్ ప్రభావాలు %-% మొత్తం వంద రకాల మూడ్‌లలో మీ ఫోటోలు తీర్చిదిద్దుకోవచ్చు. రెట్రో లుక్ డిజైన్, డయల్స్‌తో పాత కెమెరా ఫీల్‌కు కొత్త స్పర్శ ఇస్తుంది. అంతేకాదు, డైరెక్ట్ ప్రింట్ ఫీచర్‌తో మొబైల్ నుంచి ఫోటోలు నేరుగా ప్రింట్ చేయవచ్చు. ధర రూ. 19,999. రోజుల్లో స్కూల్ నుంచి వచ్చి బ్యాగ్ మూలన పడేసి, భోజనం కూడా మరచిపోయి గేమ్ కన్సోల్ ఆన్ చేసిన క్షణాలు గుర్తున్నాయా? మారియోలో ప్రిన్సెస్ కోసం పరిగెత్తిన ఆ ఉత్సాహం, కాంట్రాలో లైఫ్ పోయినప్పుడు మనసులో పడిన ఆ బాధ%-% ఇవన్నీ మళ్లీ నిజం కానున్నాయి. 'బెలోక్సీ ఎ5 హ్యాండ్‌హెల్డ్ గేమ్ కన్సోల్' అంటే కేవలం ఒక గాడ్జెట్ కాదు, అది 90ల నాటి బాల్యపు మజాను తిరిగి మన చేతిలో పెట్టే జాదూ బాక్స్. ఇందులో ఏకంగా 500 క్లాసిక్ గేమ్స్. చేతిలో పట్టుకుని ఆడినా సరే, టీవీకి కనెక్ట్ చేసి పెద్ద స్క్రీన్‌పై ఆడినా సరే, ఆ పాత రెట్రో ఫీల్ కచ్చితంగా వస్తుంది. రాత్రిళ్లు దుప్పట్లో దాక్కుని, లైట్ ఆఫ్ చేసి ఆడిన ఆ సీక్రెట్ మజాను కూడా ఇది మళ్లీ జ్ఞాపకం చేస్తుంది. ధర కేవలం రూ.758 మాత్రమే!

**అప్పటి రోబో పెట్!**

ప్రస్తుత పిల్లలు ఆడుతున్న ఆర్టిఫిషియల్ రోబో ఫ్రెండ్స్, డిజిటల్ టాయ్స్ కంటే బెటర్‌గా అప్పట్లో ఒక నిజమైన డిజిటల్ ఫ్రెండ్ ఉండేది. అది అప్పటి అందరి ఫేవరెట్ పెట్%-% టమాగొచ్చి! అప్పట్లో అది కేవలం ఒక గేమ్ కాదు, నిజంగా మనకున్న డిజిటల్ పెట్ ఫ్రెండ్. దానికి తిండి పెట్టాలి, స్నానం చేయించాలి, బయటికి తీసుకెళ్లాలి, ఆటలు ఆడించాలి%-% ఇవన్నీ మన బాధ్యతే! ఇప్పుడా పెట్ కొత్త కలర్ స్క్రీన్, టచ్ బటన్స్, కెమెరా, గేమ్స్ అన్నీ కలిపి మరింత అప్‌డేట్ అయి మన చేతిలోకి వచ్చేసింది%-% బాండై అమెరికా టమాగొచ్చి పిక్స్ %-% స్కై పర్పుల్ ఎడిషన్! ఇందులో మీరు మీ పెట్‌తో



సెల్ఫీలు తీయొచ్చు, వంటలు చేయించవచ్చు, ఫ్రెండ్స్ టమాగొచ్చిలతో కలసి ప్లే డేట్స్‌కి వెళ్లొచ్చు, గిఫ్ట్‌లు మార్చుకోవచ్చు. పదిహేడుకు పైగా గేమ్స్‌లో ఆడి పాయింట్స్ సంపాదించి, మీ పెట్‌కి కావలసిన ఫర్నిచర్, ఫుడ్, యాక్సెసరీస్ కొనిపెట్టొచ్చు. ధర రూ.9,831.

# తిలక్ వర్మ అదరహో... ఆసియా కప్ మనదే..

**ఫైనల్లో పాక్‌పై టీమిండియా థ్రిల్లింగ్ విక్టరీ!**
**ఆసియా కప్ 2025 ఫైనల్లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం**
**5 వికెట్ల తేడాతో గెలిచి ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా**
**నాలుగు వికెట్లతో పాక్‌ను దెబ్బతీసిన స్పిన్నర్ కుల్దీప్ యాదవ్**
**అజేయ అర్ధశతకంతో జట్టును గెలిపించిన తిలక్ వర్మ**
**కీలక సమయంలో రాణించిన శివమ్ దూబే**
**దుబాయ్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్**

ఆసియా కప్ 2025లో భారత జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో టీమిండియా అద్భుత విజయం సాధించింది. బౌలింగ్‌లో కుల్దీప్ యాదవ్ మాయాజాలం చేయగా, బ్యాటింగ్‌లో యువ ఆటగాడు తిలక్ వర్మ అజేయ హాఫ్ సెంచరీతో జట్టును విజయతీరాలకు చేర్చాడు. 147 పరుగుల ఛేజింగ్ లో టీమిండియా 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసింది. 147 పరుగుల సాధారణ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అభిషేక్ శర్మ (5), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1), శుభ్‌మన్ గిల్ (12) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరడంతో 20 పరుగులకే 3 వికెట్లు




కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో తిలక్ వర్మ (69 నాటౌట్), సంజూ శాంసన్ (24)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. శాంసన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే (33)తో కలిసి తిలక్ వర్మ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. దూబే కేవలం 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో వేగంగా ఆడి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. చివర్లో దూబే ఔటైనా, తిలక్ వర్మ సంయమనంతో ఆడి జట్టును గెలిపించాడు. పాక్ సీనియర్ పేసర్ హారీస్ రవూఫ్ విసిరిన చివరి ఓవర్లో టీమిండియా విజయానికి 10 పరుగులు అవసరం కాగా... తిలక్ వర్మ ఓ సిక్సర్ కొట్టడంతో మ్యాచ్ భారత్ వైపు మొగ్గింది. రింకూ సింగ్ విన్నింగ్ షాట్ గా ఫోర్ కొట్టడంతో భారత్ టోర్నీ విజేతగా అవతరించింది. అంతకుముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్... పాకిస్థాన్‌ను కట్టడి చేసింది. పాక్ ఓపెనర్లు సాహిబ్జాదా ఫర్హాన్ (57), ఫఖర్ జమాన్ (46) రాణించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముఖ్యంగా భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 4 ఓవర్లలో 30 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి పాక్ పతనాన్ని శాసించాడు. అతనికి తోడుగా జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా రెండు వికెట్లు తీయడంతో పాకిస్థాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్ల సమష్టి ప్రదర్శన, ఆ తర్వాత తిలక్ వర్మ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో టీమిండియా ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. భారత్ ఆసియా కప్ గెలవడం ఇది 9వ సారి కావడం విశేషం. కాగా, ఈసారి ఆసియా కప్ లో భారత్, పాకిస్థాన్ జట్లు మూడు సార్లు తలపడగా, అన్నింటా భారత జట్టే విజయం సాధించింది. ఆసియా కప్ చరిత్రలో భారత్-పాక్ జట్లు ఫైనల్ లో తలపడడం ఇదే మొదటిసారి కాగా, భారత్ తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది.

## స్పోర్ట్స్

### టీమిండియాకు ఇద్దరు కొత్త సెలక్టర్లు



భారత పురుషుల సీనియర్ క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీలో రెండు మార్పులు జరిగాయి. ఎస్.శరత్, సుబ్రతో బెనర్జీ స్థానాల్లో ఇద్దరు టీమిండియా మాజీ క్రికెటర్లు సెలక్టర్లుగా నియమితులయ్యారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీలో ప్రజ్ఞాన్ ఓజా, రుద్ర ప్రతాప్ సింగ్ చేరారు. ముంబైలో ఆదివారం జరిగిన భారత క్రికెట్ నియంత్రణ మండలి సర్వసభ్య సమావేశంలో బోర్డు ప్రజ్ఞాన్ ఓజా, ఆర్పీ సింగ్‌ల నియామకాన్ని ఖరారు చేసింది. కాగా ఖాళీ అయిన సెలక్టర్ల పోస్టులకు ఈ నెల ఆరంభంలో బీసీసీఐ దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే.

**అర్హతలు ఇవే**

బీసీసీఐ నిబంధనల ప్రకారం.. సెలక్టర్‌గా ఎంపిక కావాలంటే.. అంతర్జాతీయ స్థాయిలో కనీసం ఏడు టెస్టులు లేదంటే 30 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు లేదా 10 వన్డేలు, 20 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి ఉండాలి. అంతేగాక ప్రొఫెషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి కనీసం ఐదు సంవత్సరాల వ్యవధి పూర్తై ఉండాలి. అంతేకాదు గత ఐదేళ్ల కాలంలో బీసీసీఐకి సంబంధించిన ఏ క్రికెట్ కమిటీలోనూ భాగమై ఉండరాదు.

**ఇద్దరూ టీమిండియా బౌలర్లే**

ఇక ఒడిశాకు చెందిన 39 ఏళ్ల ప్రజ్ఞాన్ ఓజా టీమిండియా తరఫున 24 టెస్టులు, 18 వన్డేలు, ఆరు టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ ఎడమచేతి వాటం స్పిన్నర్ టెస్టుల్లో 113, వన్డేల్లో 21, టీ20లలో పది వికెట్లు పడగొట్టాడు. 2008 నుంచి 2013 వరకు అంతర్జాతీయ క్రికెట్ ఆడిన ఓజా.. 2015లో ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. మరోవైపు.. ఉత్తరప్రదేశ్ లెఫ్టార్మ్ పేసర్ ఆర్పీ సింగ్ అంతర్జాతీయ స్థాయిలో 14 టెస్టులు, 58 వన్డేలు, 10 టీ20లు ఆడి.. ఆయా ఫార్మాట్లలో 40, 69, 15 వికెట్లు కూల్చాడు. 2005లో టీమిండియా తరఫున అరంగేట్రం చేసిన ఆర్పీ సింగ్.. 2011లో భారత్ తరఫున చివరి మ్యాచ్ ఆడేశాడు. ఇక 2016లో ఐపీఎల్‌కు కూడా గుడ్‌బై చెప్పేశాడు.

**వారికి మొండిచేయి**

ఈ నేపథ్యంలో అన్ని అర్హతలు కలిగి ఉన్నందున ప్రజ్ఞాన్ ఓజా, ఆర్పీ సింగ్ టీమిండియా జాతీయ సెలక్టర్లుగా ఎంపికయ్యారు. సౌత్ జోన్ నుంచి ఓజా దరఖాస్తు చేసుకోగా.. సెంట్రల్ జోన్ నుంచి ఆర్పీ సింగ్ సెలక్టర్ రేసులో నిలిచాడు. వీరితో పాటు ప్రవీణ్ కుమార్, అమేయ్ ఖురాసియా, ఆశిశ్ విన్‌స్టన్ జైదీ, శక్తి సింగ్ పోటీ పడగా.. ఓజా, ఆర్పీ సింగ్ మాత్రమే సఫలమయ్యారు.


# కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలే..

# మిథాలీ, అంజుమ్ చోప్రాకు ఛాన్స్

మహిళల వన్డే ప్రపంచ కప్ పోటీలకు కౌంట్‌డౌన్ మొదలైంది. మరో రెండు రోజుల్లో అహ్మదాబాద్ స్టేడియం వేదికగా మెగా టోర్నీ ప్రారంభం కానుంది. మహిళా సాధికారితను చాటేలా ఈ ప్రపంచకప్‌ను నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి భావిస్తోంది. అందుకే.. ఇప్పటికే పూర్తిగా మహిళా అంపైర్లు, రిఫరీలతో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. ఇప్పుడు కామెంటటేర్స్‌గానూ అతివలకే పెద్ద పీట వేసింది ఐసీసీ. భారత వెటరన్ మిథాలీ రాజ్‌తో పాటు పలువురు మాజీ క్రికెటర్లు తమదైన వ్యాఖ్యానంతో అభిమానులను అలరించనున్నారు. భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలతో మహిళా క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలపెట్టింది ఐసీసీ. విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీని భారీగా పెంచడమే కాకుండా పూర్తిగా మహిళా బృందంతో కూడిన అంపైర్లు, రిఫరీలను ఎంపికచేసింది. ఇక కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలకే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఈసారి మెగా టోర్నీ మ్యాచ్‌ల సందర్భంగా మాజీ క్రికెటర్లు తమదైన విశ్లేషణతో సందడి చేయనున్నారు. ఇందులో టీమిండియా మాజీలు మిథాలీ రాజ్, సనా మిర్, అంజుమ్ చోప్రా లకు



చోటు దక్కింది. వరల్డ్ కప్ విజేతలైన మెల్ జోన్స్, ఇషా గుహ, స్టాసీ అన్ కింగ్, జులియా ప్రైస్‌కూడా కామెంటరీ ప్యానెల్‌లో ఉన్నారు. 'స్వదేశంలో వరల్డ్ కప్ మ్యాచ్‌లను వీక్షించడం నిజంగా గొప్ప అనుభూతి. ప్రపంచ క్రికెట్లో ఇదొక వేడుక మాత్రమే కాదు భావితరం అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలిచే టోర్నీ. మాజీ క్రికెటర్‌గా ప్రపంచ కప్‌లో భాగం కావడంచాలా సంతోషంగా ఉంది. కామెంటరీ బాక్స్ నుంచి ఆటకు సంబంధించిన అప్‌డేట్స్ పంచుకునేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని మిథాలీ వెల్లడించింది. ప్రపంచ కప్ కామెంటేటర్స్ బృందంలోకి వరల్డ్ కప్ హీరోలను తీసుకుంది ఐసీసీ. వీళ్లలో దినేశ్ కార్తిక్, అరోన్ ఫించ్, కార్లోస్ బ్రాత్‌వైట్ వంటి పలువురు దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు. అలానే.. రెగ్యులర్ కామెంటేటర్లు కటే మార్టిన్, ఇయాన్ బిషప్, నాటాష ఫర్రంట్, రస్సెల్ అర్నాల్డ్.. నటాలీ జెర్మనోస్, అలాన్ విల్కిన్స్, కాస్ నాయుడు, రౌనక్ కపూర్, జతిన్ సప్రూలు సైతం తమ కామెంటరీతో ఫ్యాన్స్‌ను అలరించనున్నారు.




# ధన పిశాచి వచ్చేస్తుంది..

## సుధీర్ బాబు జటాధర నుంచి సోనాక్షి సిన్హా లుక్ వైరల్

హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా చేసే యాక్టర్లలో ఒకరు టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మేకర్స్ తాజాగా ఈ మూవీ సాంగ్ అప్‌డేట్ అందించారు. ఈ విజయదశమి అక్టోబర్ 1 ధన పిశాచి వస్తుంది. చెడు నయా అవతారాన్ని చూసేందుకు రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ సోనాక్షి సిన్హా పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ చూస్తుంటే ఇందులో సోనాక్షి సిన్హా డబ్బు పిచ్చి ఉన్న వ్యక్తి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి తాజా లుక్‌తో సినిమాపై హైప్ అమాంతం పెంచేస్తున్నారు మేకర్స్. ఇటీవలే ఈ మూవీ నుంచి సోల్ ఆఫ్ జటాధర ట్రాక్ ప్రోమోను విడుదల చేయగా.. ఓం నమ : శివాయ్ అంటూ సాగుతున్న ప్రోమో గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్లలో ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలో నటిస్తోంది.

# ఫ్యామిలీతో కలిసుండట్లే.. సెపరేట్‌గా జీవిస్తున్నా..

మెగా హీరో వరుణ్ తేజ్– లావణ్య త్రిపాఠి ఈ మధ్యే పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. ఈ జంటకు మగపిల్లాడు జన్మించాడు. అత్తగా ప్రమోషన్ పొందడంతో నిహారిక ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిహారిక అత్తగా ఫుల్ బిజీ అయ్యానంటోంది. ఆమె మాట్లాడుతూ.. మా అన్నకు కొడుకు పుట్టినప్పటినుంచి నాకెవరూ పనులు చెప్పడం లేదు.
సెపరేట్‌గా ఉంటున్నా.. ఎందుకంటే నేనెప్పుడూ వాడిని ఎత్తుకునే ఉంటున్నాను. లేకపోతే నీళ్లు తీసుకురాపో, ఆ పని చేయు అంటూ ఏదో ఒకటి చెప్తూనే ఉంటారు. వాడు పెద్దయ్యాక యాక్టర్ అవుతానంటే మాత్రం కచ్చితంగా నా బ్యానర్‌లోనే సినిమా తీస్తాను. ప్రస్తుతం నేను సెపరేట్‌గా ఉంటున్నాను. అలా అని కుటుంబానికి దూరంగా ఉండను.



విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

# పవర్ స్టార్ మానియా ..

## రెండు రోజుల్లో వంద కోట్ల కలెక్షన్స్ రాబట్టిన ఓజీ

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ లేటెస్ట్ గ్యాంగ్‌స్టర్ డ్రామా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. భారీ అంచనాల నడుమ రిలీజ్ అయిన ఈ సినిమా, తొలి రోజు నుంచే పవర్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకెళ్తోంది. అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన ఈ చిత్రానికి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. ఫస్ట్ డే ప్రీమియర్స్‌తో కలిపి %ూ+% సినిమా వరల్డ్‌వైడ్ ?154 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ నమోదు చేయడం పవన్ కెరీర్‌లోనే సరికొత్త రికార్డుగా నిలిచింది. బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే గ్రాస్ కలెక్షన్స్‌లో పవన్‌కి ఇదే అత్యధికం. రెండు రోజుల ఇండియా కలెక్షన్స్ చూస్తే.. ప్రీమియర్స్ కలెక్షన్: ?21 కోట్లు, ఫస్ట్ డే (గురువారం): ?63.75 కోట్లు, సెకండ్ డే (శుక్రవారం): ?19.25 కోట్లు మొత్తంగా 2 రోజుల్లో ఇండియాలో నెట్ కలెక్షన్లు: ?104 కోట్లు.ఈ ఫీటుతో పవన్ తన కెరీర్‌లోనే వేగంగా ?100 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన హీరోగా నిలిచారు. పవన్ కల్యాణ్ క్రేజ్ దేశాన్ని దాటి విదేశాల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ఓవర్సీస్ బాక్సాఫీస్ వద్ద %ూ+% తొలి రోజు నుంచే 4 మిలియన్ డాలర్ల మార్క్ అందుకొని, రెండో రోజు 4.2 మిలియన్ డాలర్స్ దాటి దూసుకెళ్తోంది. త్వరలోనే 5 మిలియన్ మార్క్ చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. డైరెక్టర్ సుజీత్ పవన్ ఫ్యాన్స్‌కు కావాల్సినటువంటి స్టైల్, యాక్షన్, ఎమోషన్ అన్నీ సమతుల్యంగా మిళితం చేశారు. పవన్ యాక్టింగ్, ఆయన గంభీరత, స్టైల్ స్క్రీన్ మీద చూసి చప్పట్లు కొట్టించేలా ఉన్నాయి. పవర్‌ఫుల్ డైలాగ్స్, ఎలివేషన్స్‌కు ఎస్.ఎస్. తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు గూస్‌బంప్స్ తెప్పించాయి. పవన్ సరసన ప్రియాంక మోహన్ కథానాయికగా నటించగా, విలన్ పాత్రలో ఇమ్రాన్ హష్మీ నటించి మెప్పించారు. ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్ ముఖ్య పాత్రల్లో నటించారు.ఈ రికార్డ్ పట్ల సోషల్ మీడియాలో ఫ్యాన్స్ తెగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. “ఇది మాస్ రాంపేజ్%ౌ% రికార్డుల మోత” అంటూ కామెంట్స్ చేస్తున్నారు. “ఇదే పవన్ మ్యానియా అంటూ రచ్చ చేస్తున్నారు.





# ‘స్పిరిట్’ వైరల్.. ప్రభాస్ తండ్రిగా ‘స్టార్ హీరో’!

హీరో ప్రభాస్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం ‘స్పిరిట్’... ఈ ప్రాజెక్ట్ గురించి ప్రకటన వచ్చిన సమయం నుంచి ఎలాంటి వార్త వచ్చినా సరే క్షణాల్లోనే వైరల్ అయిపోతుంది. అయితే, తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. ఈ మూవీలో ప్రభాస్ తండ్రిగా మెగా హీరో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో వస్తున్న తాజా నివేదికల ప్రకారం.. స్పిరిట్ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ కోసం ఇప్పటికే ఆయన డేట్స్ ఇచ్చారని, ఈ సినిమాలో ప్రభాస్ తండ్రిగా ఆయన కనిపిస్తారని సమాచారం. ఇందులో ఆయన పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని టాక్. సందీప్‌రెడ్డి యానిమల్ సినిమాలో కూడా తండ్రి పాత్రకు చాలా ఎక్కువ ప్రాధాన్యతే ఉంటుంది. ఇదే క్రమంలోనే స్పిరిట్ మూవీలో ప్రభాస్ ఫాదర్ పాత్రకు కూడా ఎక్కువ స్పేస్ ఉంటుందని ఇండస్ట్రీలో ప్రచారం ఉంది. సందీప్ రెడ్డికి ఇష్టమైన నటుడు చిరంజీవి ఆయనతో ఒక ఫుల్ లెన్త్ సినిమా ఛాన్స్ వస్తే చేయాలని ఉందని కూడా చెప్పారు. ఇంతలో ఇలా స్పిరిట్‌లో చిరు భాగమైతే ఆయన సంతోషానికి హద్దులు ఉండవని చెప్పవచ్చు. సందీప్ ఆఫీస్‌తో పాటు తన ఇంట్లో కూడా చిరు ఫోటో ఉంటుంది. అంతలా మెగాస్టార్‌ను సందీప్‌రెడ్డి ఇష్టపడుతాడు. చిరంజీవి కూడా సందీప్, ప్రభాస్ ఇద్దరినీ చాలా ఇష్టపడుతారు. ఈ కాంబినేషన్ సెల్యులాయిడ్‌పై స్థిరపడితే.. ఇంకేముంది బాక్సాఫీస్ కలెక్షన్స్ మోత మోగాల్సిందే.. ఈ కాంబినేషన్ సినిమా వ్యాపారం పరంగా కూడా పాన్ ఇండియా రేంజ్‌లో చాలామందిని ఆకర్షిస్తుంది. అదనంగా, ఈ చిత్రంలో ప్రభాస్, సంజయ్ దత్ అన్నదమ్ములుగా కనిపిస్తారని ప్రచారం కూడా జరుగుతోంది. వారిద్దరూ ఇప్పటికే రాజా సాబ్ కోసం పనిచేస్తున్నారు. ఇప్పుడు, అందరి మనస్సులో వచ్చే పెద్ద ప్రశ్న ఏమిటంటే, చిరంజీవి ఈ చిత్రంలో భాగం కావడానికి ఖచ్చితంగా అంగీకరిస్తారా? ఇదే సందేహం చాలామందిలో ఉంది. నిజమే అయితే, ఫ్యాన్స్‌కు పండగే అవుతుంది. ప్రస్తుతానికి విశ్వంభర, మన శంకర వర ప్రసాద్ సినిమాలతో చిరంజీవి బిజీగా ఉన్నారు. రామ్ చరణ్, సందీప్ కాంబినేషన్‌లో ఒక సినిమా రానుందన కూడా కొద్దిరోజులుగా ప్రచారం ఉంది. అయితే, పెద్ది సినిమా తర్వాత ఈ మూవీ ఉంటుందని టాక్.



# అనుదీప్‌తో సినిమా చేస్తున్నా.. కామెడీ చేయడం చాలా కష్టమైన పని

శ్రీవిష్ణు నటించిన అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది అస్సామీ సుందరి కయాదు లోహర్ . ఈ ఏడాది ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్రాగన్ మూవీతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ జాతిరత్నాలు డైరెక్టర్ అనుదీప్‌తో సినిమా చేస్తుందట. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. అంతేకాదు కామెడీ చేయడం ఎంత కష్టమో చెప్పింది కయాదు లోహర్. నేను అనుదీప్ డైరెక్షన్‌లో వస్తోన్న ఓ సినిమాలో నటిస్తున్నా. ఈ మూవీ పూర్తిగా కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సినిమాలోని చాలా డైలాగ్స్ షూటింగ్ స్పాట్‌లో ఆలోచించి రాసినవే. ప్రతీ ఐదు నిమిషాలకోసారి వచ్చే సీన్ కొత్తగా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. కామెడీ చేయడం చాలా కష్టమైన పని. ఎందుకంటే నేను అనుదీప్ సార్‌తో ఓ సినిమా చేస్తున్నా. కామెడీ చాలా కష్టమని తెలుసుకున్నా. ఎందుకో నాకు తెలియదు కానీ దానికి భాష కూడా ముఖ్యమే. మీకు భాష తెలిసినప్పుడు దాని అర్థమేంటో.. ఆ సంస్కృతి ఏంటో మీకు తెలుస్తుంది. తద్వారా కామెడీ కూడా సహజంగానే వస్తుంది. సంస్కృతితోపాటు ప్రేక్షకుల నాడి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. నాకు నవ్వించే స్వభావం ఉందని నమ్ముతా. కానీ కామెడీ చేయాల్సి వస్తే మాత్రం అది చాలా కష్టమైన పని. అది షూటింగ్ చేసేటప్పుడు చాలా చాలా కష్టంగా ఉంటుంది. ప్రతీ పంచ్ సరిగ్గా వేయాలి.. ప్రతీ టేక్‌ను సరైన విధంగా వచ్చేలా చూసుకోవాలి. కామెడీ అనేది స్క్రిప్ట్‌పై ఆధారపడే కాకుండా స్పాట్‌లో ఆయన (అనుదీప్)చాలా డైలాగ్స్‌తో రాస్తుంటారు. నాకు ఒక డైలాగ్ ఉందంటే మళ్లీ ఐదు నిమిషాల తర్వాత మరో డైలాగ్ వస్తుంటుంది. ఈ సంభాషణలు, కామెడీ ప్రతీ సారి కొత్తగా మారుతూనే ఉంటాయి. ఒక నా భాష (అస్సామీ)లో కామెడీ చేస్తే అంత కష్టం కాదు. కానీ వేరే భాషలో చేయాలంటే చాలా కష్టం అంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ అనుదీప్ కయాదు లోహర్‌ను ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కయాదు లోహర్ 2021లో ముగిల్‌పేట అనే కన్నడ మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మలయాళంలో పాథోన్‌పథం నూట్టుండు సినిమాలో నటించిన ఈ బ్యూటీ అనంతరం శ్రీ విష్ణు సరసన ‘అల్లూరి’ చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మరోవైపు మరాఠీలో కూడా నటించింది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com